(స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక)

ఆంధ్రపత్రిక

322099

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

విజయవాడ మంగళవారం 20-6-89 సంపుటం:76 సంచిక 79 పుటలు 8 వెల: రు.1.30పైసలు

ఈ బిల్లు వేసుకోండి కొడుకును కనండి

అహమ్మదాబాద్, జూన్ 19 రాజ్‌కోట్‌కి చెందిన ఒక మందుల కంపెనీ ఎంచ నాన్ని పుట్టిస్తోంది.

తమ కంపెనీలో తయారయిన 'స్పెషల్ బాక్లిట్'ని గర్భవతులు వాడినట్లయితే వారికి కొడుకే పుడతాడని కూతుళ్లు పుట్టరని ఆ కంపెనీ చెబుతోంది.

ఈ మేడిపండు కొడుకులను పుట్టించే మందు బిల్లులు తయారు చేస్తున్న రాజ్‌కోట్‌కు చెందిన మెసర్స్ వాసు ఫార్మస్యూటికల్స్‌పై అహమ్మదాబాద్‌కు చెందిన కమ్యూనిటీ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ సొసైటీ, ఢిల్లీలోని నేషనల్ కమ్యూనర్ వెల్ఫేర్ కమిషన్‌కి ఫిర్యాదు చేసింది.

కొడుకులను పుట్టించే 'పెక్ట్' బిల్లుల తయారీని నిరోధించాలని అనేక వక్రమార్గాల ప్రకటనలు విడుదల చేసిన ఫార్మస్యూటికల్ కంపెనీని నిర్దేశించాలని ఏ.ఐ.ఆర్.పి.ఎస్ కమిషన్‌ను కోరింది

సాంఘిక ఆచారాలను, స్త్రీ పురుషుల సమతౌల్యానికి భంగం కలిగించే వివిధంగా స్త్రీల పట్ల చిన్న చూపు కలిగే విధంగా ఉన్న కంపెనీ ప్రకటనలను పై నిర్ణయ సవాలు చేసింది.

కొడుకు పుడతాడనే ఆశతో 'పెక్ట్' బిల్లును వాడిన మహిళలు కొడుకు పుట్టకపోతే డబ్బు వారికి వాపస్ ఇవ్వాలని, అలాగే స్త్రీ పరివారం నిర్లక్ష్యానికి ఏ.ఐ.ఆర్.పి.ఎస్ క్షమాపణ కోరాలి అని డిమాండ్ చేసింది

జస్టిస్ వెంకట్రామయ్య తెలుగులో ప్రమాణం

న్యూఢిల్లీ, జూన్ 19: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ ఇ. ఎస్. వెంకట్రామయ్య నేడు రాష్ట్రపతి భవన్ అశోకాహాలులో జరిగిన కార్యక్రమం సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ నూతన ప్రధాన న్యాయమూర్తిచేత పదవీ, ప్రమాణస్వీకారాలు చేయించారు.

ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్‌దయాల్ శర్మ, ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధి, ఆయన భార్య సోనియా, పదవీవిరమణ చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. పథక్, ఇంకా పలువురు కేంద్రమంత్రులు, అధికార, అనధికార ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు 19వ ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ వెంకట్రామయ్య తెలుగు, ఇంగ్లీషు భాషలు రెండింటిలోనూ ప్రమాణం చేశారు.

ప్రమాణస్వీకారం అనంతరం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రులతో కలసి ప్రధాన న్యాయమూర్తి ఫోటో దిగారు.

ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ న్యాయపరిపాలనకు సంబంధించి ప్రతి దశలోనూ అత్యవసర ప్రాతిపదికపై ప్రతిఒక్కరు వ్యవహరించాలని కోరారు.

ఖాళీలు భర్తీ విషయం ప్రశ్నించగా ఆ దిశగానే పయనిస్తున్నామని, త్వరగానే ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం ఆరు న్యాయమూర్తి పదవులు ఖాళీగా వున్నాయి.

కర్షక ఫలితాల వెల్లడిపై హైకోర్టు స్టే

హైదరాబాద్, జూన్ 19:కర్షకపరిషత్ ఎన్నికలు జరుపవచ్చునని, అయితే పలితాలను ప్రకటించరాదని రాష్ట్ర హైకోర్టు నేడు ఆదేశించింది.

ఆంధ్రప్రదేశ్ కర్షక చట్టంలోని 8(1) సెక్షన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన రిట్‌ను పదిరోజుల తర్వాత డివిజన్ బెంచ్‌కి నివేదించాలని రిట్‌ను స్వీకరించిన న్యాయమూర్తి శ్రీ వెంకటరామిరెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్‌కు చెందిన చిన్న, మధ్యతరహా రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్.బి.వి.రెడ్డి సోమవారం యీ రిట్‌ను దాఖలు చేశారు.

ఎన్నికలొస్తే ఫ్రంట్‌కే విజయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వస్తే బోఫోర్స్, ఫెయిర్‌ఫాక్స్, జలాంతర్గాముల కుంభకోణాలను వెలికి తీసి భారతీయులు స్విట్జర్లాండ్ బ్యాంకులలో వేసిన నిధులను ఆ ప్రభుత్వంతో సంప్రదించి రాబడతామని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ తెలిపారు.

సోమవారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బోఫోర్స్, ఫెయిర్‌ఫాక్స్, జలాంతర్గాముల కుంభకోణాల విషయంలో విచారణ జరిపించి కమీషన్లుగా తీసుకున్నట్లు చెప్పబడుతున్న నిధులను రాబట్టి దేశ అభివృద్ధికి ఖర్చు చేస్తామని అన్నారు.

లోక్‌సభలో మొత్తం 545 సీట్లలో నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పార్టీలు,ఇతర ప్రతిపక్ష పార్టీలు రానున్న ఎన్నికలలో 425 స్థానాలు గెలుచుకొని నేషనల్ ఫ్రంట్ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమావ్యక్తం చేశారు.

కేంద్రంలో అధికారం పంపిణీ విషయంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు భారతీయ జనతా పార్టీలను భాగస్వామ్యులుగా చేర్చుకుంటారా అన్న ప్రశ్నకు 'ఆ విషయాన్ని ఆలోచిస్తామని' శ్రీ దేవీలాల్ అన్నారు.

నేషనల్ ఫ్రంట్, జనతాదళ్ నాయకుల మధ్య విభేదాలున్నాయని చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి.పి. సింగ్, జనతాదళ్ నాయకులు శ్రీ చంద్రశేఖర్‌ల మధ్య అభిప్రాయబేధాలే లేవని ఒక ప్రశ్నకు శ్రీ దేవాలాల్ సమాధానంగా తెలిపారు. ఇటీవల శ్రీ వి.పి. సింగ్, శ్రీ చంద్రశేఖర్ ప్రభృతులు హరిద్వారాబాద్‌లో ఒక సమావేశానికి హాజరైనారు. ఈ నెల 21, 22 తేదీలలో బీహార్‌లో



వీరిద్దరూ కలిసి పర్యటిస్తున్నారని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంట్ కేంద్రంలో అధికారంలోకి వస్తే భాగస్వామ్య పార్టీల నాయకులలో ఎవరు ప్రధానమంత్రి అవుతారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆ విషయాన్ని నేషనల్ ఫ్రంట్ పార్లమెంటు సభ్యులు నిర్ణయిస్తారని శ్రీ దేవీలాల్ సమాధానంగా తెలిపారు.

నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పార్టీలు ఉమ్మడి చిహ్నంపై పోటీచేసే విషయంలో జూలై 7వ తేదీన ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

1977లో కేంద్రంలో జనతా ప్రభుత్వంలోని భాగస్వామ్య పార్టీలు ఒకే పార్టీగా కొద్ది సమయంలో మాత్రమే ఏర్పడ్డాయని, అప్పుడు ఆ పార్టీల మధ్య పరైన అవగాహన లేదని, ఇప్పుడు నేషనల్ ఫ్రంట్ ఒకటిన్నర

కుంభకోణాల భరతం పడతాం

సంవత్సరాల పాటు వివిధ సమస్యల విషయంలో పోరాడి పటిష్టం అయిందని ఆయన అన్నారు.

పంజాబ్ సమస్య విషయంలో పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గతంలో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని, ఈ ఒప్పందాన్ని అమలు జరిపితే పంజాబ్ సమస్య అంటూ ఉండదని, అయితే కేంద్రంలోని కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం తన రాజకీయ స్వార్థ ప్రయోజనాలకోసం సమస్యను తీవ్రతరంచేస్తోందని ఆయన ఆరోపించారు.

పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిపితే అధికారంలోకి వచ్చే పార్టీ ప్రభుత్వంతో వివిధ సమస్యలపై చర్చలు జరపడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో ప్రజలకే అధికారం ఇస్తామని నినాదాలు చేస్తున్నారని, ఇది నాలుగున్నర సంవత్సరాల క్రితమే చేసి ఉంటే బాగుండేదని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రజలకు అధికారం ఇవ్వడమేమిటి? ప్రజలకు అధికారం ఇస్తామని చెప్పి ప్రజలనుంచి అధికారం తీసుకోడానికి నినాదాలు ఇస్తున్నారని శ్రీ రాజీవ్‌గాంధీతల్లి, తాత, 'గరీబీ హఠావో' అని నినాదాలు ఇచ్చారు తప్ప ఇటువంటి నినాదాలు ఇవ్వలేదని శ్రీ దేవీలాల్ అన్నారు.

సైవ్‌స్టార్ ప్రభుత్వం

కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం కాదని, సైవ్ స్టార్ ప్రభుత్వం అని శ్రీ దేవీలాల్ అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వంలో సతీష్‌శర్మ, రాజేష్ పైలట్ ఎయిర్ స్టార్స్ అయితే, అంబాని, బిర్లాలు పారిశ్రామిక స్టార్స్ అని, అమితాబ్, వైజయంతిమాలలు ఫిల్మ్ స్టార్స్ అని, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ టి.వి. స్టార్ అని ఆయన అన్నారు.

విశ్వామిత్రుడి కోసం 50 లక్షల ఆభరణాలా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ఆరుకోట్ల తెలుగుప్రజలను త్రిశంకు స్వర్గంలోకి నెట్టి వేయడానికే బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమా నిర్మిస్తున్నారని ప్రముఖ తెలుగు సినిమా హీరో, కాంగ్రెస్ నాయకుడు శ్రీ కృష్ణ విమర్శించారు.

సోమవారం ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో పైవిధంగా పేర్కొంటూ దాదాపు రు 50 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, పట్రాలు, వైఢూర్యాలు విశ్వామిత్రుని వేషంలో ధరించి పలు అనుమానాలు రేకెత్తించారని ఆయన అన్నారు.

అభ్యుదయ ట్రస్ట్ పేరుతో విశ్వామిత్ర సినిమా ద్వారా వచ్చిన డబ్బును తన భార్య పేరున మహిళల కోసం ఆసుపత్రి నిర్మిస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి రు 50 లక్షల ఖర్చుతో నిజమైన ఆభరణాలు చేయించి ధరించడం సమంజసం కాదని ఆయన అన్నారు.

అత్యంత విలువైన ఈ ఆభరణాలను విశ్వామిత్ర రాబడి ద్వారానే కొనుగోలు చేసినందున వాటిని ట్రస్టుకు ఇచ్చివేయాలని ఆయన డిమాండ్ చేసారు.

ఒక నిర్మాతగా, దర్శకునిగా, నటునిగా తనకు తెలిసినంత వరకు ఎవరు కూడా సినిమా రంగంలో ఇంతవరకు ఇలా నిజమైన ఆభరణాల కోసం డబ్బును దుబారా చేయలేదని ఆయన అన్నారు.

శ్రీ రామారావు తనకున్న రాజకీయ పలుకుబడిని ఈ సినిమా ద్వారా వ్యాపారం చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు.

ఈ సినిమా షూటింగ్ నిర్మాణం కోసం విపరీతమైన అధికార

దుర్వినియోగం చేశారని, ఈ సినిమా రాజకీయంగా ప్రజల మీద ఎలాంటి ప్రభావం చూపించదని ఆయన అన్నారు.

శ్రీ రామారావుది 'తనకే గొప్ప' అనే మనస్తత్వమని, దుర్యోధనుని పాత్ర వేసి భీముడు పనికిమాలిన వాడని చెబుతున్నాడని ఆయన అన్నారు. ఇదే కోవలో 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' గురించి అనవసర ప్రచారం చేసుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

చౌకబారు ప్రచారానికే 'విశ్వామిత్ర'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోలీసుల ఎన్‌కౌంటర్లతోనూ, అమాయకుల కిడ్నాప్‌లతోనూ, నక్సలైట్ల వీర విహారాలతోనూ, ప్రజలు అల్లకల్లోలంతో ఉంటే ప్రజా సమస్యలు పట్టని శ్రీ ఎన్.టి. రామారావు చౌకబారు ప్రచారం కోసం 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్ర నిర్మాణంలో తలమునకలై ఉన్నారని తెలుగునాడు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తె. ఇ. కృష్ణమూర్తి విమర్శించారు. విశ్వామిత్ర చిత్రాన్ని ఒక ప్రజా సమస్యగా మలిచే కార్యక్రమంలో శ్రీ ఎన్. టి. ఆర్. ఉన్నారని ఆయన అన్నారు.

సోమవారం మధ్యాహ్నం హిమాయత్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశాన్ని పరిపాలించేందుకు కాబోయే ప్రధానులమంటూ జబ్బలు చరుచుకుంటూ చిందులు తొక్కుతూ జాతీయ ఫ్రంట్ నాయకులు సిగ్గులేని విధంగా నాచారంలోని 'విశ్వామిత్ర' సినిమా షూటింగ్‌లో పాల్గొన్న మేనక అందచందాలను వీక్షించేందుకు అరగంటసేపు వేచి ఉండి వారి రాజకీయ దివాళాకోరుతనాన్ని విరూపించుకున్నారని శ్రీ కృష్ణమూర్తి విమర్శించారు.

కాగా ప్రజల సమస్యలను ప్రక్కదారి పట్టిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. 'విశ్వామిత్ర' చిత్ర నిర్మాణానికి యావత్ ప్రభుత్వ శాఖ-



లను నాచారంలో ఆయత్తపరచడాన్ని ఆయన ఆక్షేపించారు.

స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని సైతం సవాలుచేసి ఎన్నికలో పోటీ చేసిన శ్రీ జైపాల్‌రెడ్డి వంటి అగ్రశ్రేణి నాయకులు 'మేనక'ను చూడటంకోసం ఎంతో ప్రయాసపడటాన్ని చూస్తే దేశ రాజకీయాలు ఎంత నీచ స్థితికి దిగజారిపోయాయో అర్థమవుతుందని అన్నారు.

విశ్వామిత్ర చిత్రం విజయవంతమైతే రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ సమస్య, నీటి పారుదల సమస్య, నిరుద్యోగం, నక్సలైట్ల ఘాతుకాలు తొలగిపోతాయని, రాష్ట్రంలో శాంతభద్రతలు పునః ప్రతిష్ఠింపబడతాయా? అని శ్రీ కృష్ణమూర్తి ప్రశ్నించారు.

తన చౌకబారు ప్రచారంకోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని సైతం పూర్తి దుర్వినియోగం చేసేందుకు ఆయన వెనుకాడడని శ్రీ తె. ఇ. కృష్ణమూర్తి అన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రజా సమస్యలను కప్పిపుచ్చేందుకు 'విశ్వామిత్ర' చిత్రం ఒక

(మిగతా 2 వ పేజీలో)

బ్రెజిల్‌లో లాయర్ల వధ

న్యూయార్క్, జూన్ 19: బ్రాంక్స్‌వర్డలందు ఎలా వ్యతిరేకించినా జూనికి మద్దతుగా బాదించే న్యాయవాదులను చంపేయడమేనా? ఇలాంటి సంఘటనలు బ్రెజిల్‌లో సర్వ సామాన్య సంఘటనలయిపోయాయి. క్షీణ భావజాలకులను, వ్యతిరేకిస్తున్న భూస్వాములు భూమిలేని రైతు తరపున వాదించే లాయర్లను హత చేయిస్తున్నారు. గత ఏడు నెలలలో 40మంది చంపేశారు. అంతేగాక తొమ్మిదవంతి రైతు నాయకులను కూడా హతమార్చారు ఈ ఘోరాలను విచారించడానికి అక్కడ్నుంచి నుంగరు ఉద్యోగం బ్రెజిల్ పంపింది.

బ్రెజిల్‌లో సందర్శించి భాత్యలు విషయం విచారించిన న్యాయాధీశులు సరాలుకింగా అభిప్రాయపడ్డారు. న్యాయవాదుల బలికి అత్యంతపోయారు నేరస్థులను పట్టుకోవడంలో అంతర్జాతీయ చూపుతున్న పోలీసుల పట్ల జాలు నెలకొన్న వ్యక్త చేశారు. ఇప్పటి ఇలా ఉండగా పోలీసులు జరిపే విచారణలను టెలివిజన్‌లో కూడా ప్రదర్శించడం దురదృష్టం ఇది మా న్ జడ్జీలు పరిధిలో ప్రకటిస్తూ దేశిక ఈ ప్రభుత్వమే కారణమని వచ్చి ఖర్చు

బ్రెజిల్‌లోని వివిధ రాష్ట్రాలను సందర్శించి యు.ఎస్ బ్యార్డ్ మ్ క్షీడి న్యాయవాదులు కలుసుకుని తమ సహచరుల హత్యపై దర్యాప్తుకు సమితి ఏర్పాటుచేయాలని కోరారు. ఈ సంఘటన పై దృష్టిసారించి కలుసుకున్నా ప్రయోజనం లేదని మానవ హక్కుల మన్య కొత్త రాజ్యాంగపు ఆమోదించిన తర్వాత తీర్పుతో తీరుతుందని ఆ దేశ విదేశాంగమంత్రి పేర్కొన్నారు

అంటే పరస్పరయోగం రాజ్యాంగం అమలులోకి వచ్చే వరకూ కొనసాగుతుందన్నమాట

మ్యూచ్‌వల్ ఫండ్‌కు శ్రీకారం

న్యూఢిల్లీ, జూన్ 19: భారతీయ జీవితబీమా సంస్థ మ్యూచువల్ ఫండ్‌ను సోమవారంనాడు కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ ప్రారంభించారు. పెట్టుబడులను సమీకరించేందుకు ఉత్తరాది రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలలోగల అపారమైన అవకాశాలను బ్యాంకులు, జీవితబీమా సంస్థలు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

భారతీయ జీవితబీమాసంస్థ నేటి నుండి ధనశ్రీ, ధనరక్ష, ధన వృద్ధి అనే మూడు నూతన పాలసీలను ప్రవేశపెట్టింది. ఈ పాలసీల అమ్మకాలనుకూడా మంత్రి ప్రారంభించారు.

బ్యాంకుల, జీవిత బీమా సంస్థల జాతీయకరణ జరిగినప్పటికీ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలోకి అవకాశమున్నంతమేరకు బ్యాంకుల, జీవితబీమా సంస్థల కార్యకలాపాలు విస్తరించలేదని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

దేశంలోని అనేక ప్రాంతాలలో ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లలోని గ్రామీణ ప్రాంతాలలో పెట్టుబడుల సమీకరణకు ఉన్న అపారమైన అవకాశాలను ఇది సృష్టించేస్తున్నదనీ, ఈ ప్రాంతాలలో పెట్టుబడుల సమీకరణకు బ్యాంకులు,

జీవిత బీమా సంస్థలు ఎంతో కృషి చేయవలసివున్నదని ఆయన పేర్కొన్నారు.

వచ్చే ప్రణాళిక లక్ష్యమైన 6 శాతం అభివృద్ధి రేటును సాధించేందుకు అధిక పెట్టుబడులను అవసరమనీ, ఈ పెట్టుబడులను పొదుపు ద్వారా సాధించాలని ఆయన వివరించారు.

గత కొద్ది సంవత్సరాలుగా దేశంలో పొదుపు రేటు 21 శాతం వద్ద నిలకడగా వున్నదనీ, వచ్చే ప్రణాళికాకాలంలో ఈ పొదుపు రేటును 24.1 శాతం వరకు పెంచవలసి వుందనీ ఆయన అన్నారు. ఇందులకుగాను ఎల్. ఐ. సి. వంటి సంస్థలు ముఖ్యమైన పాత్ర వహించవలసి వుంటుందన్నారు.

గృహనిర్మాణాలకు రుణాల మంజూరు, మ్యూచ్‌వల్ ఫండ్ వంటి రంగాలలో ఎల్. ఐ సి ప్రవేశించినందుకు ఆయన ప్రశంశించారు.

ప్రస్తుత ప్రణాళికలో భారతీయ జీవిత బీమా సంస్థ 18 వేల కోట్ల రూపాయలను పెట్టుబడిపెట్టిందని శ్రీ చవాన్ వివరించారు.

ఉగ్రవాది లఖ్‌విందర్ వధ

చండిఘర్, జూన్ 19: గురుదాస్‌పూర్ జిల్లా నాసెర్‌కి గ్రామంలో భద్రతాదళాలు ఆదివారం రాత్రి జరిపిన కాల్పుల్లో ఖలిస్తాన్ విమోచన సంస్థకు చెందిన లఖ్‌విందర్‌సింగ్ అనే ఉగ్రవాది మరణించాడు. ఈ కాల్పుల్లో అతని సహచరుడు కూడా మరణించాడు.

సంఘటన జరిగిన ప్రాంతం నుండి భద్రతాదళాలు ఒక రివాల్వర్, ఒక తుపాకి, కొన్ని తూటాలను స్వాధీనం చేసుకున్నారు.

'గంగ'కోసం 716 కోట్లు వ్యయం

మద్రాసు, జూన్ 19 : తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద 1993 నాటికి, మద్రాసు నగరానికి 15 శ. కో. ఘ. నీటిని (ఇందులో 3 శ. ఘ. నీరు ఆవిరికావటం ద్వారా లుప్తం అవుతోంది) తెచ్చేందుకు, తమిళనాడు ప్రభుత్వానికి మొత్తం రు 716 కోట్లు వ్యయం కాగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి, గత రాత్రి ఇక్కడ చెప్పారు.

రు. 870 కోట్లు మొత్తం ఖర్చయ్యే యీ ప్రాజెక్టు వ్యయంలో తమిళనాడు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, తన వాటాగా రు 251 కోట్లు చెల్లించాలనీ, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుంచి, నీటిని మద్రాసు వరకు తీసుకొని వచ్చుటకు మరో రు 65 కోట్లు ఖర్చుచేయవలసి ఉంటుందనీ, తమిళనాడు ముఖ్యమంత్రి చెప్పారు.

నీటిని కాలుష్యరహితం నిర్మలంచేయటానికి నగరంలో సంపిణీ ఏర్పాట్ల నముదాయానికి మరో రు. 400 కోట్లు వ్యయం కాగలదని శ్రీ కరుణానిధి హైదరాబాద్ నుంచి తిరిగి రాగానే, మీనంబాకం విమానాశ్రయంలో గత అర్ధరాత్రి విలేఖరులకు చెప్పారు.

హైదరాబాద్‌లో ఆదివారంనాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికీ, తనకీ కుదిరిన అంగీకారం ప్రకారం తమిళనాడు ప్రభుత్వం ఇదివరకే చెల్లించిన రు 47 కోట్లు కాక వేరే రు. 30 కోట్లు వెంటనే చెల్లించటానికి వచ్చే మార్చి నాటికి మరో రు 30 కోట్లు చెల్లించటానికి తమిళనాడు ప్రభుత్వం

93నాటికైనా నీరందగలదని తమిళుల ఆశ

అంగీకరించటం అయిందని ఆయన వివరించారు.

మిగిలిన రు. 144 కోట్లు, 1993 లోగా చెల్లించబడుతుందనీ, అవసర పనులు తక్షణం ప్రారంభించేందుకు, చర్యలు ప్రభుత్వం తీసుకోగలదని ప్రాజెక్టు అమలుకు కావలసిన వనరుల అన్వేషణ కూడా జరుగగలదనీ, శ్రీ కరుణానిధి వివరించారు

ప్రాజెక్టు అమలు పర్యవేక్షణకు తమిళనాడు ప్రభుత్వం ఏర్పరచిన "లైజాన్ కమిటీ" కడచిన మూడేళ్లలో సమావేశం కాలేదు. జరిగిన పని ప్రగతిని పరిశీలించటానికి సోమశిలల్లో

జూలై 6న తదుపరి ఆయా వేళలలో క్రమ వ్యవధానంలో సమావేశం కాగలదనీ శ్రీ కరుణానిధి వివరించారు

1993 నాటికి కృష్ణనీరు మద్రాసు పొరులకు అందుబాటు అవుతోందని విశ్వయత, ఆత్మవిశ్వాసం ఆయన వ్యక్తపరచారు.

తెలుగుగంగ ప్రాజెక్టు ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల ద్వైపాక్షిక ఒప్పందం ఆధారంగా రూపొందింది. ప్రాజెక్టు మొత్తం 392 కిలోమీటర్ల పొడవు శ్రీశైలం నుంచి సోమశిలకు 170 కి.మీ., సోమశిలనుంచి కందలేరుకు 45 కి.మీ. కందలేరు నుంచి పూండి (మద్రాసు)కి 177 కి.మీ ఉంటుంది.

ప్రాజెక్టుకు 1983 లో దివంగత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేశారు. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండిన ఎమ్. జి. ఆర్. అడ్వాన్స్‌గా రు. 30 కోట్లు ఆం. ప్ర ముఖ్యమంత్రికి అందజేశారు.

గత 6 ఏళ్లనుంచీ రు 180 కోట్లు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టి పట్టు పట్టడం, ఇదివరకే 1985 వరకు చెల్లించిన రు 47 కోట్లు మినహా అదనంగా ఏ

మొత్తాన్ని అప్పుడే చెల్లించమనీ అయిన పనికి దీటుగా మాత్రమే ఏమయినా చెల్లించటం జరుగగలదనీ, తమిళనాడు ప్రభుత్వం స్పష్టీకరించటంతో ప్రాజెక్టు జాగు అయింది.

సాంబశివరావు నిరశనదీక్ష విరమణ

పాల్వంచ, జూన్ 19 : గత వారం రోజుల నుండి కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్ గేటు వద్ద కార్మికుల సమస్యల కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ సాంబశివరావు దీక్షను విరమింపచేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ శర్మరావు-శ్రీ సాంబశివరావుకు నిమ్మరసం ఇచ్చి నిరాహారదీక్షను విరమింపచేశారు.

వేతనాలలో వున్న తారతమ్యాలను పరిశీలించి తగు నిర్ణయం చేయుటకు ఎ.పి.ఎస్.ఇ.బి అంగీకరించింది. కరెంటు చార్జీలను రెండు శాతం నుండి ఒక శాతం తగ్గించడానికి బోర్డు హామీ యిచ్చింది.

మృతి చెంది, రిటైరయిన వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పించుటకు మేనేజిమెంటు అంగీకరించింది.

ప్రమోషన్ వచ్చిన వారి స్థానంలో అర్హత కలిగిన వారిని నియమించటానికి కూడా అంగీకరించింది.

బాయిలర్ కార్మికులకు అలవెన్సులను పెంచుటకు అంగీకరించింది.

ఈ చర్చలలో ఆర్.టి.ఓ. శ్రీ టి.-వి. కృష్ణ, కొత్తగూడెం డి.ఎస్.పి. నరసింహారావు, చీఫ్ ఇంజనీరు శ్రీ రామకృష్ణరావు యూనియన్ తరుపున శ్రీ బోడ్డు కృష్ణమూర్తి, శ్రీ వి.వి. భద్రం, శ్రీ గోవిందరావులు చర్చలో పాల్గొని ఒప్పందం పైన సంతకాలు చేశారు.

అష్టపది

విశ్వామిత్రుని సన్నిధి
సుందరాంగి పోయలు!
తపోభంగ యత్నంలో
మురిసించే లయలు !!

ఏమైతేనేమిగాని
ఉచితంగా ప్రచారం!
అందంతో తడుస్తోంది
అల్లదిగో నాచారం!!

- మధుర

కేంద్రమంత్రివర్గంలో మార్పులొస్తాయా!

న్యూఢిల్లీ, జూన్ 19 : కేంద్ర మంత్రి మండలిలో స్వల్ప మార్పు జరగవచ్చు. అయితే ఈ మార్పు ఎప్పుడు జరిగేది ఖచ్చితంగా తెలియదని ఉన్నత స్థాయి నాయకత్వ వర్గాలు తెలిపాయి.

కమ్యూనికేషన్ శాఖ మంత్రి శ్రీ వీర్‌బహదూర్ సింగ్ గతించిపోవడం వలన, ఆరోగ్య మంత్రి శ్రీ మోతిలాల్ ఓరా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బదిలీకావడం వల్ల ఆ రెండు శాఖలలో ఖాళీలు ఏర్పడ్డాయి. న్యాయ, నీటివనరుల శాఖలను రెండింటినీ శ్రీ బి. శంకరానంద్ నిర్వహిస్తున్నారు. కమ్యూనికేషన్ శాఖను స్వయంగా ప్రధాన మంత్రి చేపట్టారు.

ఇక్కడ రాష్ట్రపతిభవన్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఇ-ఎస్. వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్తూ మంత్రిమండలిలో మార్పు జరిగే అవకాశం లేకపోలేదని అన్నారు. 'సరైన సమయంలో ఈ మార్పు జరుగుతుంది' అని ఆయన అన్నారు.

భూసేకరణ ప్రకటన

జిల్లా కలెక్టరు, చిత్తూరు వారి ప్రొసీడింగులు నెం. డి8/12032/88 తేది 28-4-89 నందు ఆమోదించబడినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ చట్టములోని సెక్షన్ 4 (1) ముసాయిదా నోటిఫికేషన్

1923 సంవత్సరపు అక్టు 38వ సవరణ ప్రకారము దిగువ షెడ్యూలులో చెప్పబడిన చిత్తూరు జిల్లా, బైరెడ్డిపల్లి మండలం మరియు బైరెడ్డిపల్లి గ్రామములో యున్నటువంటి భూమి ప్రజోపయోగ కార్యక్రమములు అనగా అగ్రికల్చరు మార్కెట్టు యార్డు స్థాపించుటకుగాను అనువుగా వున్నందున 1923వ భూసేకరణ సవరణ చట్టము క్రింద సవరించబడ్డ 1894 మరియు సవరణ చట్టము 1984 మేరకు భూసేకరణ చట్టము 1 సెక్షను 4 (1) ప్రకారము సంబంధితులందరికి నోటీసు యివ్వబడినది. మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నరువారు ఇందు నిమిత్తము మదనపల్లె సబ్ కలెక్టరు వారికి, ఆయన సిబ్బందికి, పనివారికి సదరు చట్టము సెక్షన్ 4 (2) మరియు సెక్షను 3 సి.లో చెప్పబడిన అధికారులను వినియోగించుకోవలసినదిగా ఆదేశించినారు.

ఈ కేసు యొక్క ఆవశ్యకతను గుర్తిస్తు, ఆంధ్రప్రదేశ్ గవర్నరువారు సదరు చట్టము సెక్షను 17లోని 4వ ఉప సెక్షన్ క్రింద భూముల సేకరణ చట్టము సెక్షన్ 5-ఎ నిబంధనలు దీనికి వర్తించవని నిర్దేశించబడినది.

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు మండలము: బైరెడ్డిపల్లి గ్రామము: బైరెడ్డిపల్లి

భూమి వివరము	స.నెం.	పట్టాదారు/ అనుభవదారు	సేకరించవలసిన విస్తీర్ణం ఎ. సెం.	సాగు/ బంజరు
1	2	3	4	5
		పట్టాదారు		
పుంజ	60	శ్రీ టి. మునుస్వామి డి. రంగయ్య	1-73	సాగు
పుంజ	61/1	వి. చంద్రశేఖరయ్య	2-50	,,
పుంజ	61/2	బి. మునుస్వామి	1-83	,,
		మొత్తం:	6-06	

(సం.) సి. విశ్వనాథ్,
కలెక్టరు, చిత్తూరు.

T S.R.No.11-59/Advt.I/CTR/C2/87/dt. 8-6-1989
Ref: Lr. No Collr (Rev) Chittoor, Roc. D 8/28117/87/ dt 5-6-89

భూసేకరణ ప్రకటన

Approved in Govt. Memo No. 344/I & CAD, dt. 31-3-89
Collr. CHITTOOR Roc. D8/17064/87

కా.వ.నె./88 తేది: 1988

1923వ సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 68/1984చే సవరింపబడిన 1894వ సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4(1) క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

చిత్తూరు జిల్లా, కార్వేటినగరము రెవిన్యూ మండలము, 66 కత్తెరపల్లి గ్రామములో యున్న క్రింది షెడ్యూలు దాఖలా భూమిని కృష్ణాపురం రిజర్వాయరు ఆయకట్టు ఎడమ కాలువను 3/0 కి.మీ. నుండి 7/0 కి.మీ. వరకు తీయుటలో ప్రజోపయోగము నిమిత్తం అవసరమైయున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించుచున్నందున 1923వ సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 68/1984చే సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు 1వ చట్టములో 4(1)వ సెక్షను యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు యిందుమూలంగా కార్వేటినగరం మండలం రెవిన్యూ అధికారిని, వారి సిబ్బందిని, పని వారిని చట్టములోని సెక్షను 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

ఆ చట్టములోని 17వ విభాగపు (4)వ ఉప విభాగము క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకొనవలసిన అవసరంవున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టములోని 5ఎ- విభాగము నిబంధన ఈ విషయములో వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు గ్రామము: 66 కత్తెరపల్లి
మండలము: కార్వేటినగరము

సర్వే నెం	భూమియొక్క వివరణ	సాగుదారుడు లేకభూమియొక్క యజమానిపేరు పట్టాదారు	సాగుదారు	తీసుకొనుచున్నసాగు/ విస్తీర్ణం సుమారు ఎ.సెం	బీడు /
1	2	3ఎ	3బి	4	5
103-2 (భాగం)	నర్కారు పుంజ	ఆర్ బి సుదర్శనవర్మ	ఆర్ బి.వెంకటేశవర్మ 2.ఆర్.బి శ్రీనివాసవర్మ	0-49	బీడు
102-2 (భాగం)	,,	నర్రారామిరెడ్డి 2 పి వెంగారెడ్డి	నర్రారామిరెడ్డి	0-89	సాగు
101-1 (భాగము)	,,	తె కృష్ణమందడి (పవుతి)	తె.వెంచుమందడి	0-55	,,
69-2 (భాగము)	,,	తె.సానమ్మ	1 తె.సానమ్మ 2 ఇ.చిన్నబ్బ	0-20	,,
68-1 (భాగము)	,,	ఎం.వెంగయ్య	సి.మునికృష్ణమందడి	0-30	,,
68-2 (భాగము)	,,	ఎం.కృష్ణమందడి	ఎం కృష్ణమందడి	0-15	,,
68-3 (భాగము)	,,	ఎం.నరసిమందడి (పవుతి)	1 ఎం పెద్దమునస్వామి మందడి 2 ఎం చిన్నమునస్వామి మందడి	0-03	,,
77-1 (భాగము)	,,	పి.వెంకటపెద్ది (పవుతి)	పి కుప్పారెడ్డి 2.పి.సుబ్రమణ్యంరెడ్డి	0-12	,,
			మొత్తము	2-73	

(సం) జి.సి.మెలాంక్‌తన్
ప్రభుత్వ అదనపు కార్యదర్శి

TSRO No:11-59/Advt-I/CTR/C2/87/dt.8-6-1989.
Ref:Lr No.Collr(Rev), Chittoor, Roc D8/28117/87/ dt.5-6-89

చాగల్లువద్ద బస్సు దోపిడీ

వెంకటగిరి, జూన్ 19 (నవవార్త): కావలికి 20 కిలోమీటర్ల సమీపంలో వున్న చాగల్లు గ్రామం వద్ద ఆదివారం ఉదయం జరిగిన బస్సు దోపిడీలో 20 సవర్ల బంగారం, 3,500 రూపాయల నగదును దొంగలు దోచుకున్నారని పోలీసులు తెలిపారు.

ఈ బస్సు నూజివీడు నుండి తిరుపతికి వెళుతున్నదని, వారు తెలిపారు. మొదట ఈ కేసును కావలి పోలీసులు చేపట్టారు. అయితే ఈసంఘటన స్థలం ప్రకాశం జిల్లా గుడ్లూరు పోలీసు స్టేషన్ పరిధిలో వున్నందున గుడ్లూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ బస్సులో 37 మంది ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

ఏజెంట్లు కావలెను

1990 అన్ని రకముల క్యాలెండర్లు,కీచెయిన్లు,పైరిలు ఆర్డరు బుకింగ్ నిమిత్తం ఏజెంట్లు కావలెను.
Chitrakannan Process,
P.B No. 381/1 Sivakasi-626123

ప్రకటన

పెంట్రప్రగడ సత్యనారాయణ s/o పెంకటా చలపతిరావు పెంట్రప్ర ప్రగడ పేరునగల T V.S. C.Book మరియు ఇన్సూరెన్స్ మొదలైనవి AIK 175 గల పుస్తకం గుడివాడలో దొంగిలించినారు. గమక సదరు C.Bookను దుర్వినియోగపరిచినఎడలనాకు ఎటువంటిసంబంధం లేదు. దొరికినవారు నాకు అందజేయవలెను. ఇట్లు
పెంట్రప్రగడ సత్యనారాయణ
ది. 19.6.89 పెంట్రప్రగడ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్,
హైదరాబాద్

సేల్ టెండర్ నం. DPS/HRU/ DISPOSAL/6/89 గడువుతేది. 18.7.89

ఈ దిగువ సంక్షిప్తంగా తెలిపిన పనికిరాని సామగ్రి "వున్న చోటువున్న విధంగా అసు పద్ధతి"మీద కొనుగోలుకు సీలు వేసిన టెండర్లు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ పర్చేజ్ ఆఫీసర్, హైదరాబాద్ రీజనల్ యూనిట్ డైరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ అండ్ స్టోర్స్, ఆనిబిఎల్ పి.వో.హైదరాబాద్-762చే కోరబడుచున్నవి.

స్టేయిన్ లెస్ స్టీల్ వస్తువులు, వివిధ- పొడవుల మరియు వైశాల్యగల పైపు ముక్కలు, టర్నింగ్ అండ్ బోరింగ్, డిస్కార్స్, పాత్రికేదెడ్ వస్తువులు, కళ్ళ షిట్లు వగైరా వంటి మాగ్నెటిక్ అండ్ నాన్ మాగ్నెటిక్ బిబ్బలు బార్ బేరింగుల పగిలిన బిట్లెట్లు, అల్యూమినియం స్క్రాప్, ఎం.ఎస్ డ్రమ్ములు:ఎ.వి.ఎ.డ్రమ్ములు మరియు కాస్టింగ్స్, మైల్డ్‌స్టీల్ హెవీ మెల్టింగ్ అండ్ లైట్ మెల్టింగ్ ఐటంలు, గ్రాఫైట్ ఐటంలు, గోనె సంచులు, హెచ్.టి.వి సంచులు, ఎలక్ట్రికల్ స్క్రాప్, అల్యూమినియం మరియు కాపర్ కండక్టర్ ఇన్‌స్యూలేటెడ్ కేబుల్, టి.వి.స్క్రాప్, కాపర్ స్క్రాప్, బ్రాస్ స్క్రాప్ వుపయోగించిన ఆయిల్ వగైరా.

పనికిరాని సామగ్రి వివరాలుమరియు టెండరుకు సంబంధించిన నియమ నిబంధనలు ఇతరవివరాలు సేల్ టెండర్ పారములను పెట్టు ఒకటికి రూ 50/-లను అకౌంట్సు ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్ పేర్న పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి (తిరిగి యివ్వబడదు) అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (సేల్స్) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, పి.వో. ఆనిబిఎల్, హైదరాబాద్-762 నుండి రెండవ సోమవారాలు మినహా యింది అన్ని పని రోజులయందునూ ఉ. 10.00గం. నుండి మ. 3గం.ల మధ్య పొందవచ్చును. టెండరు ఫారమును అమ్మకం 1.7.1989 నుండి ప్రారంభమగును. టెండరు ఫారమును అమ్మబడు ఆఖరు తేది 17.7.89 ఆసక్తిగల వ్యక్తులు టెండరు ఫారమును చూసి సామగ్రిని 1.7.1989 నుండి 17.7.1989 నాడు మ. 3 గంటల వరకు తనిఖీచేసుకొనవచ్చును.

టెండరు కవరు మీద "DPS/HRU/DISP/6/89 Due on 18.7.1989 అని స్పష్టంగా వ్రాసి సీనియర్ పర్చేజ్ ఆఫీసర్, హైదరాబాద్ రీజనల్ పర్చేజ్ & స్టోర్స్ యూనిట్, డైరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ అండ్ స్టోర్స్, పి.వో ఆనిబిఎల్, హైదరాబాద్ - 500762 చిరునామా వ్రాసి, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ యొక్క ప్రధాన గేటువద్ద వుంచిన టెండరు పెట్టెలో గడువు తేదీ నాడు మ. 2 గంటల వరకు వేయవలెను. పదవ టెండర్లు అదే రోజున మ. 3.00గంటలకు అసిస్టెంట్‌స్టోర్స్ ఆఫీసర్, మ్యూచల్ ప్లాంట్ స్టోర్స్ వారి కార్యాలయంలో హాజరు కాగోరి టెండరు దారులు సమక్షంలో తెరవబడును ఏ కారణం తెలియజేయవలసిన అవసరం లేకుండా హెచ్చు టెండరునుగాని, లేదా ఏ టెండరునైనవూ పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సీనియర్ పర్చేజ్ఆఫీసర్ అధికారంకల్గియున్నారు

davp 645 (98) 89

'రత్న' అరెస్టు: లాఠీ ఛార్జి

(ఆంధ్రపత్రికి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 19 : : శ్రీమతి వంగవీటి రత్నకుమారిని ఆదివారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేయడంతో నగరంలో మళ్లీ కొంత అలజడికి దారితీసింది. ఐదు గంటల ఉద్రిక్త వాతావరణం అనంతరం ఆమె విడుదల అయ్యాక పరిస్థితి కొంత ఉపశమించింది.

పోలీసులు విచ్చల విడిగా జరిపిన లారీచార్జిలో కార్పొరేటర్లు పత్రికా విలేకరులు, పార్టీ కార్యకర్తలు ఏ సంబంధం లేని అమాయక ప్రజలు గట్టిదెబ్బలు తిన్నారు.

చిట్టినగర్ వద్ద నమరయోధుడు కీ.శే. మరుపిళ్ల చిట్టికి అపచారం కలిగేలా ఎన్.టి ఆర్. నగర్ పేరిట నిర్మింపబడిన స్మూపాన్ని తొలగించాలని ఆ ప్రాంతాన్ని చిట్టినగర్‌గానే కొనసాగింప చేయాలని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఆందోళన చేస్తున్నాయి.

శ్రీమతి రత్నకుమారి శ్రీముఖం ఇచ్చిన గడువు ఆదివారంతో తీరుతూండటంతో, ఈ స్మూపాన్ని రక్షించే కృషిలో భాగంగా పోలీసు కమిషనర్ శనివారం అర్ధరాత్రి నుంచి 15 రోజుల పాటు అమలులో వుండే విధంగా 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీచేశారు.

ఆదివారం సాయంత్రం శ్రీమతి రత్నకుమారి తన యింటి వద్ద నుంచి 4 గంటల ప్రాంతంలో కొందరు కార్యకర్తలను వెంటబెట్టుకొని చిట్టినగర్ వెళ్లేందుకు ఉద్యుక్తురాలయ్యారు. ముందుగానే సమాచారం తెలుసుకున్న పోలీసులు మధ్యాహ్నం 2 గంటల నుంచి పెద్ద ఎత్తున బందోబస్తు కోసం నియుక్తులయ్యారు.ఆమె ఇంటి వద్ద, చిట్టినగర్ స్మూపం వద్ద సాయుధ పోలీసు బలగం చేరింది. ఆమె ఇంటి వద్ద నుంచి బయలుదేరే సమయంలో సి.ఐ. మురళి నాయకత్వాన ఉన్న పోలీసు బృందం రెండు తడవులు లారీ ఛార్జి చేసింది.

అక్కడి కార్యకర్తలను మరికొందరిని 3వ టౌన్ పోలీసు స్టేషన్‌కు, కొందరిని 6 వ టౌన్ పోలీసు స్టేషన్‌కు పోలీసులు వ్యాన్‌లలో తీసుకొనిపోయారు.

ఆమె వున్నా ఎవరు లేకపోయినా ఒంటరిగానే వెడతానని అంటూ బయలుదేరి బందరు రోడ్డులో కొంత దూరం నడిచివెళ్లారు. ఆ తరువాత మధ్యలో ఒక ఆటో ఎక్కి చిట్టిగారి కాంగ్రెస్ కార్యాలయం వద్దకు వెళ్లారు. అప్పటికే అక్కడ కొందరు కార్పొరేటర్లు, కార్యకర్తలు చేరి ఉన్నారు. అక్కడ నుంచి వారందరినీ వెంటబెట్టుకొని నడుచుకుంటూ చిట్టినగర్ సెంటర్‌కు చేరారు. స్మూపానికి 100 మీటర్ల దూరంలోనే పోలీసుల బలగం అడ్డగించింది. ఇక పోలీసు లారీల స్వైరవిహారం ప్రారంభమైంది. దొరికిన వారిని దొరికినట్లు డిప్యూటీ కమిషనర్ ఇన్‌స్పెక్టర్ ఇక్బాల్ నాయకత్వాన గల పోలీసు బలగం బాదడం ప్రారంభించింది. శ్రీమతి రత్నను మరికొందరు మహిళలను బలవంతంగా ఒక పోలీసు వ్యాన్‌లోనికి ఎక్కించారు. కార్పొరేటరు గురునాథం వీపుపైన, తలపైన ఐదారు లాఠీదెబ్బలు గట్టిగా పడ్డాయి. అదే సమయంలో కార్పొరేటర్, నల్ల నాయకుడు మహదేవ రామారావు కూడా లారీ దెబ్బలు రుచిచూసారు. ఫొటోలు తీయబోతున్న ప్రెస్‌ఫొటో గ్రాఫర్‌ను తోసివేసి, వ్యాన్ ఎక్కించడానికి ప్రయత్నించారు. అంతలో అక్కడ నిలబడి వున్న ఒక విలేఖరిపై వట్టివుద్యాన ఫలానా అని చెబుతున్న వినకుండా లాఠీలు నృత్యం చేసాయి. అతడు కొట్టవద్దు ఫలానా అని అడ్డువచ్చిన మరోక విలేఖరిని కూడా లాఠీలు పదిలిపెట్టకుండా రుచిచూపించాయి.

సిటీ బస్సులలోపాటు కొన్ని కేంద్రాల్లో టీ స్టాల్స్, కిళ్ళీ దుకాణాలు కూడా కట్టివేయడం పౌరులకు మరింత ఇబ్బంది కలిగింది.

గందరగోళంలో సి.ఆర్.పి. దళం

శ్రీమతి రత్నకుమారి ఆందోళన క్రమంలో ఆమె భద్రత కోసం నియమింపబడివున్న కేంద్ర రిజర్వు పోలీసు బలగం పనికొంత కష్టమైంది. కొందరు నగరంలో శాంతి భద్రతలకు నియుక్తులై వుండగా, మరికొందరు ఆమెతోపాటే ఇంతసేపు పరుగులు తీయాల్సి వచ్చింది

నగర పోలీసులు పట్టినే లారీ ఛార్జి చేయడం, తమనుకూడా అదే ప్రకారం చేయమనడం పట్ల కొందరు సి ఆర్.పి. జవాన్లు అయిష్టత వ్యక్తం చేసిన సూచనలు కానవచ్చాయి.

పోలీసుల అమానుష ప్రవర్తనను కాంగ్రెస్ నాయకులు షేక్ అల్లావుద్దీన్, గంగిశెట్టి బాబూరావు ఖండించారు.

ఒక ప్రక్క నగరంలో ఇంత గందరగోళం సాగినా 1వ టౌన్ పోలీసు స్టేషన్ ప్రక్కనే గాంధీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమ స్థాపకుల గీతోపన్యాసాలు, మరో ప్రక్క కళాక్షేత్రంలో విదేశాలు వెళ్ళివచ్చిన మేయరు డా. శంకర్‌కు అభినందన కార్యక్రమాలు మామూలుగా సాగడం ఒక విశేషం.

ఎన్నో సిటీబస్సుల టర్మినల్ అయిన ఆ సెంటర్, బాగా రద్దీగావుండే ఆ ప్రాంతంలో అనేక వనులపై ఆటూ ఇటూ వెళ్లాల్సి వచ్చిన వారిపై కూడా పలుమార్లు లాఠీఛార్జి జరిగింది. కొంతసేపు అయ్యాక శ్రీమతి రత్నకుమారి బృందాన్ని 1వ టౌన్ పోలీసుస్టేషన్‌కు తీసుకొని వచ్చి అక్కడ నిర్బంధించి వుంచారు.

కొంతసేపు తర్జన భర్జనలు అయ్యాక రాత్రి 8 గంటల వేళ శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రభృతులు ఇచ్చిన బెయిలుపై ఆమెను, ఇతరులను విడుదల చేసారు.

అక్కడ నిర్బంధించబడివున్న దాదాపు మూడుగంటలసేపు బయట అనేక తడవులు పోలీసు స్టేషనువద్ద జనం గుమిగూడుతూ వుండటం, పోలీసులు తరుముతూ వుండటం సాగింది.

బస్సులపై రాళ్లు

ఈ సంఘటనలకు నిరసనగా నగరంలో సిటీ బస్సులు. రూట్‌బస్సులు, ఒక పెట్రోలుబంక్ రాళ్ల దెబ్బలకు గురి అయ్యాయి. అరడజను బస్సులుపైగా అద్దాలు పగిలాయి. ఈ గొడవతో ప్రయివేటు సిటీ బస్సులు నిలిచిపోయాయి.

ఆర్.టి.సి. సిటీ బస్సులు అర కొరగా తిరగడంతో ఆదివారం సాయంత్రపు వేళ అటూ ఇటూ తిరిగే ప్రయాణీకులు ఇబ్బందులకు గురయ్యారు.

పోలీసు లారీఛార్జిలో బి.ఎస్. పాత్రుడు, రాములు, టి. విజయకుమార్ అనే కార్యకర్తలు బాగా గాయపడ్డారు.

శ్రీమతి రత్నకుమారి బెయిలుపై విడుదల అయిన అనంతరం కార్యకర్తలు నినాదాలు చేస్తూండగా 1వ టౌన్ పోలీసుస్టేషన్ నుంచి నడిచే 3వ టౌన్ పోలీసుస్టేషన్ చేరుకొన్నారు.

అక్కడ ఉదయం నుంచి ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు నిర్బంధించి వుంచిన వాడ్రేవు లక్ష్మీనరసింహమూర్తిని, సాయంత్రం అరెస్టు అయిన మహిళలతో సహా 50 మంది కార్యకర్తలను కూడా విడిపించిన తరువాత, అందరూ కలసి శ్రీమతి రత్నకుమారి ఇంటివైపు మరలారు.

అస్సాంలో వరదలు

గౌహతి, జూన్ 19 : అస్సాంలో బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు పొంగి, వరదనీరు నాలుగు జిల్లాలోని ప్రాంతాల్లోప్రవేశించడంతో వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ నాలుగు జిల్లాలలో పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

చైనాలో బిగుస్తున్న పాస్‌పోర్టులు

బీజింగ్, జూన్ 19 : చైనా నుంచి విదేశాలకు వెళ్లదల్చిన చైనా పౌరులు ఇవ్వేళ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం దేశ నిష్క్రమణ వీసాలు (పాస్‌పోర్టులు) పొందటానికి, పోలీస్‌వారిని కలుసుకోవలసి ఉంటుంది అని సోమవారం అధికారిక పత్రికా వార్తల వలన తెలిసింది.

ఈ నిబంధనవలన, దేశం వదిలివేళ్ళే వారిపై చైనా అధికారులకు హెచ్చు అదుపు వహించే వీలు కల్గుతుంది. అట్లా విదేశాలకు పోదల్చిన వారికి ఇక్కడ ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమంతో సంబంధం వుంది లేనిది తెలుసుకోటానికి మరింత వ్యవధి కూడా అధికార్లకు లభిస్తుంది అని పాశ్చాత్యదౌత్య వ్యవహర్తలు పేర్కొంటున్నారు.

జూన్ 4న ప్రజాస్వామిక ఉద్యమం అత్యంత క్రూరంగా దారుణంగా అణిచేసిన దరిమిలా "అసమ్మతియు"ల ఏరివేతకు, అణచివేత ఉద్యమం దేశవ్యాప్తంగా సాగించబడి, 1200 మంది పైగా అరెస్టు చేయటం జరిగింది.

కొత్త నిబంధనల అనుసరించి, దేశం నుంచి వెళ్ళగోరే పౌరులు, విదేశం నుంచి ప్రవేశ "వీసా" సంపాదించగలిగేదాకా, పోలీస్ వారు, పౌరులకు దేశం వదలటానికి ఖరారు అనుమతిని ఈయరు.

చైనాలో పాస్‌పోర్టు సంపాదించటానికి అధికారుల శ్రేణితో కారు పెట్టే యాతనలతో నెలల తరబడి సతమతం అవవలసివుంటుంది టి.వి.లో కొత్త నిబంధనలు ప్రకటించినమీదట సోమవారం నాడు, ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయంలోని "వీసా" విభాగంలోకి 500 మంది దాకా ఎగబడ్డారు.

ఈ నిబంధనల వలన దేశం నుంచి వెళ్లటానికి మీకు అవరోధం అవుతుందా అని అడగ్గా చాలామంది తమకు ఏమీ తెలియదు అని చెప్పారు.

చైనాపై ఆంక్షలకు అమెరికా విముఖత

వాషింగ్టన్, జూన్ 19: చైనాలో ప్రజాస్వామ్య ఉద్యమం అణచివేతకు ప్రతిస్పందనగా, చైనాపైన వాణిజ్య ఆంక్షలు విధించాలన్న ప్రతిపాదనను అమెరికా వాణిజ్య ప్రతినిధి, రాయబారి అయిన శ్రీమతి కార్లా హిల్స్ వ్యతిరేకత వ్యక్తం చేశారు.

"ప్రజాస్వామ్యం సాధించటానికి ఎంతో శ్రమపడి ప్రయత్నించిన ప్రజలకు, యీ ఆంక్షలు ప్రయోజనం కల్గిస్తాయని నేను అనుకోను" అని శ్రీమతి హిల్స్ ఆదివారంనాడు ఎన్. బి. సి. టెలివిజన్‌లో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

చైనాలో స్థితి మరింత క్షీణిస్తే ఆంక్షలు విధించే విషయం బుష్ ప్రభుత్వం పరిశీలించగలదా? అని అడగ్గా, "ఏకపక్షపు ఆంక్షలు పనిచేసేవి కావు, మాతో యితర వాణిజ్య భాగస్వామ్య దేశాలుకూడా కలిసివచ్చే పక్షంలో అవి ఒకవేళ పనిచేస్తే చేయవచ్చేమో, అయినా వాణిజ్య ఆంక్షలవల్ల నాకు అంత ఉత్సాహం లేదు" అని ఆమె వివరించారు.

అయితే యీ విధమైన వాదాన్ని ఎమర్శకులకు నచ్చటంలేదు, ఆక్షేపిస్తున్నారు. లోగడ పోలాండ్, నికరాగువా, క్యూబా తదితర దేశాలపై అమెరికా ఏకపక్షంలోనే ఆంక్షలు విధించిందని వారు గుర్తు చేస్తున్నారు.

ప్రతిపక్షాలలో గందరగోళం

మద్రాసు, జూన్ 19 : పాలక కాంగ్రెసు (ఐ) కి ప్రత్యామ్నాయంగా ప్రతిపక్షాల ఐక్యతకొరకు చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా కుప్పకూలిపోలేదని భారత కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్ గుప్తా నేడిక్కడ తెలియచేశారు.

అయితే ప్రతిపక్ష పార్టీల మధ్య కొంత "గందరగోళం", "పోట్ల" వున్నదని అంగీకరించారు.

దేశంలో కమ్యూనిస్టు వుద్యమ ఐక్యత అనేది దీర్ఘకాలిక లక్ష్యమని, అందుకొరకు సి.పి.ఐ., సి.పి.యం.లు రెండు కృషి చేయాలని చెప్పారు.

కాంగ్రెసు (ఐ), సి.పి.ఐ., సి.పి.యం. తదితర పక్షాలన్నీ కలసి "దేశభక్తి సంఘటన"గా ఏర్పడాలని కొత్తగా ఏర్పడిన ఐక్య భారత కమ్యూనిస్టు పార్టీ (యు.సి.సి.ఐ.) విజ్ఞప్తిని అంగీకరించలేమని శ్రీ గుప్తా అన్నారు.

పశ్చిమబెంగాల్‌లోని వామపక్ష సంఘటన ప్రభుత్వం గురించి ప్రస్తావిస్తూ దాని మనుగడకు తక్షణ ప్రమాదమేమీ లేదని అన్నారు. సి.పి.యం. "పెద్ద అన్న" వైఖరి అనుసరిస్తున్నదని ఆయనన్నారు. ఐక్య సంఘటన భాగస్వామ్య పక్షాల విభేదాలు సహజమేనని, అవి పరిష్కరించలేనంత శత్రు వైరుధ్యాలు కావని శ్రీ ఇంద్రజిత్ గుప్తా వివరించారు.

తిరుగుబాటువిఫలం

ఖార్టుమ్, జూన్ 19 : మాజీ అధ్యక్షులు గాఫర్ నిమేరి మద్దతుదార్లు జరిపిన తిరుగుబాటు యత్నాన్ని సూడాన్ అధికారులు నమ్ము చేసినట్లు నిన్న సైన్యం ప్రకటించింది.

వౌకబారు ప్రచారానికే

(1 వ పేజీ తరువాయి)

ఎత్తుగడ అని ఆయన అన్నారు.

రాయలసీమకు నీరు ఇవ్వండి

కరువుకాటకాలతో నిత్యం సతమతమయ్యే రాయలసీమ జిల్లాలకు సేద్యపు నీరును అందివ్వాలనీ ఒక రాయలసీమవాసిగా తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నానని, 1992-93 నాటికి సేద్యపు నీటిని రైతులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

బనకచర్ల నుంచి వెలుగోడు రిజర్వాయర్ వరకు 14 కి.మీ. దూరంగల అడవి భూమిలో ఇంతవరకు ఒక అంగుళం కూడా కాలువలు తవ్వలేదని ఆయన గుర్తు చేశారు. తెలుగుగంగ ప్రాజెక్టును ఎంతో ఉద్వేగంతో ప్రారంభించినా ఫలితం మాత్రం శూన్యమని ఆయన తెలిపారు.

60 వేల మందికి ఉద్యోగాలివ్వండి

గతంలో ప్రకటించిన 50 వేల ఉద్యోగాలు ఇటీవల ముఖ్యమంత్రి తాజాగా ప్రకటించిన పదివేల ఉద్యోగాలు ఎవరికీ, ఎప్పుడు, ఎలా ఇస్తారని శ్రీ కృష్ణమూర్తి ప్రశ్నించారు. ఏమైనా ప్రభుత్వం నిరుద్యోగులను ఊరించి ఆశలు పెట్టవద్దని వారుకిచ్చే పోస్టులన్నీ ఈ ఏడాదిలోగా పూర్తి చేయాలని అన్నారు.

"కర్షక పరిషత్తు పేరుతో అమాయక రైతులకు లేనిపోని ఆశలు కల్పించి వారి సమస్యలను, అవసరాలను తీరిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నప్పటికీనీ అదంతా ఒట్టి బూటకపు మాటలేనని కేవలం రాజకీయ పలుకుబడిని రైతులకిచ్చి వారి ద్వారా రామన్న ఎన్నికలలో మరిన్ని ఓట్లు కొట్టెయ్యడానికే శ్రీ ఎన్. టి. ఆర్. కర్షక పరిషత్తు ఎన్నికలను ఇంత తొందరగా నిర్వాటు చేస్తున్నారని అన్నారు. కాగా ఆఫీసులో కూర్చుని దొంగ వేలిముద్రలతో, బోగస్ కాగితాలు సృష్టించి 80 శాతం మంది రైతులు పేర్లు నమోదు చేశారంటూ పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. మాజీ మంత్రి శ్రీ కె. జానారెడ్డి పేరు కూడా కర్షక పరిషత్తులో రాశారని ఆయన పేరు తెలుసుకున్న ఎవరో చెప్పిన మీదట రిజిస్టర్‌లోని పేజీలను అధికారులు చింపివేశారని తేలినట్లు విలేకరులకు తెలిపారు. కర్షక పరిషత్తు కేవలం రాజకీయ సౌలభ్యంకోసం నిర్వాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కర్షక పరిషత్తును చూస్తే రైతులకు ఒళ్ళు మండుతోందని ఆయన తెలిపారు."

వరకట్న రక్కసికి మరో అబల బలి

వెంకటగిరి, జూన్ 19 : నెల్లూరు జిల్లా ఆత్మకూరులో 20 సంవత్సరాల వివాహిత జి.కృష్ణకుమారి వరకట్నం కోసం భర్త పెట్టే వేధింపులు భరించలేక కిరోసిన్ మంటలకు ఆహుతయింది. ఈమెకు గత సంవత్సరం నవంబర్‌లో ఒక బ్యాంక్ ఉద్యోగితో వివాహం జరిగింది.

భర్త పెట్టే బాధలకు తట్టుకోలేక చివరికి ఆత్మహత్య చేసుకోవాలని తలంచి శరీరంపై కిరోసిన్ పోసుకొని అంటించుకుని మరణించిందని పోలీసులు తెలిపారు.

ఓర్వలేకనే నిందలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19: రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజల హృదయాలలో ఆరాధ్యదైవంగా తన రూపాన్ని ప్రతిష్ఠించుకున్న ఆంధ్రుల అభిమాన నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నటించి నిర్మిస్తున్న సంచలనాత్మక చలనచిత్రం "బ్రహ్మర్షి విశ్వామిత్ర"కి వచ్చే ప్రచారాన్ని చూసి ఓర్వలేని దుష్టశక్తులు లేనిపోని అవాకులు చెవాకులు పేలుతున్నారని ఇది క్షమించరాని విషయమని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. అభిమాన సంఘాల నాయకుడు శ్రీమతి రాజేశ్వర్ తెలియచేశారు.

సోమవారం సచివాలయంలో ఆయనను కలిసిన విలేకరులతో శ్రీ రాజేశ్వర్ పై విషయం తెలిపారు.

"విశ

ఒరులయవి యొనరించిన నుతవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972

తెలుగు'గంగ' - తమిళనిధులు

1989 జూన్ 18 ఆదివారం- ఒక మంచి రోజు. ఎందుచేత? మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ఏరి కోరి తెచ్చుకొన్న తన 'మేనక'తో బ్రహ్మర్షి విశ్వామిత్ర వేషంకట్టి షూటింగ్ మొదలుపెట్టినందుకా? కాదు. ఈ చిత్ర నిర్మాణ మహారంభ ఘన నన్నివేశానికి దేశం నలుమూలల నుంచి ప్రతిపక్ష దిగ్గజాలు తరలివచ్చినందుకా? కానే కాదు. నేషనల్ ఫ్రంట్ అధ్యక్ష వర్గం హైదరాబాద్‌లో సమావేశమై రానున్న లోక్‌సభ ఎన్నికలలో 375 స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించినందుకా? ముమ్మాటికీ కాదు.

మరి ఎందువల్ల?

ఆంధ్రప్రదేశ్- తమిళనాడు రాష్ట్రాల మధ్య అంకురార్పణ జరిగి అనేక చిక్కుల అడ్డంకులతో బాటు, రెండు రాష్ట్రాల మధ్య నిధుల కేటాయింపు వరంగా తల ఎత్తిన అపార్థాల మూలంగా కుంటువడిపోయిన 'తెలుగుగంగ' పథకానికి తమిళనాడు నుంచి రావలసిన నిధుల ప్రవాహం తిరిగి మొదలైనందుకు, అటువంటి ఒక చక్కని నిర్ణయం జరిగినందుకు మొన్న ఆదివారం రోజు ఒక మంచి రోజుగా గుర్తింపు పొందుతుంది.

తెలుగుగంగ ప్రాజెక్టు సాంకేతికంగా సబబైనదా, కాదా దాని ద్వారా రాయలసీమ ప్రాంతానికి అందజేయదలచిన జలాలు నికర జలాలా? మిగులు జలాలా? అన్న మీమాంసను ప్రక్కన ఉంచితే అది ఒక మంచి కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు అని చెప్పకోక తప్పదు.

కేవలం మద్రాసు నగరానికి మంచినీటి సరఫరాకు మాత్రమే ఉద్దేశించి కేటాయించిన 15 టి.ఎమ్.సి.ల కృష్ణా జలాలను మన రాష్ట్రం నుంచి మద్రాసుకు తరలించుకుపోయే వాహికను రాయలసీమలో కొంత ప్రాంతానికి సాగు నీటిని సరఫరా చేసేందుకు సైతం అనువుగా మలచి దానికి 'తెలుగుగంగ' అని నామకరణం చేశారు. ఈ ప్రాజెక్టుకు 630 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని అదిలో అంచనా వేశారు. ఇందులో తన వాటాగా 180 కోట్ల రూపాయలను సంవత్సరానికి 60 కోట్ల రూపాయల వంతున మూడేళ్లలో ఇవ్వడానికి తమిళనాడు ప్రభుత్వం అంగీకరించింది. శుభారంభంగా 30కోట్ల రూపాయల డ్రాఫ్టును 1983లో శ్రీమతి ఇందిరాగాంధీ చేతి మీదుగా మద్రాసులో జరిగిన ఒక సభలో తమిళనాడు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుకు అందజేసింది. ఆ తరువాత మరి 17 కోట్ల రూపాయలు విడుదల చేసింది. అంతే, అక్కడి నుంచి తమిళనాడు నుంచి నిధుల రాకడ ఆగిపోయింది 'తెలుగుగంగ' రాజకీయ వివాదంలో చిక్కుకోవడం ఆ ప్రాజెక్టు సాంకేతికమైన ఉచితానుచితాల మీద తీవ్రమైన చర్చ, వాదోపవాదాలు సాగడం, ఆనాటి కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే మొదట్లో 'తెలుగుగంగ'కు ఆశీస్సులు పలికినప్పటికీ అప్పటి ఆ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ దేవగౌడ తీవ్రంగా అభ్యంతరాలు చెప్పడంతో కర్నాటక వైఖరిలో మార్పు రావడం, తెలుగుగంగావతరణానికి కర్నాటక, మహారాష్ట్రుల అడ్డు తగలడం దీనిని సాకుగాతీసుకొని కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'తెలుగుగంగ'కు అనుమతి నిరాకరించడం ఈ నేపథ్యంలో కేంద్ర పాలకుల జేబులో బొమ్మగా, వారి చేతిలో కీలుబొమ్మగా ఉంటూ వచ్చిన ఆనాటి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ తమ వాటా నిధులను విడుదల చేయకుండా తొక్కి పెట్టడం జరిగింది. మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 'తెలుగుగంగ' ద్వారా రాయలసీమకు సాగునీటిని సరఫరా చేయాలనుకోవడంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డును తాము అతిక్రమించలేదనే వాదనతో ముఖ్యమంత్రుల సమావేశానికి సిద్ధం కాకుండా మొండికేస్తూ 'తెలుగుగంగ' పనులను ఏకపక్షంగా కొనసాగిస్తూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం ఇంత వరకు 200కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఇన్ని రకాల ఆటంకాలతో, ఆలస్యాలతో ప్రాజెక్టు పని నత్త నడక నడిచినందున ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 870కోట్ల రూపాయలకు పెరిగిపోయింది. ఈ పరిస్థితులలో మొన్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాయలసీమ ప్రాంతంలో పర్యటిస్తూ 'తెలుగుగంగ' పథకానికి శ్రీ ఎన్. టి. రామారావే ప్రధాన అవరోధంగా ఉన్నారని ఒక రాయి గట్టిగా విసిరి వెళ్లారు. శ్రీ రాజీవ్‌గాంధీ ఆ విధంగా విమర్శించి గట్టిగా వారం రోజులు గడవక ముందే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు ఒక చోట చేరి 'గంగ'కు నిధుల సమస్యను పరిష్కరించుకోవడం తమిళనాడు తన వాటా కింద ఇవ్వవలసిన నిధులు విడుదల చేయడానికి అంగీకరించటం నిజంగా ఒక గొప్ప పరిణామం. తమిళనాడు రాష్ట్రం తక్షణమే 30కోట్ల రూపాయలు ఇస్తుందని వచ్చే ఏడాది మార్చినాటికల్లా మరి 30కోట్లు ఇస్తుందని మిగతా సొమ్ము కూడా దశలవారీగా విడుదల చేస్తుందని, పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్నిబట్టి అదనపు భారాన్ని కూడా వహిస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటించారు. 'తెలుగుగంగ'కు మంచి రోజులు వచ్చాయనడానికి ఇది తార్కాణం.

కేంద్రంలోని పాలకవర్గానికి అనుకూలంగా ఉండే అన్నా డి.ఎమ్.-కె. తమిళనాడులో అధికారంలో ఉన్నంత కాలం విడుదల కాకుండా ఆగిపోయిన 'తమిళ నిధులు' అక్కడ డి.ఎమ్.కె. అధికారంలోకి రావడంతో తిరిగి విడుదల కావడాన్ని బట్టి చూస్తే ప్రజాహితానికి తోడ్పడే అంతర్రాష్ట్ర ప్రాజెక్టులు అవరోధాలకు గురి కావడానికి 'రాజకీయం' ఎంతటి ప్రబలమైన కారణం అవుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అన్ని సందర్భాలలోను, అన్ని చోట్ల ప్రజా ప్రయోజనం కంటే స్వార్థ రాజకీయ ప్రయోజనానికే అగ్రతాంబూలం లభించడం మన దేశ ప్రజల దురదృష్టం. అది తెలుగుగంగ అయితే నేమి ద్రావిడగంగ అయితేనేమి గంగకు రంగు రుచి వాసన లేనట్టే ప్రాంతం, భాష వంటి తేడాలు కూడా ఉండరాదు. గొంతు తడి ఆరిపోయి, దాహంతో దహించుకుపోయే ప్రాణాలను, పైరులను కాపాడడానికి ఒకింత జలధారను ప్రసాదించే భగీరథ యత్నం జరుగుతున్నప్పుడు దానికి మోకాలడ్డు పెట్టడం మానవత్వం అనిపించుకోదు.

మంచిమాట

మన మనసే మనకు పెట్టని కోట అది దెబ్బతింటే జీవిత సమరంలో మనం ఓడిపోతాము

-రాజాజీ

నాస్తికులు నమోదుచేసే అవకాశం

1985 జూన్ నాటికి ప్రపంచ జనాభా 482.5 కోట్లు 1987 జూలైలో ఇది 500 కోట్ల మందికి చేరింది ఇందులో 20 శాతం మంది నాస్తికులట, మతరహితులట్లు వివిధ దేశాలలో నమోదు చేసుకున్నారు 1985 నాటికి ఈ నాస్తికుల సంఖ్య 97 కోట్ల మంది ప్రపంచంలో 20 దేశాలు నాస్తికదేశాలుగా ప్రకటించుకున్నాయి నాస్తికుల సంఖ్య మార్క్సిస్టు - లెనినిస్టుల సంఖ్యతోపాటు క్రమంగా పెరుగుతూ ఉన్నదని వివిధ మతాల పట్ల ప్రజలలోని క్రమేణా సడలిపోతూ ఉన్నప్పటికీ పాలకవర్గాలలో జనాభా లెక్కల సేకరణలో మతరహితులనుకూడా ఏదో ఒక మతంలో చేర్చి నమోదు చేస్తున్నారు అందువలన మతాన్ని నిరసించేవారి సంఖ్య ఎంతో ఎంతో అధికమని తెలియటంలేదు ప్రపంచదేశాలలో, తాము "నాస్తికులము" అని చెప్పినవారు మహారాష్ట్రలో 400 మంది, ఇతరచోట్ల మరో 416 మంది తమది "మానవ మతం" అని నమోదు చేయించుకున్నారట ఇదంతా జనాభా లెక్కల సేకరించే అధికారులతో వాదించినందేనట జరిగింది వారికోసం ప్రత్యేకంగా ఈ పదాలను చేర్చాలి ఇప్పుడిప్పుడే ఇండియాలోని హేతువాద, నాస్తిక, మానవతావాద సంస్థలు జనాభాలెక్కల సేకరించేటప్పుడు తమ తమ ప్రజల సంఖ్య విడివిడిగా చూపించాలని కోరుతున్నారు

1991 లో మనదేశంలో జనాభా లెక్కల సేకరణ జరుగుతోన్నది అందువలన కంప్రిహెన్సివ్ రిపోర్టు "నాస్తికుల" సంఖ్యను పరిగణించి సేకరించి ప్రచురిస్తే అన్ని మతాల ప్రజల సంఖ్యలో మార్పు కలగవచ్చు చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు దాదాపు 64 కోట్ల మంది నాస్తికులుగా నమోదు అయ్యారు

> ప్రపంచంలో ఎన్నో దేశాలు తమ జనాభాలెక్కల సేకరణలో నాస్తికుల సంఖ్యను నమోదుచేసే అవకాశాన్ని కలగచేస్తున్నాయి. జనాభాలో అతిపెద్ద దేశం, మత కలహాల విషయంలో అగ్రశ్రేణిన నిలిచే దేశం అయిన మన దేశంలో మాత్రం నిజంగా మతాన్ని పాటించని వాళ్లసంఖ్య పెరుగుతున్నప్పటికీ వాళ్ళను నమోదుచేసే అవకాశాలు లేవు. ఈ స్థితిని విశ్లేషిస్తున్నారు
> **నూర్‌బాషా రహ్మతుల్లా**

ఇప్పటికీ అందిన తాజా గణాంక వివరాల ప్రకారం క్రైస్తవులు 32.4%, నాస్తికులు 20%, ముస్లిములు 18.4%, హిందువులు 13.1%, బౌద్ధులు 11.5%, సాంప్రదాయక మతాలవారు 2.8%, యూదులు 0.32%, ఇతరులు 1.48% ఉన్నారు

అల్బేనియా, ప్రపంచ చరిత్రలో మొట్టమొదటగా తన తాను ఒక నాస్తికదేశంగా ప్రకటించుకుంది 1967 సాంస్కృతిక విప్లవంలో ఆదేశంలోని 2196 మసీదులను లౌకిక ప్రయోజనాలకు అనుకూలంగా స్వాధీనం చేసుకుని మార్చివేశారు మతపరమయిన ప్రతి కార్యకలాపాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేశారు ప్రస్తుతం ఆ దేశ జనాభాలో 75 శాతం నాస్తికులు 1945 లో 69 శాతంగా ఉన్న ముస్లిములసంఖ్య ఈనాడు 20 శాతానికి తగ్గిపోయింది వాస్తవానికి ఐరోపాలో ఉన్న ఒకే ఒక్క ముస్లిందేశం ఈనాడు నాస్తికదేశంగా మారిపోయింది ఇది ఐరోపాలో అతి పేదదేశం అయినా మనకంటే నాలుగురెట్లు అధిక తలసరి ఆదాయంగల దేశం

మనదేశంలో 1881 నుండి క్రమం తప్పకుండా జనాభా లెక్కలు సేకరిస్తూ ఉన్నారు అయితే మతస్తుల విషయం వచ్చేటప్పటికి హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు అని వారి మతాలను జనాభాలెక్కల్లో వివరంగా చూపిస్తారు కాని నాస్తికులు చాలామంది ఉన్నప్పటికీ వారికోసం ఒక ప్రత్యేక గడిని కేటాయించలేదు అందువలన జనాభాలెక్కలు సేకరించేవారు పౌరుల పేరుల్నిబట్టి వారిని ఏదో ఒక మతానికి కేటాయిస్తున్నారు అప్పటికీ విజ్ఞులైన ఎంతోమంది తమను ఏ మతానికీ చేర్చవద్దని అధికారులను కోరారు 1981 జనాభా లెక్కలలో తమకు ఏ మతమూలేదని చెప్పిన వారిసంఖ్య 60,217 (0.001 శాతం) ఉన్నట్లు జనాభా లెక్కల రిపోర్టుల్లోనే పేర్కొన్నారు

తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మణిపూర్, బీహార్ రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 5117 కుటుంబాలలోని 29,086 మంది మౌలికంగా ప్రతి కమ్యూనిస్టూ నాస్తికుడై ఉండాలని ఒక ప్రాథమిక నియమం ఉంది మనదేశంలో ఉండు కమ్యూనిస్టు పార్టీలు 28 పార్లమెంటు నియోజకవర్గాలు గెలుచుకున్నాయి దేశవ్యాప్తంగా కోట్లాది కమ్యూనిస్టులున్నారు ఇంకా ఎంతోమంది నక్సలైట్లు రహస్యంగా విడివిడి ఉండవల్లో ఉంటున్నారు నక్సలైట్లను మినహాయిస్తే ఈ కమ్యూనిస్టులంతాకూడా ఏదో ఒక మతస్తులుగా జనాభా లెక్కల్లో నమోదుకావడం వింతగాను, అసమంజసంగాను ఉంది ఈ దేశంలో నాస్తిక జనశక్తి నిజంగా ఎంత ఉందో తెలిసేలా కమ్యూనిస్టులంతా ఈ సారి జనాభాలెక్కలలో తమ నిజమైన మతమేదో తప్పనిసరిగా, ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలి నాస్తికవర్గం పెరగటంవల్ల మతవర్గాలమధ్య కలహాలు తగ్గుతుంటాయి లేదా వాటిని సమసింపజేసే తటస్థశక్తిగా మతరాహిత్యం మేలు చేస్తుంది

1985 జూన్ నాటికి ఈ లోకంలో నాస్తికలోకం ఎంత ఉందో తెలుయజేసే సవివరమైన పట్టిక నిస్తున్నాను కనీసం లక్షమంది నాస్తికులు గలిగిన దేశాలు ప్రస్తుతం 63 ఉన్నాయి దేనజనాభాలో 50 శాతంపైగా నాస్తికులున్న దేశాలు ఏడు మాత్రమే నాస్తికుల సంఖ్యలో చైనా, రష్యా, జపాన్‌లు మొదటి మూడుస్థానాలు ఆక్రమిస్తున్నాయి మరి 75 కోట్ల జనాభాతో రెండవ అతి పెద్దదేశంగా విరాజిల్లుతున్న మనదేశంలో కనీసం లక్ష మంది నాస్తికులుకూడా లేరన్నట్లు జనాభాలెక్కలు తయారుకావడం విచిత్రంగా ఉంది

ఈసారి జనాభా లెక్కల్లోనైనా మనదేశం ఈ క్రింది దేశాల పట్టికలో చేరుతుందని ఆశిద్దాం!

1985జూన్ దేశజనాభాలో నాస్తికుల

క్రమ సంఖ్య	దేశం పేరు	నాటికి దేశజనాభా (లక్షల్లో)	నాస్తికుల సంఖ్య (లక్షల్లో)	శాతం (నమోదు అయినది)
1	అల్బేనియా	30	75	22.5
2	అంగోలా	79	4	3.16
3	అర్జెంటీనా	306	18	5.5
4	ఆస్ట్రేలియా	158	21.8	34.4
5	ఆస్ట్రియా	76	4	3.04
6	బెల్జియం	99	7.7	7.6
7	బొలీవియా	62	1.62	1
8	బ్రెజిల్	1,384	14	19.4
9	బల్గేరియా	89	25.3	22.5
10	కెనడా	254	7.5	19
11	చిలీ	120	6.7	8
12	చైనా	10,420	62	6460.4
13	తైవాన్	192	30	57.6
14	కొలంబియా	294	1.2	3.53
15	క్యూబా	101	5.7	57.6
16	చెకోస్లోవేకియా	155	21.3	33
17	డెన్మార్క్	52	6	3.1
18	ఈజిప్టు	483	0.4	19
19	ఎల్‌సాల్వడార్	55	2	1.1
20	ఇథియోపియా	356	3	10.7
21	ఫిన్లాండ్	49	6.8	3.3
22	ఫ్రాన్స్	546	16	87.4
23	తూర్పు జర్మనీ	167	38.7	64.6
24	పశ్చిమ జర్మనీ	609	6	30.5
25	హాంగ్‌కాంగ్	54	14.5	7.83
26	హంగరీ	108	14	15.12
27	ఇండోనేషియా	1,684	1.4	23.6
28	ఇటలీ	574	18.3	105
29	జపాన్	1,308	60	724
30	కంపూచియా	62	9	5.6
31	ఉత్తర కొరియా	101	60	120.6
32	దక్షిణ కొరియా	427	14	59.8
33	లావోస్	38	6	2.3
34	మెడాగాస్కర్	100	2	2
35	మలేషియా	157	3	4.7
36	మెక్సికో	805	3.4	27.4
37.	మంగోలియా	18	66	11.9
38.	మొజాంబిక్	139	5	7
39.	నెదర్లాండ్స్	145	28	40.6
40	న్యూజిలాండ్	32	26	8.3
41	నికరాగువా	32	3.2	1
42	నార్వే	42	3.5	1.43
43	పెరూ	195	1	1.95
44	ఫిలిప్పైన్స్	568	1.5	8.52
45	పోలాండ్	373	10	37.3
46	పోర్చుగల్	103	8.3	8.55
47	రుమేనియా	228	14	31.92
48	సింగపూర్	26	13.2	3.43
49	దక్షిణాఫ్రికా	321	5	16
50	స్పెయిన్	387	4	15.5
51	సూడాన్	218	1.2	2.6
52	స్వీడన్	83	30	24.9
53.	స్విట్జర్లాండ్	65	4.1	2.67
54.	సిరియా	106	1.4	1.5
55	రష్యా	2,780	75	2,085
56	యునైటెడ్ కింగ్‌డమ్	566	26	147
57.	అమెరికా	2,367	9.7	231.7
58.	ఉరుగ్వే	31	36	11.16
59.	వెనిజులా	173	1.5	2.6
60	వియత్నాం	605	23	139
61	దక్షిణ యెమెన్	22	8	1.76
62	యుగోస్లేవియా	231	18	41.58
63	జాంబియా	68	1.7	1.16

'చైనా మారణకాండ': పాశ్చాత్య ప్రపంచం స్పందన

బీజింగ్‌లో ప్రజాస్వామ్యం కోసం ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపైన చైనా సైన్యం జరిపిన దారుణ మరణకాండ పట్ల అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలు వెనువెంటనే దిగ్భ్రాంతిని, నిరసనను వ్యక్తం చేశాయి ఈ సంఘటన ఇటీవల సంవత్సరాలలో పాశ్చాత్య దేశాలు చైనాపట్ల చూపిన సుహృద్భావానికి తీవ్ర విఘాతం కల్పించింది పాశ్చాత్య ప్రపంచంతో సుమారు రెండు దశాబ్దాలుగా మెరుగుపడుతూవున్న చైనా ఆర్థిక, రాజకీయ సంబంధాలను ఇది పోని కలిగించింది

వందలాది మందిని ఎహాశా వేలాది మందిని బలిగొన్న చైనీస్ సైనిక చర్యను నిరసిస్తూ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ ప్రకటనలు చేశాయి. జపాన్‌తో సహా ఆసియాలోని చైనా పొరుగు దేశాలు ఈ సంఘటనకు చాలా విదానంగా ప్రతిస్పందించాయి హాంగ్‌కాంగ్, మకావో, తైపే, పారిస్, లండన్, ఓస్లో, వాంకోవర్, ఇంకా అమెరికాలోని పెక్కు నగరాలలో చైనీస్ విద్యార్థులు, ఇతరులు చైనాలో జరిగిన సైనిక చర్యను నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు.

వాషింగ్టన్‌లోని చైనా రాయబారి కార్యాలయం ఎదుట 3,000 మంది, న్యూయార్కులో చైనీస్ కాన్సులేట్ నుంచి ఐక్యరాజ్యసమితి వరకు 6,000 మంది, షికాగోలో మరో 6,000 మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు

ప్రజాస్వామ్యం కోసం ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులపైన చైనా గైకొన్న సైనిక చర్యకు ప్రతిస్పందనగా అమెరికా, బ్రిటన్ చైనాకి సైనిక పరికరాల విక్రయాలను నిలిపి వేశాయి అయితే సోవియట్ యూనియన్ మాత్రం చైనా సైనిక చర్యను నిరసించే వారితో గొంతు కలపడానికి బదులు చైనాపైన 'వెలుపలి నుంచి ఒత్తిడి తేవడానికి జరుగుతున్న ప్రయత్నాలను' విమర్శించింది చైనాలోని సైనిక చర్య కేవలం చైనా అంతరంగిక విషయమని సోవియట్ యూనియన్ పేర్కొంది చైనాతో 30 ఏళ్ళుగా దెబ్బతిని వున్న సంబంధాలను సోవియట్ యూనియన్ ఇటీవలనే పునరుద్ధరించుకుంది అందువల్ల మళ్లీ ఇంతలోనే చైనీస్ ప్రభుత్వానికి కష్టం కలిగించకూడదని సోవియట్ నాయకత్వం భావించినట్టు ఈ వైఖరి విశదం చేసింది ఇక వియత్నాంలో కమ్యూనిస్టు పార్టీ దారుణ మారణకాండపైన ఎటువంటి సంపాదక వ్యాఖ్య చేయలేదు కాగా, "దౌర్జన్యకారులు చైనా సైనికులపైన దాడి చేసి వారి ఆయుధాలను లాక్కోవడంతో సైన్యం చర్య తీసుకోక తప్పలేదు" అని వియత్నాం ప్రభుత్వం రేడియో ప్రకటించింది

ఇలావుండగా చైనాలో ఏర్పడిన రాజకీయ అశాంతి కారణంగా అక్కడ కనీసం కొంతకాలం పాటైనా ఆసియా, పశ్చిమ దేశాల పెట్టుబడులు తగ్గిపోతాయని బ్యాంకాక్‌లోని దౌత్యనేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు చైనాకు అతిపెద్ద 'సహాయ దాత'గాను, ఒక ప్రధాన వాణిజ్య భాగస్వామిగాను వున్న జపాన్ ఇప్పుడు చైనాపైన దౌత్యపరమైన ఒత్తిడిని అధికం చేసింది టోక్యోలో అధికారులు చైనా రాయబారిని జపాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయానికి పిలిపించి చైనాలో విద్యార్థులపై జరిగిన సైనిక చర్య పట్ల జపాన్ నిరసనను తెలియజేసి ఆ సంఘటనలు "అతి విచారకరమైనవ"ని తాము భావిస్తున్నట్లు స్పష్టం చేశారు చైనాలోని క్షతగాత్రులకు తాము వైద్య సహాయం అందజేస్తామని, చైనాలో తాము తలపెట్టిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను, సాంస్కృతిక పథకాలను నిలిపి వేస్తున్నామని జాపనీస్ అధికారులు తెలిపారు

ఫ్రాన్స్ కూడా చైనాపైన దౌత్యపరంగా ఒత్తిడిని తీసుకు వచ్చింది చైనాతో అధికారిక సంబంధాలను నిలిపివేస్తున్నట్లు ఫ్రాన్స్ ప్రకటించింది. చైనా ప్రధాని లీ పెంగ్ త్వరలో పారిస్‌లో జరుపవలసివున్న పర్యటనను కూడా ఫ్రాన్స్ రద్దు చేసింది ఇక బ్రిటిష్ ప్రభుత్వం చైనాకు ఆయుధాల విక్రయాలను నిలిపివేయడంతో పాటు చైనాతో జరుగవలసివున్న పెక్కు మార్పిడులను నాయిదా వేసుకుంది. ప్రిన్స్ ఆఫ్ వేల్స్ సతీసమేతంగా వచ్చే నవంబరులో బీజింగ్‌లో జరుపవలసి వున్న పర్యటన గురించి ప్రస్తుత పరిస్థితులలో 'ఆలోచించడం కూడా కుదరదని' బ్రిటిష్ విదేశాంగశాఖ పేర్కొంది. పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ కోల్ చైనాలో సంఘటనలపై ప్రతిస్పందిస్తూ గొంతు విప్పిన స్వేచ్ఛా కాంక్షను ఎంతోకాలం ట్యాంకుల క్రింద నలగదొక్కలేరని అన్నారు. డచ్ ప్రభుత్వం కూడా సైనిక చర్య పట్ల చైనా రాయబారికి నెదర్లాండ్స్ తీవ్ర నిరసనను తెలియ జేసింది. 12 దేశాల యూరప్ ఆర్థిక సమాజం చైనా ప్రభుత్వ చర్యను ఖండించింది రోమ్‌లోని ఇటాలీ కమ్యూనిస్టు పార్టీ అధినేత చైనాలో జరిగిన దారుణ హత్యాకాండ పట్ల కఠిన వైఖరిని అవలంబించవలసిందిగా సోవియట్ యూనియన్‌ని కోరారు. పాశ్చాత్య ప్రపంచంలో అతి పెద్ద కమ్యూనిస్టు పార్టీ ఇటలీలోనే వుంది. సింగపూర్‌లో అక్కడి ప్రజలు 'బ్యాంక్ ఆఫ్ చైనా'లోని తమ నిధులను వెనక్కి తీసుకోవడానికి పెద్ద పెద్ద వరుసలలో నిలబడ్డారు.

ఇలావుండగా చైనాలో జరిగిన హింసాకాండపై క్రెమ్లిన్ వెలువడ విలేఖరులతో వ్యాఖ్యానిస్తూ సోవియట్ నాయకుడు గోర్బచెవ్ "సవాజంగానే మేం దీనిపట్ల ఆందోళన చెందుతున్నాం పరిణామాలు ఎలా రూపొందుతాయనేది మేం గమనిస్తున్నాం" అని పేర్కొన్నారు. బీజింగ్‌కి సైనిక పరికరాల విక్రయాన్ని నిలిపివేస్తూ అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ తీసుకున్న చర్య గురించి అడిగినప్పుడు గోర్బచెవ్ "బుష్‌ని తన విషయాలు తను మాట్లాడుకోనివ్వండి అమెరికా ఏం చెయ్యాలనేది మనం చెప్పవలసిన అవసరం కలదని నేననుకోను" అన్నారు

జనఘోష

ఎమ్సెస్సీ గందరగోళం!

ఇప్పటికే ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు జరిపిన పరీక్షలు లోపభూయిష్టమై తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి అభ్యర్థులకు హాల్ టిక్కట్లు పంపడం దగ్గర్నుంచి పరీక్ష కేంద్రాలకు పోస్టింగ్‌లు వేసే ఘట్టం వరకూ అధికారులు దుష్టంగా వ్యవహరించారు హాల్ టికెట్లు సమయం తెలుపక పోవడంతో అనేకమంది ఇబ్బందులపాలయారు. ఆలస్యంగా పరీక్షా కేంద్రం చేరిన కొందరు చీఫ్ సూపరింటెండెంట్ అనుమతితో లోపలికి వెళ్లవలసి వచ్చింది కొందరు నిరుత్సాహంతో వెనుదిరిగి వెళ్లిపోయిన సంఘటనలున్నాయి కొందరికి హాల్ టికెట్లు అందనే లేదు. అందిన కొందరికి పరీక్ష కేంద్రం వారికి ఆ అభ్యర్థులను కేటాయిస్తూ ఉత్తర్వులు లేకపోవడంతో పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు

కొన్నిచోట్ల పేపరు లీక్ అయినట్లు తెలుస్తోంది కొన్నిచోట్ల పేపరు బయటికి వచ్చి జవాబులు పరీక్షా హాల్‌లోకి ప్రవేశించడం మాస్ కాపీయింగ్, అనేకచోట్ల ఇన్విజిలేటర్లే అభ్యర్థులకు సహాయపడటం వంటి అవకతవకలు అవినీతి పరదలై ప్రవహించింది ఎంపికకు పూర్వరంగమే ఇలా వుంటే మరి ఉత్తర రంగం ఇంకెంత అవినీతి పంకిలమో అనుమానాలు, భయాలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి

పోటీ పరీక్షల నిర్వహణలో కొన్ని మౌలిక మార్పులు తెచ్చి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ వ్యవస్థను పటిష్ట పరచడం తక్షణావసరం మొన్నటి పరీక్షలను రద్దు చేసి మరల నిర్వహించడం తక్షణావసరం

-రవిలెట్టి వే.శ్వరరావు, నిజాంపేట, మచిలీపట్నం.

బాలలకింత బెడదా

విద్యాశాఖవారు ఈ సంవత్సరం (1989) నుండి సెవెన్త్ పేలయినవారికి పరీక్ష నిర్వహిస్తున్నారు చాలా సంతోషం కాని వారు అన్ని సబ్జక్టులు తిరిగి రాయాల్సిందిగా ప్రకటించారు ఒకటి, రెండు సబ్జక్టులుతప్పినా అన్నీ రాయాలంటే వారి తల్లిదండ్రులు - ముఖ్యంగా మధ్యతరగతి బిడ్డల చదువులు ఏడవ తరగతికే చాలించి ఏదో ఒక వ్యవసాయ కూలి, నారి పంపడానికి సిద్ధమవుతున్నారు కేవలం ప్రభుత్వ పాఠశాలలో చాలావరకు విద్యార్థులు ఫేలవుతున్నారు కనుక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఫేలవ్వడానికి ముఖ్య కారణం ఉపాధ్యాయులే కనుక ఈ చిన్న వయసు పిల్లలకు పెద్దశిక్ష వేయక అన్ని సబ్జక్టులు రాసే పద్ధతిని రద్దుచేయగోర్తాను

- రాకూర్ అశోక్ సింగ్, కాజీపేట.

మాట తప్పారు

ముఖ్యమంత్రి 10 వ తరగతి తప్పినవారికి వెంటనే పరీక్షలు పెడ్తారని చెప్పి పెట్టలేదు ఏప్రిల్‌లో పెట్టే పరీక్షలు మార్చిలోనే పెట్టడంచేత విద్యార్థులు ఒక నెల చదువుకునే అవకాశం కోల్పోయినారు 7thకు, ఇంటర్‌కు అనుకోకుండా ఇన్‌స్టెంట్ పెట్టేశారు 10 th వారికి కనీసం 10 గ్రేస్ యివ్వడం న్యాయం

- యం రవి, కైకలూరు

టెన్త్‌పట్ల విపక్ష

మార్చి 10 వ తరగతి పరీక్షల్లో ఎక్కువమంది విద్యార్థులు తప్పిన విషయం తెలిసిందే ఇంటర్, 7 వ తరగతి తప్పిన వారికి 'ఇన్‌స్టెంట్' పరీక్ష పెట్టినా, 10 వ తరగతి తప్పిన వారికి మాత్రం లేదు గ్రేస్ మార్కులూ ఇవ్వలేదు 1984 లో నాదెండ్ల భాస్కరరావు యిచ్చినట్లే ఈ సంవత్సరంకూడా 10 గ్రేస్ మార్కులు ఇవ్వాలని కోరుతున్నారు

- కె శ్రీనివాస్, కైకలూరు

ఇంటర్ మార్కులు ఇదేమిచోద్యం!

నేను మార్చి (1988) సంవత్సరమున ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరము పరీక్షలకు హాజరయ్యాను. రిజల్స్‌లో అన్ని సబ్జెక్ట్స్ మంచి మార్కులతో పాసుఅయినా ఇంగ్లీషు మాత్రం 28 మార్కులే వచ్చినవి తరువాత సెప్టెంబరుకు ఇంగ్లీషు పూర్తి చేసినాను 45 మార్కులు వచ్చినవి

1500 మార్చి ఇంటర్ 2 వ సం పరీక్షలలోకూడా అన్ని సబ్జెక్ట్స్‌లో మంచి మార్క

భారత ప్రభుత్వము

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ & ఇంజనీరింగ్ ట్రయినింగ్ యూనిట్

ఫిషింగ్ హార్బర్, విశాఖపట్నం-1

టెండరు నోటీసు నం. 4-13/88 ST

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ యొక్క ఫిషింగ్ హార్బర్ నందు నిలిపి వుంచిన కార్యాలయానికి చెందిన చేపల పట్టు పడవ ఎం.ఎఫ్.వి. సిన్సియర్-III నందు 1.8.89 నుండి 28.2.1990 వరకుగల కాలంలో మెకానిక్‌లు చేసిన పనులను పరిశీలించి చేయుటకై తయారుదారుల నుండి సీలు చేసిన టెండర్లు స్వీకరించబడుతున్నవి. మరమ్మత్తులు చేసిన తన్ను ఒకటికి రేటు తెలుపవలెను. అందులో మీ అవగాహన నుండి ఎం ఎఫ్ వి. సిన్సియర్-III పడవలో చేపలు వుంచే స్థలంనకు ఎగువమరి/వానా/ఎగువమరి దార్శీలు కూడా చేరివుంటారి.

నియమ నిబంధనలు :

1) పక్షం రోజులకు 20 టన్నుల వంతున నెలకు సుమారు 40 టన్నులు కావలసి వుంటుంది.
2) మా క్రాఫ్ట్ మాంత్రమైన ధరపాస్తు అందిన తర్వాత రెండు లోజులలోగా పడవకు మరమ్మత్తులు చేసిన బిల్లు పరిశీలించి చేయవలెను.
3) మరమ్మత్తులు చేసిన బిల్లు ఇన్‌స్యులేటెడ్ వ్యానులో రవాణా చేయవలసి వుంటుంది.
4) మీ ప్లాంట్లుయొక్క స్థాపిత సామర్థ్యం రోజుకు 20టన్నులకు తగ్గకూడదు
5) మీ డాక్యుమెంట్ ఆమోదించిన తేదినుండి ఒక సంవత్సరం కాలంలో కోట్ చేసిన రేట్లు అమలులో వుంటాయి.
6) కాంట్రాక్టును సక్రమంగా నిర్వహించేందుకై సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రూ. 5000/- లను (అయిదు వేల రూపాయలు మాత్రం) అసిస్టెంట్ ఇన్‌చార్జి, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ & ఇంజనీరింగ్ ట్రయినింగ్ యూనిట్, ఫిషింగ్ హార్బర్, విశాఖపట్నం పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం వద్ద చెల్లించి డిపాజిట్-ఎడ్వాన్స్ రిసీట్‌ను ఎం టెండరుతో పాటు పంపవలెను

టెండర్లు అసిస్టెంట్ ఇన్‌చార్జి, సిఐఎఫ్ఎన్‌టి యూనిట్, పోస్టు బాక్స్ నం 191, ఫిషింగ్ హార్బర్, విశాఖపట్నం-530001చే 20.7.89 నాడు మ. 3గంటల వరకు అందుకోబడి, అదేరోజు 3-30గంటలకు హాజరు కలిగివుండదగిన వారి సమక్షంలో తెరవబడును. davp539 (97)89

భూసేకరణ ప్రకటన

Approved in G.O R T No 344, I & CAD, dt. 31-3-89
Collr CHITTOOR Roc D8/17064/87

కా.న.నె./88 తేది: 1988

1923వ సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 68/1984చే సవరించబడిన 1894వ సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4(1) క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

చిత్తూరు జిల్లా, కార్వేటినగరము రెవిన్యూ మండలము, మాకమాంబ-విలాసం గ్రామములో యున్న క్రింది షెడ్యూలు దాఖలా భూమిని కృష్ణాపురం రిజర్వాయరు ఆయకట్టు ఎడమ కాలువను 3/0 కి.మీ. నుండి 7/0 కి.మీ. వరకు తీయుటలో ప్రజోపయోగము నిమిత్తం అవసరమైయున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించుచున్నందున 1923వ సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 68/1984లచే సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు 1వ చట్టములో 4(1)వ సెక్షను యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు యిందుమూలంగా కార్వేటినగరం మండలం రెవిన్యూ అధికారిని, వారి సిబ్బందిని, పని వారిని చట్టములోని సెక్షను 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

ఆ చట్టములోని 17వ విభాగపు (4)వ ఉప విభాగము క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకొనవలసిన అవసరంవున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టములోని 5ఎ- విభాగము నిబంధన ఈ విషయములో వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశించుచున్నారు

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు గ్రామము: మాకమాంబవిలాసం(71 అన్నూరుగ్రూపు)
మండలము: కార్వేటినగరము

సర్వే నెం. 1	భూమియొక్క వివరణ 2	సాగుదారుడు లేకభూమియొక్క యజమానిపేరు పట్టాదారు 3ఎ	సాగుదారు 3బి	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ సెం. 4	సాగు/ బీడు 5
3-14 (భాగం)	పర్కాలు పుంజ	1 ఎం.వీరరాఘవులు 2.పాలయ్య	ఎం.రామస్వామి	0-07	సాగు భూమి
4-2 (భాగం)	,,	ఎం.పిచ్చయ్య	ఎం పిచ్చయ్య	0-22	,,
4-3 (భాగము)	,,	సి.లక్ష్మయ్య	సి.లక్ష్మయ్య	0-01	,,
4-4 (భాగము)	,,	సి మునెయ్య	సి.మునెయ్య	0-25	,,
4-9 (భాగము)	,,	సి.గుండయ్య	సి.పండయ్య	0-04	,,
4-10 (భాగము)		సి.గుండయ్య	1 సి.గుండయ్య 2 సి ఎర్రక్క	0-10	,,
4-11 (భాగము)	,,	ఎన్ శ్యామలాదేవి	ఎన్.శ్యామలాదేవి	0-12	,,
4-14 (భాగము)	,,	సి పండయ్య	సి పండయ్య	0-05	,,
4-15 (భాగము)	,,	1.వి.వెంకటేశుశెట్టి 2 వి మునెమ్మ 3.సి.మునస్వామి	1.ఎన్.వెంకటస్వామి 2 ఎన్ పద్మెమ్మ 3 బి చిన్నయ్య	0-30	,, (పెంకాయ చెట్లు 2)
5-10బి (భాగము)	,,	1.ఎన్ ఎర్రమందిడి (పవుతి)	1.ఎన్ మునస్వామి మందడి 2 ఎన్ సుబ్బమందడి 3 ఎన్ చిన్నస్వామి మందడి	0-14	సాగు భూమి
6-1 (భాగము)	,,	1.డి.దశరథరెడ్డి 2.డి వెంకటరత్నం రెడ్డి 3 డి దొరకణ్ణరెడ్డి	1 డి.దశరథరెడ్డి 2 డి వెంకటరత్నం రెడ్డి 3.డి.దొరకణ్ణరెడ్డి	0-67	,, (పెంకాయ చెట్లు)
6-2 (భాగము)	,,	జి వెంకటస్వామి మందడి (పవుతి)	1 కె మునస్వామి మందడి 2 కె మెర్రమణ్యం మందడి	0-47	సాగు భూమి
			వెరశి	2-44	

(సం) జి.సి.మెలాంక్‌తన్
ప్రభుత్వ అదనపు కార్యదర్శి

TSRO No:11-59/Advt-I/CTR/C2/87/dt.8-6-1989.
Ref:Lr No.Collr(Rev), Chittoor, Roc D8/28117/87/dt.5-6-89

Printed and Published for Nageswara Rao Estates Ltd, by *S. Nageswara Rao,* at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003, Editorial Adviser *S. Radhakrishna,* Editor *G.Sreeramamurty,* (Vijayawada), Phones Business 61247 61248, Editorial 75667

రాజీవ్‌కి విమర్శించే హక్కు లేదు

చీరాల, జూన్ 19 (నవవార్త) : బుల్లెట్ ప్రూఫ్‌తో తిరిగే కేంద్ర నాయకులకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రతినిధులకు రక్షణ లేదని విమర్శించటం తగదని బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ చిమటా సాంబు ఆక్షేపించారు.

ప్రకాశం జిల్లాలోని కడవకుదురులో కొత్తగా నిర్మించిన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని మాజీ వైద్య శాఖామంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. చిన్నగంజాం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. పంజాబ్‌లో తీవ్రవాదుల అగడాలను అదుపు చేయలేని ప్రధానికి రాజధాని రైల్వేస్టేషన్‌లో తీవ్రవాదుల దుశ్చర్యలను అరికట్టడంలో విఫలమైన ప్రధానికి ముఖ్యమంత్రిని విమర్శించే హక్కులేదని అన్నారు.

సభలో సర్వశ్రీ ఆరేటి కోటయ్య, ఎం. అంజయ్య, గుత్తా వెంకటసుబ్బయ్య, వర్నూరు, ఇంకొల్లు, జరుగుమల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ పానుగుపాటి కోటేశ్వరరావు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

చీరాల రైల్వేస్టేషన్‌లో విశ్రాంతి గదులు

చీరాల, జూన్ 19 (నవవార్త) : చీరాల రైల్వేస్టేషన్‌లో రు. 2.35 లక్షల వ్యయంతో నిర్మించిన విశ్రాంతి గదులను బాపట్ల పార్లమెంట్ సభ్యుడు శ్రీ చిమటా సాంబు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సాంబు ప్రయాణీకుల విజ్ఞప్తి మేరకు చార్మినార్, కేరళ ఎక్స్‌ప్రెస్‌లకు చీరాలలో హాల్టు ఇవ్వాలని, ఆర్. ఎం. ఎస్. సార్టింగ్ ఆఫీసును రైల్వేస్టేషన్‌కు మార్చాలని కోరారు.

రైలు క్రాసింగ్ గేట్ల వద్ద వాహనాల రద్దీ ఎక్కువైనందున ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికై అంచనాలు తయారౌతున్నాయని, స్థల నిర్ధారణ జరగవలసి వున్నదని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అసిస్టెంట్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవిరావు, ఇంజనీరు శ్రీ సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

ఉపాధ్యక్ష పదవిపై విషయ సేకరణ

తిరుపతి,జూన్ 19 :(నవవార్త) : తిరుపతి పురపాలక సంఘ కౌన్సిల్ ఉపాధ్యక్ష పదవికి రెండు వర్గాల మధ్య వాదోపవాదాలు జరిగిన విషయం అందరికీ విదితమే. ఒక వర్గానికి కౌన్సిల్ చైర్మన్ శ్రీ మునిరత్నం, రెండో వర్గానికి శ్రీ ప్రసన్నకుమార్ నాయకత్వం వహిస్తున్నారు. ఇరువర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల నుండి మూడురోజుల్లో ఒక్కొక్కరి వద్ద విషయసేకరణ చేసి సంతకాలు తీసుకున్న తర్వాత మంగళవారం పి.సి.సి.కి అందజేయటం జరుగుతుంది. వర్యవేక్షకురాలిగా శాసనసభ్యురాలు శ్రీమతి కుతూహలమ్మను నియమించడం జరిగిందని తెలిసింది.

కవిటంవద్ద ట్రాక్టర్ ప్రమాదంపై దర్యాప్తు

డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే జరిగిందా?

నర్సాపురం. జూన్ 19 (నవవార్త) : గత నెల 26న కవిటం వద్ద జరిగిన ట్రాక్టరు ప్రమాద దుర్ఘటనపై నర్సాపురం సబ్-కలెక్టర్ శ్రీ షమీర్ శర్మ ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హోదాలో స్థానిక సబ్-కలెక్టరు కార్యాలయంలో మెజిస్టీరియల్ దర్యాప్తు జరిపారు. విచారణలో తొలుత ట్రాక్టరు యజమాని శ్రీ దండ నాగరాజు సాక్ష్యమిస్తూ, తనకు ట్రాక్టరు ఉన్నదని, తనకి డ్రైవింగ్ రాదని, ట్రాక్టరు నడపడానికి చిన్న అబ్బాయి అనే అతనిని డ్రైవర్‌గా పెట్టుకున్నట్లు చెప్పాడు. మే 25న గ్రామ సర్పంచ్ పనిమీద ట్రాక్టరు వెళ్ళిందని, ఆ రోజు సాయంత్రం డ్రైవరు ట్రాక్టరును ఇంటివద్ద వదిలి వెళ్లాడని శ్రీ రాజు తెలిపారు. తన కుమారుడైన నాగరాజుకు డ్రైవింగ్ లైసెన్సు కలదని చెప్పారు. 25న తన కుమారుడు వేరే వూరు వెళ్లాడని, ఆ మర్నాడు అంటే 26న తేదీన ట్రాక్టరు ప్రమాదం జరిగినట్లు తెలిసిందని ప్రమాద సమయంలో ట్రాక్టరును ఎవరు నడిపారో/తనకు తెలియదని ఆయన చెప్పారు. ప్రమాద సమయంలో ట్రాక్టరు నడిపినట్లు చెప్పబడుతున్న దండి నాగరాజు సాక్ష్యమిస్తూ ప్రమాద సమయంలో తాను అసలు ట్రాక్టరు నడుపలేదని, ఆ సమయంలో తాను భీమవరంలో ఉన్నానని 26 సాయంత్రం తనకు ట్రాక్టరు ప్రమాదం జరిగినట్లుగా కబురు వచ్చిందని చెప్పాడు. అయితే తాను వెంటనే ప్రమాద స్థలానికి వెళ్లలేదని, భార్యా పిల్లలను చూడటానికై పత్తేపురం వెళ్లానని, పోలీసులు తనకోసం వెదుకుతున్నట్లు తెలిసి 28న లక్ష్మణేశ్వరంవచ్చి గ్రామ సర్పంచ్‌ను తీసుకొని పాలకొల్లు పోలీసు స్టేషనుకు వెళ్లినట్లు నాగరాజు చెప్పాడు. దానిపై ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ప్రశ్నిస్తూ ప్రమాద సమయంలో ట్రాక్టరును నువ్వే డ్రైవ్ చేస్తున్నట్లుగాను, వేగంగా ట్రాక్టరును నడపవద్దని హెచ్చరించినట్లు ప్రమాదం జరిగిన తర్వాత ట్రాక్టరులోని ప్రయాణీకులు, జిల్లా సూపరింటెండెంట్ సబ్-కలెక్టర్ల ఎదురుగా సాక్ష్యం యిచ్చారు. నువ్వు అబద్ధాలు చెప్పడానికి ప్రయత్నిస్తే శిక్ష మరింత కఠినంగా వుంటుందని, నిజం చెప్పమని హెచ్చరించారు. దాంతో నాగరాజు భయంతో వణకడం మొదలు పెట్టాడు.. వళ్లంతా చెమటలు పట్టాయి. ఈ సమయంలో మేజిస్ట్రేట్ అతనిని కొంతసేపు విశ్రాంతి తీసుకోమని చెప్పారు. నాగరాజు కొద్దిసేపటికి తేరుకొని ప్రమాద సమయంలో ట్రాక్టరును తానే డ్రైవ్ చేశానని ఒప్పుకున్నాడు. ట్రాక్టరు కవిటం వంతెన వద్దకు వచ్చేసరికి ఎదురుగా క్వారీ లారీ వచ్చిందని, లారీ లైట్లు 'డిప్' చేయకపోవడంతో ఆ కాంతి తీవ్రతకు ట్రాక్టరు ఎదురుగా చెట్టును ఢీకొనగలదనే భయంతో కాలువ వైపుకు కోశానని, ట్రాక్టరు కాలువలోకి పడిపోయి ప్రమాదం జరిగిందని చెప్పాడు. ప్రమాద సమయంలో తాను తాగలేదని, అసలు తమకు తాగుడు అలవాటు లేదని తెలిపాడు.

ప్రత్యక్షసాక్షి అయిన లక్ష్మణేశ్వరంకు చెందిన శ్రీమతి పెచ్చేటి పెద్దింట్లు సాక్ష్యమిస్తూ ట్రాక్టరును ఆ రోజు నాగరాజే నడిపాడని చెప్పారు. వివాహానంతరం ట్రాక్టరును అచంట నుండి చాలా వేగంగా నడుపుతూ తీసుకువచ్చాడని, ట్రాక్టరును నెమ్మదిగా నడపమని తామందరం కేకలు పెట్టామని, మార్గేరులో ట్రాక్టరును ఆపి, నాగరాజు బ్రాంది కొట్టులోకి వెళ్లి అరగంట గడిచిన తర్వాత వచ్చి మరల ట్రాక్టరును అదే వేగంతో నడిపాడని ఆమె తెలిపింది. ప్రమాద సమయానికి ఎదురుగా ఏ వాహనాలు రాలేదని ఆమె స్పష్టం చేసింది. పోడూరుకు చెందిన చెల్లబోయిన నాగసత్యనారాయణ సాక్ష్యమిస్తూ ట్రాక్టరును నాగరాజు చాలా వేగంగా నడిపినట్లు కవిటం చేరకముందే ట్రాక్టరు ఒక చెట్టుకు ఢీకొనబోయి తృటిలో తప్పించుకుందని ఆయన చెప్పారు. తాను కవిటంవద్ద దిగిపోతూ ట్రాక్టరును వేగంగా నడుపవద్దని, జాగ్రత్త అని డ్రైవర్‌ని హెచ్చరించినట్లు శ్రీ సత్యనారాయణ తెలిపారు. వాహనాల ఇన్‌స్పెక్టర్ సాక్ష్యమిస్తూ ట్రాక్టర్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వ్యవధి 89 జనవరి 4 తో తీరిపోయిందని చెప్పారు. అచంట ఎస్.ఐ. శ్రీ ఎస్. సుందరరావు తదితర అధికారులు ఈ దర్యాప్తులో పాల్గొన్నారు. దర్యాప్తు నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని సబ్-కలెక్టర్ శ్రీ శర్మ చెప్పారు.

థియేటర్ల దుస్థితికి నిరసనగా మౌనప్రదర్శన

చీరాల,జూన్ 19 (నవవార్త) స్థానిక సినిమా థియేటర్ల దుర్భర స్థితికి నిరసనగా నేతాజీ యువజన సంఘం వారు మౌన ప్రదర్శన నిర్వహించారు థియేటర్లలో మరుగుదొడ్లనుశుభ్రంగా ఉంచాలని, సీట్లు కూర్చునేందుకు యోగ్యంగా ఉండాలని. అసభ్య చిత్రాలను వాల్ పోస్టర్లను ప్రదర్శించవద్దని ప్రాసిన అట్టలను ప్రదర్శకులు పట్టుకున్నారు శ్రీకె ఎస్ రామకృష్ణ శ్రీజి ఎం ప్రసాద్ శ్రీ కె సత్యనారాయణ ప్రదర్శనకు ఆధ్వర్యం వహించారు

వేస్టేజి తొలగింపు కార్యక్రమం

పాల్వంచ, జూన్ 19 (నవవార్త) : ఇక్కడికి సమీపంలోని కిన్నెరసాని ప్రాజెక్టులో క్రింద భాగంలోని వేస్టేజిని తొలగించే కార్యక్రమంను స్పెషల్ ఇనెస్టిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ డి. ఎల్. యం. యం. శర్మ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ శర్మ కిన్నెరసాని ప్రాజెక్టు లాకులు ఎత్తినప్పుడు వీరు స్టోరేజి కాకుండా ఎత్తునుండి వీరు ప్రవహించి డామ్‌కు ప్రమాదం లేకుండా దీనికి కుడిభాగంలోని దట్టమైన రాళ్లను తొలగించి, లోతుగా వున్న ప్రదేశాను పూడ్చటం వల్ల డామ్‌కు ప్రమాదం సంభవించదని, ఇట్టి కార్యక్రమానికి 1 లక్షా 20 వేల రూపాయలు ఖర్చు అవుతాయని ఆయన అన్నారు.

ఈ బృహత్తర కార్యక్రమాన్ని గిరిజన నాయకుడు శ్రీ కుంజా వెంకటేశ్వర్లు ప్రభుత్వంతో చర్చలు జరిపి, పనులు చేపట్టి ప్రాజెక్టుకు ప్రమాదం లేకుండా చేశారని, ఈ సర్‌ప్లస్ కోర్సు అబ్‌స్ట్రక్షన్ రిమూవల్ పనిని 2 నెలల్లో పూర్తిచేయవలసి వుంటుందని ముఖ్య అతిథి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ పి. సి. హెచ్. శాయన్నాచార్యులు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ. టి. డి. ఏ. అడ్మినిస్ట్రేటివ్ అధికారి, శ్రీ సి. హెచ్. సత్యనారాయణ, పాల్వంచ గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ పి. శేషగిరిరావు తదితరులు పాల్గొనగించారు.

7364 మంది పరిషత్ ఓటర్లు

నూజ్లూరుపేట, జూన్ 19 . (నవవార్త): దొరవారిసత్రం మండలంలో మొత్తం 7364 మంది రైతులు కర్షక పరిషత్‌లో ఓటర్లుగా నమోదయ్యారు. మండలంలోని మొత్తం 10 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు దొరవారిసత్రం మండల కర్షక పరిషత్ కార్యనిర్వహణాధికారి శ్రీ వి. లక్ష్మయ్య తెలిపారు.

కోదాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితి

కోదాడ, జూన్ 19 (నవవార్త) : ముగ్గురు డాక్టర్లు, ఆరు పడకల కోదాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిరంతరం పదినుండి పదిహేను మంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నా వారితో కళకళలాడుతుంటుంది. యీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారానికి 25 మందికి తగ్గకుండా నెలకు వంద మంది స్త్రీ, పురుషులకు కుటుంబనియంత్రణ ఆపరేషన్లు జరుపుతామని సిబ్బంది చెప్పారు. ఆపరేషన్ చేయించుకున్నవారు ఆరు రోజులు డాక్టర్ పర్యవేక్షణలో ఉండాలనే నిబంధన వల్ల ఆపరేషన్ చేయించుకున్న వారికి గదులు చాలక ఆపరేషన్ చేసే బిల్డింగ్‌లో ఇనుప మంచాలు వేసి రోగులను ఉంచడం జరుగుతుంది.

1986 నుండి మూడుసార్లు లక్ష్యాలకు మించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించటంలో నల్లగొండ జిల్లా లోనే ప్రథమ స్థానంలో నిలిచిన కోదాడ పి. హెచ్. సి. కేంద్రం వరుసగా ప్రథమ బహుమతులు నందుకొన్నదని ఇన్‌చార్జ్ డాక్టర్ ఎన్. కృష్ణారావు తెలిపారు.

1986-87 లో 2,133, 87-88లో 2,367, 88-89లో 3,069 కు.ని. ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు.

గత మూడు సంవత్సరాల క్రితం డాక్టర్ ఎన్. కృష్ణారావు ఇన్‌ఛార్జ్‌గా నియమించిన తర్వాత ఆనుపత్రి రూపురేఖలే మారిపోయాయని అనుకుంటున్నారు. ఇద్దరు మేల్ డాక్టర్స్ ఒక లేడీ డాక్టర్ పి.హెచ్. సి. కేంద్రంలో ప్రస్తుతం పనిచేస్తున్నారు.

ఆనుపత్రికి ఆపరేషన్ చేయించుకోవటానికి వచ్చిన రోగులు ఎండాకాలం ఎండిపోయి, వానాకాలంలో బావిలో ఊరిన ఉప్పునీళ్లతోనే తమ దాహార్తితో బాటు ఇతర వంటకు కావలసిన అవసరాలు తీర్చుకుంటున్నారని తెలిసింది. ఆపరేషన్ చేయించుకునే పేషెంటు వెంట వచ్చిన వారికి వంటచేసుకునే కనీస సౌకర్యం కూడా లేదు. ఆరుబయట వంటచేసుకోవడం కనిపించింది. కనీసం టీటీ కోసం బోరు వేయించమని విజ్ఞప్తులు చేసినా పట్టించుకునేవారు లేరని సిబ్బంది, రోగులు వాపోయారు.

నెలకు 24 కు.ని. ఆపరేషన్లు చేయాలనే లక్ష్యం ఉండగా వారానికి 20 నుండి 25 వరకు కు. ని. ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎక్కువగా నడిగూడెం, మునగాల, కోదాడ తదితర ప్రాంతాల నుండి వైద్యం చేయించుకోవడానికి పేదవారు వస్తున్నారు.

ఆస్పత్రిలో ఐదు సంవత్సరాల క్రితం స్టాఫ్ నర్స్ పోస్ట్ మంజూరైనప్పటికి నేటివరకు ఎవరు జాయిన్ అవలేదని తెలిసింది. ఇంత సిబ్బంది నర్సింగ్ దృక్పదంగలిగిన డాక్టర్లు ఉండి కూడా పనతులు లేక ఇబ్బంది పడవలసి రావడం విచారకరం.

కోదాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే జనాభా అవసరాల కనుగుణంగా 30 పడకల ఆసుపత్రిగా మార్చాలనీ, మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలనీ, రోగుల వెంట వచ్చే సహాయకులకు వంటచేసుకోవడానికి వంట గదులు నిర్మించాలనీ, హాస్పిటల్ జాతీయ రహదారిపై ఉన్నందున ప్రమాదాలు జరిగిన వెంటనే తెలియజేయడానికి టెలిఫోన్ సౌకర్యం కల్పించాలనీ ప్రజలు కోరుతున్నారు.

పి.హెచ్.సి. లో ఖాళీగా ఉన్న పోస్టులకు తక్షణం భర్తీచేయాలనీ అన్నారు.

సిబ్బందికి క్వార్టర్స్ నిర్మించాలని చెప్పారు.

జిల్లాలోనే అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్న ఆనుపత్రికి సౌకర్యాలు కల్పించకపోవటం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ఎల్క్ట్రికల్ బోర్డు యూనియన్ కార్యవర్గం

పాల్వంచ, జూన్ 19 (నవవర్త) : స్థానిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎల్క్ట్రికల్ బోర్డు యూనియన్ ఎన్నికలు అడహక్ కమిటి అధ్యక్షులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీవై హరినాథ్ ఆధ్వర్యంలో జరిగాయి కొంత మందిని ఐ యన్ టి యు సి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరి పదవీ కాలం రెండు సంవత్సరాలు వుంటుందని తెలిసింది

ప్రాంతీయ అధ్యక్షుడుగా శ్రీ జి వి భద్రం, ఉపాధ్యక్షులుగా శ్రీ వై వి భాస్కరరావు, సి హెచ్ దేవి ప్రసాద్, శ్రీ యం శంబురెడ్డి, శ్రీ ఎస్ వి హెచ్ ప్రకాశరావు, కార్యదర్శిగా శ్రీ బి పూజానందం, సహకార్యదర్శిగా శ్రీ ఎ వెంకటప్పయ్య, శ్రీ యం డి హుస్సేన్ శ్రీ యం బ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీ ఎస్ కె అబ్దుల్లా, శ్రీ కృష్ణాకర రాజు, పబ్లిసిటి కార్యదర్శులు శ్రీ ఎస్ కె చాంద్, శ్రీ వి సత్యనారాయణ. శ్రీ జి యాదవ రెడ్డి, కార్యాలయ కార్యదర్శులుగా శ్రీ కె సుబ్బారావు, కోశాధికారిగా శ్రీ సి హెచ్ రాజేరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు శ్రీ జి వీరబంధం ప్రకటనలో తెలిపారు

అడ్డంకులు కల్పిస్తున్న కేంద్రం

నెల్లూరు, జూన్ 19: వంశధార ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ కె. వివేకానంద విమర్శించారు.

శ్రీ వివేకానంద విలేకరులతో మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో కన్నా పంజాబ్‌లో ప్రజలు భద్రత లేకుండా వున్నారని" అన్నారు.

తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణంలో బచావత్ నివేదికను అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే కేంద్రం రాష్ట్రానికి, పొరుగు రాష్ట్రాలకు మధ్య అపాంతరాలు, అడ్డంకులు కలుగచేస్తున్నదని ఆయన విమర్శించారు.

ప్రోత్సాహకపథకాలు

పర్చూరు,జూన్ 19 (నవవార్త) : ఆర్‌టిసి సంస్థలో పని చేసే సిబ్బందిలో క్రమశిక్షణ పెరుగు, శుభ్రత, నిస్వార్థ సేవా దృక్పదం పెంపొందించడానికి అనేకప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆర్‌టిసి ప్రాంతీయ మేనేజర్ శ్రీ హనుమంతరావు ప్రకటించారు

అందులో భాగంగా ఈ ఏడాది వివిధ విభాగాలలో తమ సమర్థతను చూపిన ఆర్‌టిసి సిబ్బందికి బహుమతులు ప్రకటించారు

ఈ బహుమతులను రవాణా శాఖ మంత్రి శ్రీ లోట సుబ్బారావు, చైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య, శాసనసభ్యుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు అందజేశారు

పశువులకు గొంతువాపువ్యాధి

పర్చూరు, జూన్ 19 (నవవార్త) : కారంచేడు, పర్చూరు మండలాల్లో గొంతువాపు వ్యాధి సోకి అనేక పశువులు చనిపోయాయి రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

నిరుద్యోగయువతీ,యువకులకు

నెలకు 750రూ.లవరకూ సంపాదించటానికి అవకాశం!

మీకు ఎదుటివారిని ఒప్పించగల చొరవ, ఫలితాలురాబట్టగల దీక్ష, పట్టుదలగా ఇచ్చిన పనిని సమర్థవంతంగా వెరవేర్చగలిగే ఆత్మవిశ్వాసం, విరివిగా ప్రయాణించుటలో ఆసక్తి, పని చేయుటలో మరుకుదనం, ఉత్సాహం వుంటే, "ఆంధ్రపత్రిక" ప్రచురణలకు "ప్రమోటర్"గా పనిచేయుటకు మీరు అర్హులే!

కనీస విద్యార్హతగా ఇంటర్మీడియెట్ పూర్తి చేసినవారు, పూర్తి వివరములతో ఈ దిగువ అడ్రసుకు 24-6-89 తేదీన, సాయంత్రం 5 గంటలకు స్వయంగా హాజరుకాగలరు.

విఫణి న్యూస్‌పేపర్ మార్కెటింగ్, ప్రై.లిమిటెడ్
14-9-16, తిరుమలరావు స్ట్రీట్,
హనుమాన్‌పేట, విజయవాడ-520 003.

భారత ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్)వారి కార్యాలయం,
సివిల్ కన్‌స్ట్రక్షన్ విభాగం, ఆకాశవాణి, మద్రాస్-18.

No. C C.W.(S) 37 (118-TVT)88-89/Ac/15-6-89

టెండరు నోటీసు గడువు పెంపు.

పనిపేరు: తిరుపతి, తిరుమల హిల్సుపైన 150 మీటర్ల ఎత్తు స్టీల్ టి.వి. టవర్ నిర్మాణము (సూపర్ స్ట్రక్చర్ మాత్రం).

భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్), సివిల్ కన్‌స్ట్రక్షన్ విభాగం, ఆల్ ఇండియా రేడియో& టెలివిజన్, ఎన్.ఐ. ఇ.టి. కాలేజి కాంపస్, 310, మౌంట్‌రోడ్, మద్రాసు-18 వారిచే, పై పనికి టెండర్లు తెరచు గడువు తేదీ 15-6-1989 నుండి 7-7-1989కి పొడిగించబడినది. దరిమిలా టెండరు పారం అమ్మకం 5-7-1989 వరకు పొడిగించబడినది. ఇతర షరతులు, నిబంధనలు DAVP, న్యూఢిల్లీ వార్లు జారీ చేసిన 690 (70) 89 ప్రకటనలో పేర్కొన్న అంశాలలో ఎట్టి మార్పులేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్),
భారత రాష్ట్రపతి తరపున.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

లేఖ నం. 303/89/ ఇ 3 తేది 14-6-89
మండల అ

నేనిక భారత రచయితగా ఉండబోను

లండన్, జూన్ 19: "నన్ను నేను ఇక భారత రచయితగా పరిగణించదలచుకోలేదు" అని శాటానిక్ వెర్సెస్ రచయిత శ్రీ సాల్మన్ రష్దీ చెప్పారు.

శ్రీ రష్దీ రహస్యంగా దాగుకున్న ప్రదేశం నుండి ఇచ్చిన మొట్టమొదటి ఇంటర్వ్యూను లండన్ 'ది మెయిల్ ఆన్ సండే'లో ప్రచురించారు. శ్రీ రష్దీని చంపాలని ఇరాన్ నాయకుడు న్యాయ్రీయ తీర్పుతల్లా ఖుమేనీ ఆదేశాలు జారీ చేయడంతో, ఫిబ్రవరి నెల నుండి ఆయన గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య రహస్యంగా దాక్కున్నారు.

ఇరాన్ విప్లవం ఒక దుష్టశక్తి అని శ్రీ రష్దీ తన ఇంటర్వ్యూలో వర్ణించారు. శాటానిక్ వెర్సెస్‌లో అంతర్లీనంగా ప్రస్తావించిన ఆయతుల్లా వంటి పాత్ర గురించి ప్రశ్నించగా, శక్తివంతమైన విశ్వాసాలు మత వ్యతిరేకంగా ఎలా మారాయో వివరించినట్లు శ్రీ రష్దీ పేర్కొన్నారు.

మానవులు తయారు చేసుకున్న సూత్రాలు దుష్టశక్తిగా ఎలా మారాయో తాను వివరించానని ఆయన తెలిపారు. ఖుమేనీ విప్లవం గురించి తాను ఈ విధంగానే భావిస్తున్నట్లు శ్రీ రష్దీ అన్నారు.

ఇరాన్ విప్లవం మొదట బాగానే ప్రారంభమయిందని, పోను, పోను అది తన వాళ్ళనే మింగివేసిందని ఆయన వ్యాఖ్యానించారు. యూనియన్లను, మత విశ్వాసకులను తిన్నదని శ్రీ రష్దీ అన్నారు. అయితే మంచి, చెడులను గురించి పుస్తకంలో వివరించడం కొన్ని సార్లు కష్టమైన పనేనని శ్రీ రష్దీ పేర్కొన్నారు.

మీకు వచ్చిన చావుబెదిరింపు వార్తలను 'అతి'గా ఉన్నట్లు భావించారా అని రష్దీని ఇంటర్వ్యూకు ముందు ప్రశ్నించినట్లు మెయిల్ తెలిపింది. అందుకు ఆయన జవాబిస్తుండగా, ఒక కారుపేన్‌మెంట్‌కు గుద్దుకుని కిటికీని కుదిపివేసింది, దాంతో తాను కింద పడినంతపనయిందని, రష్దీ భయంతో కొయ్యబారిపోయారని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి తెలిపారు.

శాటనిక్ వెర్సెస్‌ను నిషేధానికి భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పిన కారణాలను అర్థం చేసుకున్నారా అని ప్రశ్నించగా ఎక్కడ సెన్సార్‌షిప్ ఉందో అక్కడ వారు తగిన కారణాలే చూపుతారు అని శ్రీ రష్దీ అన్నారు. పశ్చిమ ఐర్లాండులో /అదే చెపుతారు. దక్షిణాఫ్రికాలో అయితే పుస్తకాల నిషేధానికి బోలెడు కారణాలు చూపుతారు అని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశంలో సాంప్రదాయవాదులను బుజ్జగించడానికే తన పుస్తకాన్ని నిషేధించినట్లు ఆయన ఆరోపించారు. అరబ్బు దేశాల్లో నాయకత్వం గురించి ఆశ్చర్యపోనక్కర్లేదు. కాని వస్తే ఈ దృక్పథం నిజానికి విచారించదగినదని శ్రీ రష్దీ పేర్కొన్నారు.

"దిలాస్ట్ టెంప్టేషన్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ చిత్రాన్ని ఏ క్రిస్టియన్ దేశం నిషేధించలేదు కాని ఇండియాలో నిషేధించారు" శ్రీ రష్దీ అన్నారు.

ఇదంతా ఇలా ఉండగా తాననలు లండన్ వార్తాపత్రికకు ఇంటర్వ్యూ ఇవ్వలేదని శ్రీ రష్దీ అన్నారు.

"ఇరంతా అబద్ధం, ఇటువంటి పరిస్థితుల్లో బాధ్యతా రహితంగా పత్రిక ప్రవర్తించింది" అని శ్రీ రష్దీ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పైగా ఈ ఇంటర్వ్యూ తనకు చావు బెదిరింపు రాకముందు ఇచ్చినదని ఆయన పేర్కొన్నారు. ఇది అవాస్తవిక విషయమని పత్రిక ఒప్పుకోవాలని ఆయన అన్నారు. ఈ విషయమై తాను న్యాయనలహా తీసుకుంటానని శ్రీ రష్దీ అన్నారు. అయితే రష్దీ ప్రకటన గురించి వ్యాఖ్యానించడానికి "ది మెయిల్ ఆన్ సండే" దొరకలేదు.

గాలికికూలిన అడయార్ మహావృక్షం

మద్రాస్, జూన్ 19: 'అడయార్ మర్రిచెట్టు'గా ప్రపంచప్రఖ్యాతిగాంచిన 300సంవత్సరాలనాటి మహా వృక్షం శనివారం వీచిన ప్రచండగాలులకు వేళ్ళతోసహా పెకలింపబడి కూలిపోయింది.

స్థానిక థియోసాఫికల్ సొసైటీలో ఈ మహావృక్షం 40వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో వ్యాపించింది. కలకత్తా బొటానికల్ గార్డెన్స్‌లో ఉన్న వృక్షం తరువాత రెండవ స్థానాన్ని అడయార్ మర్రి ఆక్రమించింది. విదేశాల నుండి ప్రతిరోజు సుమారు 300మంది వస్తారని అంచనా.

వేళ్ళతో పెకలింపబడినప్పటికి దీనిని మరల అదే స్థానంలో పునఃప్రతిష్ఠ చేసేందుకుగల అవకాశాలను వ్యవసాయ, వృక్షశాస్త్ర నిపుణులను సంప్రదిస్తున్నట్లు సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీ సుందర్ నారాయణ్ తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం దాని ఊడల సహాయంతో నిలబడి ఉందని చెప్పారు.

ఈ వృక్షం యొక్క వయస్సు ఖచ్చితంగా చెప్పలేమని ఆయన తెలియజేసారు. థియోసాఫికల్ సొసైటీ వార్షిక సమావేశాలు ఈ మహావృక్షం నీడలోనే జరుగుతూ ఉండేవని చెప్పారు.

ఈ మహావృక్షం వేళ్ళు గత కొంత కాలంగా కుళ్ళిపోయి వుండవచ్చునని, ఫలితంగా గాలి దుమారానికి నిలువలేక పడిపోయిందని భావిస్తున్నారు.

చరిత్రకు సాక్షి

అనేక చారిత్రక ఘటనలకు మహావృక్షం సాక్షిగా వున్నదని థియోసాఫికల్ సొసైటీలో అనేక సంవత్సరాలపాటు పని చేసిన 73 సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి శారద అన్నారు.

"హోమ్‌రూల్" వుద్యమ బీజాలను మహా వృక్షం నీడనే అనిబీసెంట్ నాటారని ఆమె అన్నారు. రవీంద్రనాథ్ ఠాకూర్, గాంధీజీ, రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధి తదితర ప్రముఖులు యీ ప్రదేశాన్ని సందర్శించారు.

కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని యీ మహావృక్షం నీడనే తొలుత తీసుకున్నారని ఆమె గుర్తు చేశారు. 1937లో రాజాజీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన ఈ చెట్టు క్రిందనే శ్రీమతి రుక్మిణీ అరండేల్ విందును ఏర్పాటు చేశారు.

ఈ మహావృక్షం కూలిపోయిన వార్త వ్యాపించటంతో అనేకమంది ఆ ప్రాంతాన్ని సందర్శించేందుకు పేల సంఖ్యలో రావటం ప్రారంభించారు.

చెట్టు కూలిపోయినప్పుడు చాలా పెద్ద శబ్దం వినిపించింది.

కర్షకపరిషత్ జాబితాలో భారీగా అవకతవకలు!

గుంటూరు, జూన్ 19 (నవవార్త): కర్షకపరిషత్ ఎన్నికల ఓటర్ల జాబితాల్లో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు తెలిసింది. ఎన్నికల అధికారులుగా ఉన్న వ్యవసాయశాఖ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం తన పూర్తి పలుకుబడి ఉపయోగించుకొన్నట్లు తెల్సింది

జిల్లాలో కాంగ్రెస్ పోటీ చేయుదని ముందు ప్రకటించారు. దానితో తెలుగుదేశం నిదానంగా సభ్యత్వ నమోదులో పాల్గొంది. చివరి దశలో అనేక మండలాల్లో స్థానిక రాజకీయాల వలన కాంగ్రెస్ పార్టీ ఓరుగా పాల్గొంది. అంతేగాక కాంగ్రెస్‌కు బలం లేనిచోట్ల తె.దే.లో ఒక వర్గానికి మద్దతుకు ప్రకటించటంతో తె.దే. ఓటర్ల సంఖ్య బేరీజు వేసుకొని ముమ్మరం చేసింది.

సభ్యత్వ నమోదు చివరి రోజు పోలీస్ బందోబస్తు పెట్టాల్సి వచ్చింది 9వ తేదీ నాటికే రెవెన్యూ శాఖ ప్రకటించిన అర్హుల లిస్టుకన్నా సభ్యత్వ నమోదు లిస్టులో వేలాది పేర్లు అదనంగా చేర్చబడ్డాయి. 12వ మండల కేంద్రాల్లో ప్రాథమిక ఓటర్ల జాబితా ప్రకటించారు. 14 వరకు లిస్ట్‌పై అభ్యంతరాలు స్వీకరించి, 16న తుది జాబితా ప్రకటించారు. ఈలోగా అధికారపక్ష పార్టీ వారు తమ బలాబలాలను బేరీజు వేసుకొన్నారు. కొన్ని మండలాల్లో గట్టి పోటీ అని తలచి ఎత్తుకు పై ఎత్తు చేశారు.

ఈ నేపథ్యంలో 12వ తేదీ రాత్రి రాష్ట్ర ప్రభుత్వం మండి జిల్లా కేంద్రానికి టెలెక్స్ మెసేజ్ వచ్చింది. 9వ తేదీ రాత్రికి సభ్యత్వ నమోదు చేసుకోలేనివారిలో ఎవరికైనా స్లిప్‌లు ముందుగా ఇవ్వబడి ఉండే వారికి కూడా సభ్యత్వం ఇవ్వమని ఆదేశాలిచ్చారు. దీనితో కొన్ని మండలాల్లో అధికార పక్షం వారు అధికారులచే స్లిప్‌లు తయారు చేయించి, ఫారాలు తీసుకొని పెద్ద సంఖ్యలో ఓటరులను నమోదు చేయించారని తెలిసింది. దీనికి తార్కాణమే 12న విడుదల చేసిన ప్రాథమిక జాబితాకన్నా, 16న విడుదల చేసిన జాబితాలో ఓటర్లు ఎక్కువగా నుండటమే. సాధారణంగా 12వ తేదీ జాబితాపై అభ్యంతరాలంటే ఓటర్ల సంఖ్య తగ్గుతుంది. అయితే ఈసారి భిన్నంగా జరిగింది. 16న జాబితాపై అభ్యంతరాలు స్వీకరించకుండానే ఏకపక్షంగా 17న నోటిఫికేషన్ జారీ చేసారు. వ్యవసాయాధికారులు లొంగిపోయారు. తాడికొండ నియోజక వర్గంలోని ఒక మండలంలో సుమారు 400మంది అధిక సంఖ్యలో చేరినట్లు తెలిసింది.

అనేక మంది పేర్లు జాబితాలో లేకుండా పోయాయని ఈ అవకతవకలపై కోర్టులకెక్కనున్నట్లు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ దొడ్డా బాలకోటిరెడ్డి తెలిపారు.

ఇంకా పలు మండలాల్లోనివారు ఎన్నికలు నిలుపుదల చేసేందుకై పలు అవకతవకలు ఎత్తి చూపుతూ 'స్టే'లు తెచ్చుకొనేందుకై రాజధానికి బయలుదేరి వెళ్లారు.

21న ప్రధాన మంత్రి విజామాబాద్ సందర్శన

విజామాబాద్, జూన్ 19 పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేసేందుకు రాజ్యాంగాన్ని సవరించిన అనంతరం. జవహర్‌రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిన అనంతరం తొలిసారిగా శ్రీ రాజీవ్ గాంధీ ఈనెల 21న విజామాబాద్‌ను సందర్శించనున్నందున, ఈ పర్యటన చారిత్రత్మాకమైనదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కేశవరావు ఆదివారం విలేకరులకు తెలిపారు.

పంచాయతీ విధానంలో ప్రధాని తలపెట్టిన మార్పులు పరిపాలనను ప్రజల ముంగిటికి తీసుకు వెళ్లేందుకు దోహదం చేయగలవనీ, స్వతంత్ర భారతదేశంలో ఇది ఒక మైలురాయి వంటిదని శ్రీ కేశవరావు పేర్కొన్నారు.

నక్సలైట్లు లొంగిపోయేందుకు గాను ముఖ్యమంత్రి శ్రీ రామారావు 30 రోజులు గడువు యివ్వటాన్ని ఆయన విమర్శించారు. 'బ్రష్టార్జి విశ్వామిత్ర' చిత్రం షూటింగ్‌కు అంతారాయం కలుగకూడదన్న ఉద్దేశ్యంతోనే శ్రీ రామారావు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ఆరోపించారు.

పత్రికా విలేకరుల సమావేశానికి మాజీ మంత్రి శ్రీ పి.వర్సారెడ్డి, ఎ.పి.సి.సి. కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు కూడా హాజరయ్యారు.

తపాలా ఉద్యోగుల ఊరేగింపు

విజయవాడ, జూన్ 19 (నవవార్త) : నగరంలోని పోస్టాఫీసుల్లో తగినంతపని లేదనే నెపంతో నలుగురు పోస్టుమాన్‌లను తొలగించినందుకు నిరసనగా ఎన్.ఎఫ్.పి.ఇ., ఎఫ్.ఎన్.-పి.ఇ.ఓ., బి.ఎం.ఎస్.ల ఆధ్వర్యాన నేడు బకింగ్‌హాం పోస్టాఫీసు దగ్గర నుంచి 150 మంది పోస్టాల్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ఊరేగింపు నిర్వహించారు.

పనిభారం వుండేదంతా పోస్టుమెన్‌లకేనని పనిలేని వారంతా పోస్టుమాస్టర్ జనరల్ ఆఫీసువారికేనని అందువల్ల పి.ఎం.జి. ఆఫీసును ఎత్తివేయాలని వారు డిమాండు చేశారు.

ఈ విధంగా రిట్రెంచ్‌మెంట్లు చేస్తే నగరంలో మొత్తం 18 మంది పోస్టుమాన్‌లు ఉద్యోగాలు కోల్పోగారని వారు తెలియజేశారు.

ఊరేగింపు అరండల్ కాంప్లెక్స్‌లో వున్న పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం వరకూ చేరింది. అక్కడ పోస్టుమాస్టర్ జనరల్ ఊర్లోలేనందువల్ల డివ్యూటీ డైరెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. శ్రీయుతులు సహదేవుడు, వెంకటేశ్వర్లు, ధర్మరాజు, శీతారాంలు నాయకత్వం వహించారు.

20న జర్నలిస్టుల నిరసన దినం

విజయవాడ, జూన్ 19 (నవవార్త) : బచావత్ కమిషన్ చేసిన సిఫార్సుల పెరుగుదల కోసమై నేషనల్-కో-ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 20వ తేదీన జర్నలిస్టులూ, నాన్‌జర్నలిస్టులు నిరసన దినం పాటించాలనీ, నాన్‌జర్నలిస్టులూ, జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి ఆయా ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించాలని కృష్ణాజిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పి.హెచ్.వి. కృష్ణారావు, పి. మురళీబాబులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సాయంత్రం ప్రెస్‌క్లబ్ నుంచి సబ్-కలెక్టర్ ఆఫీసు వరకూ జరిగే ఊరేగింపులో పాల్గొనవలసిందిగా వారు కోరారు.

కోళ్ల పరిశ్రమకు రుణాలు

ఖమ్మం, జూన్ 19 (నవవార్త) : పరిశ్రమ అభివృద్ధికి జాతీయ బ్యాంకులు ఉదారంగా రుణాలిచ్చేందుకు తమ ప్రయత్నిస్తామని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇచ్చారు. జాతీయ గుడ్ల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా 50 గుడ్ల బండ్లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఎన్.ఇ.సి.సి.ఏర్పాడకముందు పౌల్ట్రీ రైతుల ఉత్పత్తులు దళారీల దోపిడీకి గురియయ్యారని, ప్రస్తుతం రైతులు కొంతవరకైనా గిట్టుబాటు ధరలను పొందుతున్నారని ఆయన అన్నారు. పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాంసం కోళ్ల అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసామని, ప్రస్తుత ప్రభుత్వం పాలనలో లక్ష్యాలకు అనుగుణంగా అది పనిచేయడంలేదని ఆయన చెప్పారు. భారతదేశంలో 5 కోట్ల గుడ్లు అవసరముండగా ఉత్పత్తి ఆ స్థాయిలో లేదని, వ్యవసాయరంగం తరువాత మనదేశంలో పెద్ద ఉపాధి సాధనం కోళ్ల పరిశ్రమేనని కేంద్ర మంత్రి అన్నారు.

అన్నిటికంటే తక్కువ పెట్టుబడితో, శ్రమతో కోళ్ల పరిశ్రమ స్థాపించుకొని స్వయం ఉపాధికి మార్గం ఏర్పరచుకోవాలని, చదువుకున్న నిరుద్యోగులకు శ్రీ వెంగళరావు ఉద్బోధించారు.

పౌల్ట్రీ అటు వ్యవసాయ రంగానికి ఇటు పారిశ్రామిక రంగానికి చెందక విశ్వామిత్రుని త్రిశంకు స్వర్గంలో ఉందని, జాతీయ గుడ్ల సమన్వయ సంఘం- ఉపాధ్యక్షుడు శ్రీ వి. సోమరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రదేశం పలు మూలాల విస్తరిస్తూ రోజూ రెండు లక్షల గుడ్లను ఎగుమతి చేస్తున్న కోళ్ల పరిశ్రమకు ఋణాలపై 'నాబర్డ్' ఆంక్షలు విధించడం శోచనీయమని ఆయన అన్నారు.

1982 మే 14న స్థాపించిన ఎన్.ఇ.సి.సి. లో దేశంలోని కోళ్ల పరిశ్రమకు చెందిన వారందరు సభ్యులేనని శ్రీ రాజు చెప్పారు. కోళ్ల పరిశ్రమకు రావలసిన కేంద్ర సబ్సిడీని వెంటనే వచ్చేటట్లు చేసి సంక్షోభంలో ఉన్న ఈ పరిశ్రమను రక్షించాలని తొలుత సభకు అధ్యక్షత వహించిన తిరుమల హెచ్‌రీస్ సంస్థ చైర్మన్ శ్రీ పి. లక్ష్మయ్య కోరారు.

పౌల్ట్రీలను పరిశ్రమలుగా పరిగణించకపోయినా విద్యుత్ చార్జీలు అమేరకు వసూలు చేస్తున్నారని, అమ్మకపు పన్నులో రాయితీలుకల్పించాలని శ్రీ లక్ష్మయ్య కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

అధికారులు కోళ్ల పరిశ్రమకు చెందిన రైతాంగాన్ని వేదిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ శేషయ్య ఆరోపించారు.

గుడ్ల బండ్ల పంపిణీ పథకం విమర్శనీయమైనదని జిల్లా కలెక్టర్ శ్రీ వి. శర్మారావు అభివర్ణించారు. సభలో ఎన్.ఇ.సి.సి. కోశాధికారి శ్రీ జగపతిరావు కూడా ప్రసంగించారు. 50 మంది లబ్ధిదారులకు ఇచ్చిన గుడ్ల బండ్లకు ఆంధ్రా బ్యాంకు, ఎన్.ఇ.సి.సి. ఆర్థిక సహాయం చేశారు.

ప్రజా టెలిఫోన్ ప్రారంభం

అమలాపురం. జూన్19(నవవార్త) : స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్‌లో ప్రజా టెలిఫోన్‌కు వ్యాపారవేత్త శ్రీ కర్రి సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు ఈ ఫోన్ ఏర్పాటువల్ల ప్రయాణికులకు చాలా ఉపయోగపడుతుంది

దినఫలం

20-6-1989 మంగళవారం

గంటల పంచాంగం

శ్రీ శుక్లనామ సం జ్యేష్ఠ మాసం బ. పాడ్యమి.

1989వ సం. జూన్ 20 మంగళవారం. మంగళ. బ. పాడ్యమి: వ. 12-09, పూషా. : తె. 5-15, వర్జ్యం: వ. 2-46 మొదలు 4-22 వరకు.

1989వ సం. జూన్ 21, బుధవారం. బుధ బ. విదియ వ. 11-28, ఉషా. తె. 5-02, వర్జ్యం వ. 1-10 మొదలు 2-45 వరకు.

మేషం : శుభ సమయం. గ్రహానుకూలతయున్నది. విద్యావేత్తల సహాయమున్నది. ఆశించిన విధంగా 'ప్రమోషన్లు' అందవచ్చు.

వృషభం : అదాయ లోపం లేదు. అనుకూల వాతావరణమే. వ్యవహారంలో ఏదో అవామకూలత జరుగనున్నదనుకొన్నారుగదా! ఇక చెంగలేదు. దినమంతా మంచిదని గ్రహించండి.

మిధునం : సుఖశాంతులున్నాయి. అభిమానించేవారున్నారు. వ్యాపారరీత్యా అను కూలసమయంగా గ్రహించాలి. యత్నకార్యసిద్ధి.

కర్కాటకం : అనుకూలమిత్ర సమాగమం, రాజకీయాలందు అనుకూలతగలదు. విద్యావేత్తల సహాయమున్నది, గ్రహించాలి.

సింహం : సభా మర్యాద యున్నది. వాహన సేకరణకు అస్కారమున్నది ఆరోగ్యవృద్ధి. సభారంగ ప్రసిద్ధి దూరప్రాంతాల నుండి బంధు సమాగమం.

కన్య : శుభ సమయం. కల్యాణ విషయాన్ని గూర్చిన చర్చలు, నూతన మిత్ర సమాగమమున్నది. రాజకీయాలు మీకు అనుగుణ్యంగా సాగిపోతాయి.

తుల: వస్తు వాహన సేకరణకు అవకాశమున్నది. దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది. బహుశా అస్తిపాస్తుల వ్యవహారం కావచ్చు.

వృశ్చికం: మిత్ర సహాయమున్నది. సభారంగాన మర్యాదయున్నది. ఎంతో మేలు చేకూరనున్నది. , సుఖశాంతులున్నాయి. ఆనంద సమయం.

ధనుస్సు: సకల మర్యాదలతో పనులు సానుకూలమవుతాయి. శుభ సమయం. అదాయ లోపం లేదు. శత్రువర్గమున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలు గ్రహించేది.

మకరం: అవకాశవాదులున్నారు. దగ్గరకు రామన్నారు. శుభ సమయం. దూర భారాల నుండి బంధుమిత్రులు రానున్నారు. సభా మర్యాదయున్నది.

కుంభం: నూతన మిత్ర సమాగమం రాజకీయాలందు ఏదో మేలు చేకూరనున్నది. కృషి లోపం లేకపోతే అన్నిరంగాలందు మేలుంటుంది. రాజకీయంలో మీకు కొరతలేదు.

మీనం: అభిమానించేవారున్నారు సుఖశాంతులున్నాయి. వ్యవహార రంగాన మేలున్నది. ఆప్తమిత్రుల సహాయమున్నది. గమనించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

పంచాయతీల్లో ప్రజాభిప్రాయం

పంచాయితీలకు స్వతంత్ర ప్రతిపత్తి

పంచాయతీ రాజ్ వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పంచాయతీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టటం జరిగింది. దీనివలన చిన్న చిన్న గ్రామాలకు ఎంతో అభివృద్ధి కల్పించినట్లైంది. ముఖ్యంగా అన్ని రాష్ట్రాలలో మూడంచెల వ్యవస్థ రూపొందించటం ఎంతో గర్వించదగ్గ విషయం.

ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ మూడు దశాబ్దాలుగా సాధించలేని అభివృద్ధి ఈ బిల్లు ద్వారా అమలుపర్చటం జరిగింది. ఈ బిల్లు వలన ఆర్థికంగా, సామాజికంగా గ్రామాలకు న్యాయం చేకూరినట్లైంది. ఇందులో గుర్తుంచుకొనవలసిన విషయం ఎన్నికలు జరిపించటం. దీనిద్వారా ఎన్నికలు 5 సం.లకు ఒకసారి జరగాలని తీర్మానించటం. పంచాయితీరాజ్ సంస్థలలో పార్లమెంటు, శాసనసభలకు, మండల ప్రజాపరిషత్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలని అందుకు శాసనసభలు మార్గాలను అన్వేషించవచ్చని ఎ.ఐ.సి.సి. (ఐ) తీర్మానించటం జరిగింది. దీనివలన సైవారందరికీ తగిన ప్రాతినిధ్యం కల్పించారు.

పంచాయితీరాజ్ వ్యవస్థ అధికారాల పంపిణీ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన చట్టాన్ని సక్రమమార్గంలో ఉంచేందుకు ఒక ఆర్థిక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. దీనివల్ల అభివృద్ధి విధానాలకు ఆటంకం కలగకుండా చూస్తుంది. పంచాయితీలకు అందే నిధులు అవినీతికి పాల్పడకుండా ఉండేందుకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్స్ సహాయం కోరింది.

రాజ్యాంగంలోని 5, 6 ప్రకరణల ద్వారా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు ప్రత్యేక ప్రతిపత్తి కావాలని సూచించింది. కనుక రాజ్యాంగానికి దోహదపడే అంశాలలో ఇది ఒకటిగా తీసుకోవచ్చు.

రాజ్యాంగంలో పొందుపరచిన రాజ్యాంగ 64వ సవరణ ద్వారా పంచాయితీలను సర్వ స్వతంత్ర పాలనా సంస్థలుగా రూపొందించారు. ముఖ్యంగా ఈ బిల్లు లో స్త్రీలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధంగా ఎంతో మంచి చేశారు

చింతపల్లి రమాదేవి,
బి.ఎ. 2వ సంవత్సరం,
పామ్మారు.

గ్రామాలఅభివృద్ధికి దోహదం

కేంద్రప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి కేటాయించే నిధులు రాష్ట్రప్రభుత్వం వివిధ పథకాలకు, తమ పార్టీ అభివృద్ధికై ప్రచార పథకాలకు ఉపయోగించడం వల్లే కేంద్ర ప్రభుత్వం "రోజ్‌గార్" పథకం ప్రవేశపెట్టింది. దీనివల్ల కేంద్రప్రభుత్వం పంపే నిధులు నేరుగా గ్రామాలకే చేరుతాయి. గ్రామాలు పూర్తి అభివృద్ధి చెందుతాయి.

కేంద్రప్రభుత్వం, రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల పార్టీల ప్రమేయంలేకుండా, ప్రాంతీయబేధం లేకుండా అన్నివర్గాల వారికి సరిపోయే నిధులు అందుతాయి. దీనివల్ల ఎన్నో సంవత్సరాలుగా సమస్యలతో సతమతమౌతున్న ప్రజలు తమ సమస్యలు తీరి అన్ని గ్రామాలు అభివృద్ధిలోకి వస్తాయి.

-బి. రాజారెడ్డి,
కప్రా మున్సిపల్ చైర్మన్.

గ్రామీణులకు అన్యాయం నివారించే 'రోజ్‌గార్' పథకం



దేశంలో గ్రామీణాభివృద్ధికి గతంలో 201 పథకాలు వచ్చాయి. కాని అందులో 69 పథకాలకు కేంద్రం పూర్తి నిధులు కల్పిస్తుంది. అయినప్పటికీ గ్రామాలు నేటివరకు పూర్తి అభివృద్ధి చెందకపోవడం విచారకరం. దీనికి కారణం కేవలం పంచాయతీ వ్యవస్థ అన్ని రాష్ట్రాలలో అస్తవ్యస్తంగా వుండటమే. ప్రత్యేకించి పంచాయతీ వ్యవస్థద్వారా అమలు జరుగవలసిన ఈ పథకాలు దళారీల చేతిలోపడి గ్రామీణ ప్రజలకు అన్యాయం జరుగుతున్నదశలో ప్రధాని రాజీవ్‌గాంధీ పట్టిష్టమైన జవహర్‌రోజ్‌గార్ యోజన పథకం ప్రవేశపెట్టి నేరుగా గ్రామాలకు నిధులు కల్పించడం మరింత వికేంద్రీకరణ ప్రజాస్వామ్య పద్ధతిలో జరపడమే అనే దానికి నిదర్శనం.

1952లో ప్రప్రథమంగా వచ్చిన సమగ్ర గ్రామీణ పథకంనుండి ఐ.ఆర్.డి.పి. పథకం వరకు నిధులు ఏదో ఒక రూపంలో దుర్వినియోగం అయినట్లు గతంలో రిజర్వుబ్యాంకు, నాబార్డ్ చేసిన సర్వే, ఎందరో రాజనీతి కోవిదులు ఎన్నోసార్లు స్పష్టం చేశారు. ఈ లోపాలను సరిదిద్దడానికి రాజీవ్‌గాంధీ ఈ పథకం ప్రవేశపెట్టారు.

గ్రామీణ రైతులకు ఎరువులు మేలురకమైన విత్తనాలు గ్రామీణ ప్రజలకు ఆరోగ్యకేంద్రాలు, పశువైద్యకేంద్రాలు, పాఠశాలలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో జిల్లా, మండల పరిషత్‌లు తమ హోదా, రాజకీయ పలుకుబడులను పెంచుకోవడానికి ఉపయోగించుకున్నారు. కాని గ్రామీణాభివృద్ధికి ఆశించిన రీతిలో కృషి జరగకపోవడంతో ప్రస్తుత రోజ్‌గార్ యోజన పథకం వల్ల గ్రామీణ ప్రజలు ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు.

గ్రామీణ ప్రజల అభివృద్ధికోసం ప్రస్తుత రోజ్‌గార్ యోజన అమలు చేయడం సోషలిస్టు విధానానికి నిదర్శనం.

మండల రాజ్యాంగ విధానం మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన తెలుగుదేశంపార్టీ అధికారం కేంద్రీకరణతో పాటు అవినీతిని వికేంద్రీకరణ చేసింది. ఈ వ్యవస్థవల్ల గ్రామాలకు వొరిగిందేమిలేదు. రోజ్‌గార్ యోజనవల్ల 2100 కోట్ల రూపాయలు కల్పించడం సామాన్యమైన విషయం కాదు. ఈ పథకంద్వారా గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధికల్పన గ్రామీణ రైతులకు అనేక సౌకర్యాలు కల్పించబడుతాయి.

-ఎన్.పి. కనకరాజు,
అల్వాల్ మున్సిపల్ చెయిర్మన్,
రంగారెడ్డిజిల్లా.

మహికో విత్తనాలు విత్తండి... అధిక లాభాలు పొందండి

ఎమ్ఎమ్ హెచ్-1 (నారింజ)/ఎమ్ఎమ్ హెచ్-6

- ప్రతి మొక్కకూ రెండు కంకులు వచ్చే స్వభావం గల సంకరజాతి రకం.
- కంక 30 నుంచి 35 సెం.మీ. పొడవుగా, పెద్దగా వుంటుంది.
- గింజ రంగు నారింజ-పసుపు, పెద్ద (గట్టి) గింజలు.

మహికో విత్తనములు-అధిక దిగుబడులు, అధిక లాభాల కొరకు

నాణ్యమైన విత్తనములు mahyco® విత్తనములు

పరిశోధనల ద్వారా ఉత్పాదనలో అభివృద్ధి

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లి. బ్లాక్ నం.8 2వ అంతస్తు, యూనిటీ హౌస్, గ్రామర్ స్కూలుకు ఎదురుగా, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500 001. ఫోన్. 230390/233553/820099 గ్రామ్. HYBRIDSEED
టెలెక్స్. 0425-6512

డైలీ సీరియల్ కాలుతున్న పూలతోట

శాతవాహన 122

సైతాను సీతాలక్ష్మి ప్రమాదకరమైన పుస్తకం "

కుమారి శతకం

పద్యం 1

పద్యం 2

పద్యం 3

పద్యం 4

పద్యం 5

పద్యం 6

- శాతవాహన

"ఇదంతా ఎందుకు? ఏం చేయాలో ఆదేశించండి స్వామీ" భక్తితో మొక్కుతూ అడిగాడు భూపతి

"సాయంత్రం అయిదుగంటలకల్లా మీ వంశంలోని పురుషులందరూ ఈ హాల్లో సమావేశం కావాలి. అది యాగంలోని ప్రథమ నియమం"

"అలాగే."

"ఇక రెండో నియమం ఏమిటంటే ఈ రోజు నుంచి మొదటి వారం రోజులవరకు మీ కొడళ్ళు ఎవరూ ఈ రాజభవనంలో వుండరాదు ఇక్కడ స్త్రీలు వుండకూడదు"

"అయితే ఏం చేద్దాం?"

"వారినందరినీ వారివారి పుట్టింళ్ళకు పంపించండి" స్వామీజీ ఆమాట అనగానే ఉలిక్కిపడ్డాడు భూపతి.

"కానీ స్వామీజీ మా ఇంట్లోకి కోడలిగా అడుగుపెట్టిన స్త్రీ మళ్ళీ ఈ రాజభవనం నుంచి అడుగు బయటకు పెట్టటానికి వీల్లేదు. మరణిస్తే తప్ప బయటకు వెళ్ళరాదు మరణించిన తరువాత కూడా ఆమెను మా స్వంత స్మశానంలోనే దహనం చేస్తాం ఏర్పాటు చేయండి" ఆదేశించాడు స్వామీజీ

సరిగ్గా గంట తరువాత భూపతి కోడళ్ళు ఆరుగురు కార్లలో కూర్చుని ఆనందంగా తమ పుట్టిళ్ళకు వెళ్ళిపోయారు

తమ మామగారు హటాత్తుగా అంత మంచివాడు ఎందుకయ్యాడో వాళ్ళకు బోధపడలేదు

ఇక ఆ జన్మకు తల్లి, తండ్రులతో ఆనందంగా గడిపే అవకాశం లేదనుకున్న వాళ్లకు ఆ రోజు మహా పర్వదినంలా వుంది

* * * *

సాయంత్రం నాలుగున్నర గంటలైంది

అసెంబ్లీ ముందు రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయి వున్నాయి ఇంకా ఇంకా జనం వస్తూనేవున్నారు. వాళ్ళను కంట్రోల్ చేయలేక పోలీసులు సతమతమౌతున్నారు వస్తున్న జనంలో ఎక్కువమంది స్త్రీలే వుండటంతో పోలీసులకు చాలా సమస్యగా మారిపోయింది

పావుతక్కువ ఐదుగంటలకల్లా ఆ ప్రాంతం మొత్తం అత్యధికభాగం స్త్రీలతో నిండిపోయింది

అసెంబ్లీ గేటుముందు పెద్ద వేదిక ఏర్పాటు చేయబడింది ఆ వేదికకు కొద్ది దూరంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ఐజి, ఇతర పోలీస్ ఉన్నతాధికార్లు సామాన్య ప్రేక్షకుల్లా జరుగుతున్నదాన్ని చూడడంకోసం ఊపిరి బిగబట్టుకుని నిలబడివున్నారు

సరిగా ఎప్పుడు ఒక పోలీస్ వేన్ వచ్చి వేదికపక్కన ఆగింది అందులోంచి ముందు ప్రియదర్శిని, సామంత్ దిగారు అలసటవల్ల, నిద్రలేమివల్ల వాళ్ళిద్దరి ముఖాలు వాడిపోయి వున్నాయి వాళ్ళ వెనకే ముగురు మునుగు మనుషులు, వాళ్ళ వెనుక లంతకు ముందురోజు కాలనీల్లో మానభంగాలు చేసిన గూండాలు కొందరు కిందకు దిగారు

సావంత్ నేరుగా వేదికమీదకు వచ్చాడు

"మీరందరూ కాళీలను చూడటం కోసం ఎదురుచూస్తున్నారని నాకు తెలుసు కానీ అసలు కాళీలు ఎవరో ఇంతవరకు నాకూ తెలియదు. కానీ నకిలీ కాళీలను, వారితో మారణహోమం చేసిన దుండగులను మాత్రం మేము అసలు కాళీల సూచనల ద్వారానే పట్టుకోగలిగాం వాళ్ళను ఇప్పుడు మీ ముందుకు ప్రవేశపెడుతున్నాను" అని సామంత్ స్పీకర్‌లో ప్రకటించగానే

కొందరు కానిస్టేబుల్స్ ముందు ముగ్గురు మునుగు మనుష్యులను వేదిక మీదకు తీసుకొచ్చారు

సామంత్ వెంటనే వాళ్ళ మునుగులు తొలగించాడు. నిజానికి వాళ్లు ముగ్గురు స్త్రీలు కాదు మగవాళ్ళే ఆడ గొంతుకలతో మాట్లాడగల మగవాళ్లు

తరువాత గూండాలను వేదిక మీదకు తీసుకొచ్చారు వాళ్లందరూ అసలు కాళీల పేరుమీద గణేంద్రభూపతి, భక్తవత్సలరావుల నాయకత్వంలో చేసిన ఘోరాలన్నీ ప్రజలముందు అంగీకరించారు

సామంత్ వేదిక దిగిపోయి కింద నిలుచున్నాడు

అసలు కాళీతయం మీద అంతకుముందు ప్రజల్లో ఏర్పడిన సందేహాలు తొలగిపోయాయి కానీ అసలు కాళీలు ఏరి?

అందరూ చేయి కళ్ళతో వెదికమీదకు చూస్తున్నారు వేదిక శూన్యంగావుంది

సరిగ్గా అయిదు గంటలకు ఒక నల్లటి అంబాసిడర్ కారొచ్చి వేదికపక్కన ఆగింది

అందులోంచి మళ్లీ ముగ్గురు మునుగులు ధరించివున్న వ్యక్తులు దిగారు వాళ్లు ముగ్గురి చేతుల్లో త్రిశూలాలు ధగధగ మెరుస్తున్నాయి

జనం ఊపిరి బిగబట్టి చూస్తున్నారు

వాళ్ళు ముగ్గురూ వేదికమీద నిలుచున్నారు ఒకనిముషం అంతటా భయంకరమైన నిశ్శబ్దం వ్యాపించింది

"మేము చేపట్టిన ఉద్యమానికి నేను నాయకురాలిని నా పేరు మహాకాళి"

అంటూనే ఒకామె ముందుకొచ్చి తన మునుగు తొలగించింది

"కలెక్టర్ ఊర్మిళాదేవి మహాకాళి "

జనం ఒక్కసారే హాహాకారాలు చేశారు "ఒక ఐ ఎ ఎస్ ఆఫీసర్ మహాకాళిగా మారిందా?" పోలీసులు, ముఖ్యమంత్రి నిలువుగుడ్లు వేసుకుని చూస్తున్నాడు

"ఈమె భద్రకాళి "

అంటూనే మరో స్త్రీమీద నుంచి మునుగు తొలగించింది ఊర్మిళాదేవి

"ఆమె లాయర్ అగ్నిహోత్రి !!!అగ్నిహోత్రి భద్రకాళిగా మారిందా?" మళ్ళీ జనంలోంచి హాహాకారాలు

"ఈమె రుద్రకాళి "

మూడో స్త్రీ తలమీదనుంచి కూడా మునుగు తొలగించి ఊర్మిళాదేవి

ఎస్ పి విజయశాంభవి

హోమ్ మినిస్టర్, ఐజి ఇద్దరూ ఒకేసారి ఆశ్చర్యపోయారు

"ఎస్ పి విజయశాంభవి" రుద్రకాళి

అంతలో ఊర్మిళాదేవి స్పీకర్ ముందుకొచ్చింది

"ప్రభుత్వాధినేతలకు, ప్రజలకు, పోలీసు అధికారులకు ఒకరికేమిటి ఇప్పుడు ఈ యావత్ రాష్ట్రప్రజలకు, దేవు దేశప్రజలకూ, ఎల్లుండి ప్రపంచప్రజలకూ ఇది కనీ వినీ ఎరుగని షాక్"

ఊర్మిళాదేవి స్వరం కంచుఘంటలా ఖంగున మోగుతోంది పత్రికా ఫొటోగ్రాఫర్లు నిరవధికంగా వాళ్ళను ఫొటోల్లో బంధిస్తున్నారు.

జనం నోట మాటరాక అలా కొయ్యబారిపోయి నిలుచుండిపోయారు ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల పరిస్థితి కూడా అలాగేవుంది

"ఒక ఐ ఎ ఎస్ అధికారిణి, ఒక లాయర్, ఒక ఎస్ పి మా ముగురు హోదాలు వేరులానికి, చూడటానికి వాళ్లు పెద్దగావున్నాయి కాని వీళ్ళ వెనుక మా అసలు హోదా ఏమిటి? అది స్త్రీ మేము ముగ్గురం స్త్రీలం నా భర్త మరెవరో కాదు ఒక ఎస్ పి పేరు భక్తవత్సలరావు అతణ్ణి నేను నిన్న చంపిపారేశాను కారణం మీకు చెబుతాను

పదేళ్ళక్రితం మా వివాహం జరిగింది నేను అప్పుడే ఐ ఎ ఎస్ పరీక్షలు రాశాను ఇంకా సెలక్షన్ రాలేదు అప్పటికే భక్తవత్సలరావు ఎ ఎస్ పి పెళ్ళయిన నెల రోజుల తరువాత నాకు ఐ ఎ ఎస్ సెలక్షన్ వచ్చింది అప్పటినుంచి మొదలయ్యాయి నా జీవితంలో కష్టాలు నేను తనకంటే పెద్ద ఆఫీసర్నని నన్ను రోజూ చిత్రహింసలు పెట్టాడు ఆ దుర్మార్గుడు ఒక ఐ ఎ ఎస్ ఆఫీసర్‌నైన నా పరిస్థితే ఎంతో ఘోరంగా మారిపోతే, ఇక సామాన్య స్త్రీ మాటేమిటి?

అలాగే ఎస్ పి విజయశాంభవి భర్త ఒక కాంట్రాక్టర్ అతడు ఆమెను మరింత ఘోరంగా హింసించాడు లాయర్ అగ్నిహోత్రి భర్త మంచివాడే కానీ ఆమె ఇద్దరు చెల్లెళ్ళు దారుణంగా పరకట్నపు జ్వాలలకు ఆహుతైపోయారు

అలా మా జీవితాలు అగ్నిగుండాలుగా మారిపోయినవేళ మేము రోదిస్తూ అశ్రువులు నిండిన కళ్ళతో ఈలోకంవైపు చూస్తుంటే ఎందరో ఎందరో స్త్రీల కళ్ళల్లో ఏకంగా కన్నీటి సముద్రాలు ఉప్పొంగుతున్న దృశ్యాలు మాకు కనిపించాయి

మగవాడు పగవాడుగా మారిపోయి అడుగుడుగునా స్త్రీని నిలువునా తన స్వార్థ జ్వాలల్లో దగ్ధంచేస్తున్నాడు పరకట్నం బాధ పడలేక నలుగురు నవయువతులు చార్మినార్ మీద నుంచి దూకి రక్తం కక్కుకుని చనిపోయారు అయినా ఈ సమాజం, ఈ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయింది తమ్ముడు పుట్టాడని తెలియగానే ముగ్గురు అక్కా చెల్లెళ్ళు ఉరిపోసుకుని చనిపోయారు ఇక అయిదు వందల దగ్గర నుంచి అయిదు లక్షల కట్నం వరకు, చిన్న టీవి. దగ్గర నుంచి కారు వరకు తమ తీరని కోరికలకోసం భర్తలు తమ భార్యలను నిలువునా సజీవ దహనం చేశారు చేస్తున్నారు అయినా ఎవరూ మాట్లాడటంలేదు ఆలోచించటంలేదు

ఒక్క స్త్రీ జీవితమే ఎందుకిలా దుఃఖభాజనంగా తయారైందన్న ఆవేదన మమ్మల్ని కలచివేసింది మేము ముగ్గురు క్లోజ్‌మేట్స్‌మి అందుకే ముగ్గురం కలసి ఒక ఉద్యమాన్ని రూపొందించాం

మా ఉద్యమ స్వరూపం మేము చేసిన సంహారం అన్నీ మీకు తెలుసు మేము ఏదిచేసినా స్త్రీజాతి మేలుకోసం చేశాం మేము కేవలం క్రూరమృగాల వంటి మగ మద మృగాలనే సంహరించాం

చట్టం, న్యాయం, రాజకీయం, కరెన్సీనోట్లమధ్య మత్తుగా నిద్రిస్తున్నవేళ, వందల వేల, లక్షల మంది అభాగినులైన స్త్రీ ఆర్తనాదాలు వేసుకుంటూ దీనంగా అరుచుకుంటూ ప్రాణభయంతో పరుగెడుతున్నా ఏ ఒక్కరూ పలించని వేళ మేము ఈ ఉద్యమాన్ని చేపట్టక తప్పలేదు ఈ దారుణ మారణ వ్యవస్థలో పెద్ద హోదాల్లో మేమే పురుషుడి చేతిలో ఘోరంగా పరాభవింపబడితే అంతకన్నా మాకు మరో మార్గం లేకపోయింది

దుష్టులను శిక్షించటానికి చట్టం, న్యాయం వున్నాయికదా ఈ సంహారం నేరం కదా అని అనేయటం చాలా తేలిక కానీ ఆ న్యాయం, చట్టం కూడా పురుషుడి అధికారం కిందనే వున్నాయి అక్కడ, ఇక్కడ పురుషులకు తప్ప స్త్రీలకు న్యాయం జరగదు నేను ఒక ఐ ఎ ఎస్ అధికారిగా, విజయశాంభవి ఒక ఎస్ పి గా, అగ్నిహోత్రి ఒక లాయర్ ఎన్నో సంవత్సరాల అన్యాయాలకు బలైపోయిన అభాగినులకు న్యాయం చేకూర్చుదామని పోరాడాం కానీ ఏమైంది? అడుగడుగునా రాజకీయం అడ్డుపడింది పదవులు అడ్డుపడ్డాయి స్త్రీలు సజీవదహనం కాలిపోతుంటే, వాళ్ళని సజీవదహనం చేసినవాళ్ళు కార్లలో దర్జాగా తిరుగుతున్నారు న్యాయం, చట్టం, మానవత్వం, శాంతి, సౌభ్రాతృత్వం సుజీవనం చెల్లని నాణాలుగా, పిచ్చిమొక్కలుగా మారిపోయినవేళ ధర్మసంస్థాపనార్థం త్రిశూలాన్ని ధరించి కాళీలుగా అవతారమెత్తాగా తప్పలేదు

ఈ దురహంకార పురుష ప్రపంచం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని స్త్రీలపై తమ హింసాకాండను ఆపకపోతే ముప్పగ్గురు కాళీలే కాదు ఆంధ్రదేశాన, చివరికి భారతదేశాన అడుగడుగునా లక్షల మంది కాళీలు పుట్టుకొస్తారు

స్త్రీ త్యాగమయి!

స్త్రీ కరుణామూర్తి!

స్త్రీ సహనచరిత్ర!

కానీ ఆ స్త్రీ ఆగ్రహిస్తే ఆదిశక్తిగా అవతరిస్తుందని హెచ్చరిస్తున్నాం. ఎట్టి పరిస్థితిల్లోనూ వివిధమైన అన్యాయాలు సహించవద్దని నమస్త స్త్రీజాతికీ మనవిచేస్తున్నాం

స్త్రీ ఆనందంగా వున్నప్పుడే ఈ దేశం ఆనందంగా వుంటుంది!

స్త్రీ సంతోషంగా వుంటేనే ఈ నేల, ఈ ప్రకృతి పచ్చగా, చల్లగా వుంటాయి

ఇక మేము చెప్పదల్చుకున్న ఆఖరి మాటలు "

అంటూ స్పీకర్ ముందునుంచి వెనక్కు జరిగి నిలుచుంది ఊర్మిళాదేవి

"మహాకాళి జిందాబాద్!

రుద్రకాళి జిందాబాద్!

భద్రకాళి జిందాబాద్!!!"

జనం జయజయధ్వానాలు చేస్తున్నారు ఊర్మిళాదేవి మాటలు వాళ్ళను అంతగా ప్రభావితం చేశాయి ముఖ్యంగా స్త్రీ గుండెలు పగిలేలా అరుస్తూ కాళీలను దీవిస్తున్నారు

సరిగ్గా అప్పుడే ముఖ్యమంత్రి ఐ జి ని దగ్గరకు పిలిచాడు

(ఇంకా ఉంది)

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

త్రివేణి నట్‌పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

మచిలీపట్నం.



త్రివేణి నట్‌పౌడర్‌మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
పోర్టురోడ్, మచిలీపట్నం 521001
Ph 3458
PB No 59

విశ్వదర్శనం

సామాజిక అంశాలపై రచనలకు పులిట్జర్ సాహిత్య బహుమతులు

సాహిత్యంలో ఈ ఏడాది (1989) పులిట్జర్ బహుమతిని పొందిన రచన అమెరికాకు సంబంధించిన గత, ప్రస్తుతం సామాజిక అంశాలను ప్రధానంగా చోటుచేసుకున్నాయి

కొలంబియా యూనివర్శిటీ అధికారులు, ఒక జర్నలిస్టు, బృందంతో ఏర్పాటైన ఒక సంఘం 1917 నుంచి ఈ ప్రతిష్ఠాత్మకమైన పులిట్జర్ బహుమతులకైరచనలను ఎంపిక చేస్తుంది సుప్రసిద్ధ అమెరికన్ ఎడిటర్, పబ్లిషర్ జోసెఫ్ పులిట్జర్ ఈ బహుమతులను ఏర్పాటుచేశారు ఎత్తికా రచన, వ్యాఖ్యానం, వార్తాసేకరణ, ఇంకా సాహిత్య, సంగీత రంగాలలో లత్యుత్తమ కృషికిగాను ఈ బహుమతులను అందజేస్తారు.

కాగా, ఈ ఏడాది పులిట్జర్ ఫిక్షన్ అవార్డ్ 47 ఏళ్ల విఖ్యాత రచయిత్రి యాన్ టేలర్ వ్రాసిన 'బ్రేదింగ్ లెసన్స్'కి లభించింది. సమకాలీన కుటుంబ జీవనాన్ని చిత్రించే ఈ రచన ఆమె 11వ నవల.

"ది హేడీ క్రానికల్స్" అనే నాటకానికి ఈ ఏడాది పులిట్జర్ డ్రామా ప్రయిజ్ లభించింది. వెండీవెనర్‌స్టీన్ అనే 38 ఏళ్ల న్యూయార్క్ నాటకకర్త రచించిన ఈ నాటకం 1980వ దశకంలోని మహిళల స్థితిగతులకు అద్దం పడుతుంది.

ఇక 'జనరల్ నాన్‌ఫిక్షన్' శ్రేణిలో ఈ సంవత్సరపు పులిట్జర్ బహుమానాన్ని 52 ఏళ్ల పత్రికా రచయిత, వ్యాసకర్త నీల్ షీహన్ వ్రాసిన "ఎ బ్రయిట్ అండ్ డైనింగ్ లైజాన్ పాల్‌వాన్ అండ్ అమెరికా ఇన్ వియత్నాం"కి లభించింది. షీహన్ 1960-70 మధ్య వియత్నాంలోను, ఇంకా మరికొన్ని దేశాలలోను యునైటెడ్ ప్రెస్ ఇంటర్నేషనల్ 'ది న్యూయార్క్ టైమ్స్' ప్రతినిధిగా ఉండి వార్తను సేకరించారు. ఈ పుస్తకం వ్రాయడానికి ఆయనకు16 ఏళ్ల కాలం పట్టింది.

41 ఏళ్ల జర్నలిస్టు టేలర్ బ్రాంచ్ ("పార్టింగ్ ది వాటర్స్ అమెరికా ఇన్ ది కింగ్ ఇయర్స్, 1954-63, 51, ఏళ్ల ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ హిస్టరీ ప్రొఫెసర్ జేమ్స్ ఎం. మెక్‌పెర్సన్ "బ్యాటిల్ క్రయ్ ఆఫ్ ఫ్రీడమ్, ది సివిల్ వార్ ఈరా") 'చరిత్ర' రచనకు ప్రకటించిన పులిట్జర్ బహుమతిని పంచుకున్నారు.

'జీవిత చరిత్ర' రచనకుగాను పులిట్జర్ సాహిత్య బహుమతిని 19, 20 శతాబ్దాల అమెరికన్ ఇంగ్లీష్, ఐరిష్ సాహిత్యంలో నిష్ణాతుడైన, కీర్తిశేషుడురిచర్డ్ ఎల్మన్‌కి (మరణానంతరం ప్రదానం) ప్రకటించారు. ఆస్కార్ వైల్డ్ పై విస్తృత పరిశీలన జరిపినందుకు గాను విల్మన్‌కి ఈ బహుమతి లభించింది.

కాగా, ఈ ఏడాది కవితా రచన (పోయిట్రీ)కి గాను పులిట్జర్ పురస్కారం పొందిన 68 ఏళ్ల రిచర్డ్ విల్బర్ 1956 లో కూడా పులిట్జర్ కవిత్వం బహుమతిని అందుకున్నారు. మోలీర్ రచనల అనువాదానికి, దానితో పాటు మేధాపూరితమైన స్వీయ రచనలకుగాను ఆయనకు ఈ బహుమతి ప్రకటించారు.

శాన్‌డేగోలోని కాలిఫోర్నియా యూనివర్శిటీ మ్యూజిక్ ప్రొఫెసర్‌గా ఉన్న 54 ఏళ్ళ రోజర్ రేనాల్డ్ "విస్పర్స్ అవుటాఫ్ టైమ్స్" అనే 'స్ట్రింగ్‌కంపోజిషన్'కి గాను 1989వ సంవత్సరపు పులిట్జర్ సంగీత బహుమతిని పొందారు.

పులిట్జర్ బహుమతులలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదైన 'పబ్లిక్ సర్వీస్' అవార్డును 'యాంకొరేజ్ (అలస్కా) డైలీ న్యూస్' పత్రికకు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని చిన్న పట్టణాల ప్రజల సమస్యలపై వ్యాసం పరంపరను ప్రచురించినందుకుగాని ఈ అవార్డును ప్రకటించారు. ఇక వార్తా సేకరణలో పులిట్జర్ బహుమతిని 'లూయిస్‌విల్ కరియర్ జర్నల్' పత్రికా సిబ్బందికి ప్రకటించారు. అలాగే ఒక విమాన ప్రమాదం గురించి ఆ తర్వాత దానిపైన జరిగిన దర్యాప్తు గురించి, వార్తలు సేకరించిన 'డల్లాస్ మార్నింగ్ న్యూస్'కి చెందిన ఇద్దరు విలేఖరులు, ఒక ఫొటోగ్రాఫర్‌కి పులిట్జర్ పురస్కారం లభించింది. "ఆరంజ్ కౌంటీ (కాలిఫోర్నియా) రిజిస్టర్"రిపోర్టర్‌కి రాత్రివేళలో జరిగిన అమెరికన్ మెరైన్ హెలికాప్టర్ ప్రమాదంపై పరిశోధనపరంగాను 'స్పెషలైజ్డ్ రిపోర్టింగ్' బహుమతిని ప్రకటించారు.

'నేషనల్ రిపోర్టింగ్'లో 'ఫిలడెల్ఫియా ఇంక్వయిరర్' పరిశోధనాత్మక విలేకరులపై డోనాల్డ్ బాల్టెజ్, జేమ్స్‌స్టీల్‌కి, 'ఇంటర్నేషనల్ రిపోర్టింగ్'లో'వాషింగ్టన్ పోస్టు' బెయిరూట్ బ్యూరో చీఫ్ బిల్ టెల్లర్‌కి, 'ఇంక్వయిరర్' విలేఖరి డేవిడ్ జాకోనీ కి పులిట్జర్ పురస్కారాలు ప్రకటించారు.

ముగ్గురు షికాగో జర్నలిస్టులు - క్లారెన్స్ పేజ్. లూయి విల్ షికాగో (ట్రిబ్యూన్), జాక్ హిగిన్స్, (షికాగో సన్-టైమ్స్) కూడా ఈఏడాది పులిట్జర్ బహుమతులకు ఎంపికయ్యారు. వీరిలో పేజ్ షికాగో లోని ప్రముఖ నల్లజాతి పాత్రికేయుడు కాగా 34 ఏళ్ల హిగిన్స్ ప్రముఖ ఎడిటోరియల్ కార్టూనిస్టు, ఇక వీరిలో మరొక వ్యక్తి అయిన విల్ రాజకీయ అంశాలపైన సంపాదకీయాలు వ్రాయడంలో ఉద్దండుడు.

పలచిష్టమవుతున్న తీవ్రవాద దళాలు

విశాఖ, తూర్పు గోదావరి ఏజన్సీ ప్రాంతంలో నానాటికి తీవ్రవాదుల కార్యకలాపాలు ముమ్మరం అవుతున్నాయి ఉభయ మన్య ప్రాంతాల్లో సంచరించే తీవ్రవాదులు అయాజిల్లా ప్రాంతాలు దాటి పక్కజిల్లా ప్రాంతాల్లో కూడా ప్రవేశించి వారి నిర్వర్తిత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తాజాగా అందిన సమాచారంబట్టి తెలుస్తోంది తూర్పు గోదావరి ఏజన్సీ మారుమూల ప్రాంతాల్లోని గుర్తేడు (1987లో ఐ.ఎ.ఎస్. అధికారులను కిడ్నాప్ చేసిన ప్రాంతం) దారగెడ్డ, పాతకోట, పుట్టకోట ప్రాంతాల్లో తీవ్రవాదుల కదలికలు అధికంగా ఉన్నాయని, తరుచు ఈ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తుండగా పాతకోట గ్రామంలో వారిని కోయూరు తీవ్రవాదులు సమావేశ మవుతున్నారని తెలియ వచ్చింది. పాతకోట, పుట్టకోట గ్రామాలు విశాఖ, తూర్పు గోదావరి జిల్లా సరిహద్దులో ఉన్నాయి. సీలేరు పోలీసుస్టేషన్ పరిధిలోని గుమ్మిరేవులో పాయిద్ర ఔట్ పోస్టు ఉంది. అయితే తూర్పు గోదావరి జిల్లా తీవ్రవాదుల గురించి తరుచూ సమాచారం అందుతుందని తెలిసింది. కాగా జిల్లాలు మారినందున ఈ పోలీసులు పెళ్ళి దాడులు నిర్వహించడానికి, వీలులేకుండా వుందని, తమకు అందిన సమాచారం అత్యంత ముఖ్యమైనది అయితే ఆ జిల్లా పోలీసులకు వైర్‌లెస్ సెట్ ద్వారా తెలియ జేస్తారని తెలిసింది అయితే కొన్ని సందర్భాల్లో ఆ వైర్‌లెస్ సెట్ మూగపోతుందని తెలిసింది చోడగండి పంచాయతీలోని డొంకరాయి, కుంగంపాడు, ఎర్రిగూడెం, పంపాడుర్ గ్రామ ప్రాంతాల్లో కూడా తీవ్రవాదులు తిరుగుతున్నట్లు తెలిసింది. మంగంపాడు ప్రాంతంకు తీవ్రవాదజాడ తెలియగానే సీలేరు పోలీసులు మాటూ కాస్తున్నారు కాని వారి జాడ ముందుగా తెలుసుకొన్న తీవ్రవాదులు సమీపానల సీలేరునది నాటి ఒరిస్సా సరిహద్దున ఉన్న అల్లూరికోట గ్రామం వెళ్ళిన్నారని దానివల్ల పోలీసులకు సిరాశ ఏదురవుతుందని తెలిసింది. ఈ విషయం ఒక పోలీసు అధికారితో ప్రస్తావించగా డొంకరాయి ఎస్.ఐ.కి సమాచారం అందినా మిన్నకుంటున్నారని, స్థానికంగా స్వేచ్ఛగా సంచరిస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇటీవల అడ్డతీగల, రాజమండ్రి నుండి మంగంపాడు ప్రాంతంలో సంచరిస్తున్న దళానికి ఆయుధాలు, మందుగుండు సామాన్లు, దుస్తులు వంటి వస్తువులు డొంకరాయి చేరాయి కాగా అదేసమయంలో ఈ ప్రాంతదళం నాయకుడు రామన్నను, రమణారెడ్డిని ఒరిస్సాలో అరెస్టుచేశారు 1986లో సీలేరులోని డామ్‌వద్ద రిజర్వ్‌గార్డు దూమ్‌పై దాడిచేసి ఒక కానిస్టేబుల్‌ని హత్యచేసి తుపాకులను హస్తగతం చేసుకొన్నారన కేసు సీలేరు పోలీసులు నమోదు చేసి ఉండడంతో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సాయుధ పోలీసులు కలసి ఒరిస్సా నుండి పాడేరు మీదుగా తిరుగు వస్తుండగా తప్పించుకు పారిపోయారని పోలీసులు సేర్కొన్నారు. కాగా రామన్న భార్య మాత్రం పోలీసులు కాల్చి చంపారని ఆరోపిస్తున్నారు. దళంలో-

విశాఖపట్నం జిల్లా లేఖ

సి 7 గురిలో ఇద్దరు కనుమరుగవడం మిగిలిన 5 గురిలో రామన్న భార్యతో మరో మహిళా తీవ్రవాది ఉంది. అయితే రామన్న (నాయకుడు)ను చంపారని తెలియడంతో దళంలోని కనీసో తీవ్రవాది మహిళా తీవ్రవాదితో స్థానికంగా వెళ్ళి ఆయుధాలు, దుస్తులు వదిలేసి ఇచ్చట్టు పరారయ్యారు. ఇంతో రామన్న భార్య మానసికంగా, శారీరకంగా కృంగిపోయింది! ఆ దళంలో ఇద్దరు తీవ్రవాదులు మిగిలారు. అయితే వీరే ఈ ప్రాంత కార్యకలాపాలు చూడవల్సి ఉంది. తమ దళం స్థానిని సమర్థవంతంగా తయారు చేసుకోవడం, ఇతర దళం నుండి నాయకులు "లీడ్" చేసేవరకు దారు మరుగున ఉండవల్సి వచ్చింది. అయినా వీరు మాత్రం మంగంపాడు, డొంకరాయి, పనులూరు గ్రామ ప్రాంతాల్లో కార్యకలాపాలు మాత్రం సమర్థవంతంగా సాగిస్తూ వస్తున్నారని తెలిసింది. కాగా ఇటీవల దళంలో కొత్త సభ్యులు చేరినట్లు ఇతర దళంనుండి కొత్త నాయకులు వచ్చి కమాండింగ్ చేస్తున్నారని తెలిసింది. ఈ పరంపరలో రాజమండ్రి, చెదురుసగరం నుండి ఎన్నో ఆయుధాలను సకాలంలో డొంకరాయి నుండి తమ స్థావరానికి చేరవేసుకోవడం ఆలస్యం అయిందని తెలిసింది. ఈ ఆయుధాల్లో విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న ఎకె 47 అనే శక్తివంతమైన ఆయుధం ఉన్నట్లు తెలిసింది

తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీలో కబరిదళం, ఎల్లవరం దళం, ప్రత్తిపాడు-దళం, కాకరపాడు దళాలు చెద్దరి ఈ రెండు దళాలు ఎక్కువగా తిరుగుతున్నాయని తెలిసింది కబరిదళంలో మెత్తం పదిమందికి కొంగర్ల సుబాకరరెడ్డి నాయకత్వం వహించేవారు సుబాకరరెడ్డి (పెనుమన్న) ఖిల్లర్ కృష్ణ (మల్లన్న) ఏరియల్ 7 ఒరిస్సాలోని కొత్తూరు గ్రామంలో ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. అగ్రనాయకులను కోల్పోవడంతో తీవ్రవాద దళాల్లోనివారు తీవ్రమనస్థాపం చెందారు.

ఎల్లవరం దళానికి ఎలిజ శంకర్ నాయకత్వం వహిస్తున్నారని, ఇతనికి శేఖర్, బాలన్న అనే మావోయిస్టు ఉన్నాయని తెలిసింది. ఈ దళంలో విశాఖ జిల్లా గూడెం కొత్తవీధి మండలానికి చెందిన ప్రముఖ తీవ్రవాద నాయకుని కుమార్తె జయమ్మ కూడా ఉంది. రంపచోడవరం డివిజన్ సభ్యుడు, శబరి, ఎల్లవరం దళాల ఇన్‌చార్జ్ అయిన తుమ్మల రాజేశ్వరరావు ఈమెను వివాహం చేసుకొన్నారు.

విశాఖ, తూర్పు గోదావరి ఏజన్సీ ప్రాంతాల్లో సంచరించే తీవ్రవాద దళాల్లో కలసి ఉన్న పాపయ్య డివిజన్ కమిటీగా వ్యవహరిస్తారు. దీనికి ప్రధాన కార్యదర్శిగా పంపాల్ల కేశవరావు (సంగన్న) అని తెలియ వచ్చింది. పడుమూరార్ చంద్రమౌళి (ఐ.టి.ఎస్. అధికారులను కిడ్నాపచేసి విడిపించుకొన్న తీవ్రవాది) కూడా ఈ డివిజన్‌కు ఉన్నత పదవిని నిర్వహిస్తున్నారు. దీనుగాక గణ్ణెల వాసురెడ్డి (పెంగన్న) కోసుకొండ, తాండవ దళాలకు ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారు. ఇదొక మరికొన్ని కొత్తదళాలు ఉద్భవించవచ్చు, ప్రస్తుతం తీవ్రవాదుల దళాలస్థాయి తగ్గటంతో కొత్త సభ్యులతో కొత్తదళాలు ఏర్పడవచ్చని విశ్వసనీయంగా తెలిసింది.

రాఘవరావ్ బి.వి.ఫి.
సీలేరు

విపుల భారతం

భూసంస్కరణలపై సమావేశం

భారతదేశంలో భూసంస్కరణలు అమలుజరుగుతున్న తీరుపట్ల సమీక్షచేస్తూ కొద్ది రోజుల క్రితం న్యూఢిల్లీలో ఒక సమావేశం జరిగింది ప్లానింగ్ కమీషన్ ఏర్పాటుచేసిన ఈ సమీక్షా సమావేశం ప్రధానంగా సీలింగ్ అమలు, భూమి సంపాదన, భూమిరికార్డులు నిర్వహించడం, ఎంపిన కౌలు దారి ప్రయోజనాల పరిరక్షణ తదితర అంశాలను ఈ సమావేశం సమీక్షించింది

భూసంస్కరణ అమలులో ఎలాంటి పనిచేస్తున్న అర్థిక అంశాలను గుర్తించి, పాటుపడాలో ఉద్యోగక, ఆర్థిక వనరులు సమీకరించాల్సిన అవసరాన్ని ఈ సమావేశం నొక్కి చెప్పింది వ్యవసాయేతర ఉద్యోగ వనరులు తగ్గిపోతుండటం, వ్యవసాయ కార్మికులు సంఖ్య పెరిగిపోవడం వల్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది భూమిని అప్పచెప్పడం రాష్ట్ర ప్రభుత్వాల [illegible] ప్రధాన సమస్య అని, భూమిపై భూస్వాముల పట్టు బలంగా ఉన్నదని, దీనిని తొలగించాలని సమావేశం అభిప్రాయ పడింది. భూమిని నిజంగా సాగుచేస్తున్న వారికే భూమిని అప్పగించడమే కాక, దాని పక్కనకు కూడా బాధ్యత తీసుకోవాలని సమావేశం కోరింది. భూమి వివాదాలను, లిటిగేషన్లను తక్కణం పరిష్కరించి భూమి పంపిణీచేయాల్సిన అవసరాన్ని సమావేశం గుర్తించింది. భూమి సమస్యలు పరిష్కరించేందుకు, భూమి రికార్డులను సక్రమంగా నిర్వహించేందుకు రెవిన్యూ వ్యవస్థ మేలుగా పనిచేయాలని సమావేశం సూచించింది. పట్టణప్రాంతాల కాలగాలపెల్ల స్త్రీలు భూమి హక్కును అనుభవించలేకపోతున్నారని కూడా సమావేశం చూపించ

'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్రం షూటింగ్‌లో తొలిషాట్

375 సీట్లకు జాతీయ ఫ్రంట్ పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : రానున్న లోక్‌సభ ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ దేశవ్యాప్తంగా 375 స్థానాలకు పోటీ చేయాలని ఎన్నికల వ్యూహంగా అంచనా వేస్తున్నామని నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ తెలిపారు.

ఆదివారం సాయంత్రం నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం సమావేశం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అధికార గృహంలో శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ పత్రికా విలేఖరుల సమావేశంలో నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం సమావేశం చర్చించిన అంశాలను వివరిస్తూ పైవిధంగా తెలిపారు.

నేషనల్ ఫ్రంట్‌లోని భాగస్వామ్య పక్షాలన్నీ ఆయా రాష్ట్రాలలోని తమ బలాలను, ప్రాబల్యాలను బట్టి సీట్లసర్దుబాటు చేసుకుంటామని ఆ జాబితాలను నేషనల్ ఫ్రంట్ ఆమోదించి విడుదల చేస్తుందని ఆయన తెలిపారు.

రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఓట్లు చీలిపోకుండా ఉండాలనేదే నేషనల్ ఫ్రంట్ విధానమని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంట్‌లోని భాగస్వామ్య పార్టీల బలాలను బట్టి లోక్‌సభ ఎన్నికలలో 375 సీట్లకు పోటీ చేయాలని అంచనా వేస్తున్నామని ఆయన అన్నారు.

నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం సమావేశంలో సీట్ల సర్దుబాటు ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక, విషయాలను చర్చించామని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంట్‌లోని భాగస్వామ్య పార్టీలు ఉమ్మడి ఎన్నికల చిహ్నంపై పోటీ చేసే విషయంపై ఈరోజు చర్చలు జరిపామని ఈ విషయంలో ప్రగతి కనిపించిందని వచ్చేనెల 7న ఢిల్లీలో జరగనున్న నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం సమావేశంలో ఉమ్మడి ఎన్నికల చిహ్నంపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు.

భాగస్వామ్య పక్షాల ప్రగతికి సంబంధించి జూలై మొదటి వారంలో నివేదికలు వస్తాయని ఆయన తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా నేషనల్ ఫ్రంట్ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

నేషనల్ ఫ్రంట్ భారతీయ జనతా పార్టీతో సీట్ల సర్దుబాటు చేసుకుంటుందా అని విలేఖర్లు అడిగిన

ప్రశ్నకు ఆ విషయాలను రాష్ట్ర పార్టీ విభాగాలు ఆలోచిస్తాయని శ్రీ సింగ్ అన్నారు.

దూరదర్శన్, ఆకాశవాణిలను కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ పార్టీ ప్రచార సాధనాలుగా వినియోగించుకుంటున్నదని, టి.వి, రేడియోలకు స్వయం ప్రతిపత్తి కల్పించవలసిందిగా డిమాండ్ చేస్తూ ఈనెల 26న దేశ వ్యాప్తంగా నేషనల్ ఫ్రంట్ టి.వి., రేడియో స్టేషన్ల ముందు ధర్నాలు ప్రదర్శనలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.

ఈప్రదర్శనల్లో సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీలు కూడా పాల్గొంటున్నాయని ఆయన చెప్పారు.

కర్నాటకలో బొమ్మయ్ ప్రభుత్వం తన మెజారిటీని రుజువు చేసుకోవడానికి అవకాశం ఇవ్వకుండా అసెంబ్లీని అప్రజాస్వామికంగా రద్దు చేయడం శోచనీయమని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ పర్యటనలో నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావును అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు, విమర్శలు చేయడం పట్ల ఫ్రంట్ ప్రిసీడియం సమావేశం ఒక తీర్మానంలో తీవ్రంగా ఖండించింది.

ముఖ్యమంత్రిని బాధ్యతా రహితంగా విమర్శించడం ఓటర్లను అవమానపరచడమేనని ఈ తీర్మానంలో ఫ్రంట్ ప్రిసీడియం సమావేశం పేర్కొంది.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ ఓటమిని చవిచూస్తుందనే భయంతోనే నిరాశ చెందిన ప్రధాని ఈ విధమయిన చౌకబారు ఎత్తుగడలకు పాల్పడుతున్నారని ఈ తీర్మానంలో ఫ్రంట్ అభిప్రాయపడింది.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గిరిజనులకు సరఫరా చేసే బియ్యం ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలను కలవర పెట్టడానికి అబద్ధాలు చెబుతున్నారని ఫ్రంట్ ఈ తీర్మానంలో పేర్కొంది.

అత్యంత మేలురకం బియ్యం కిలో 3 రూపాయలు, మేలురకం బియ్యం రు. 2.79 పైసలకు, సాధారణ రకం బియ్యం రు. 2.19 పైసలకు అమ్మకపు రేటు ఉండగా వాస్తవాలు మరుగుపరచి కిలో రు. 1-80 పైసలకు రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నామని అనడం శోచనీయమని ఫ్రంట్ తీర్మానంలో పేర్కొంది.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ తీర్మానాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యను ప్రస్తావించారని రాజ్యాంగంలోని రాష్ట్రాలకుగల ఫెడరల్ హక్కులను హరించడానికే శ్రీ రాజీవ్ గాంధీ పూనుకున్నారని ఈ తీర్మానంలో ఫ్రంట్ పేర్కొంది.

ఈ సమావేశానికి శ్రీ ఎన్.టి. రామారావు, శ్రీ వి.పి. సింగ్‌తో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ మహంత, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్, మహ్మద్-ఖాన్, ఉన్నికృష్ణన్, శరద్చంద్రసిన్హా ప్రభృతులు హాజరయ్యారు.

బొగ్గుగనిలో గ్రీలుదు: 18 మంది మృతి

బీజింగ్, జూన్ 19 : మధ్యచైనాలో హుబి రాష్ట్రంలోని జియాంగ్ వద్దగల బొగ్గుగనిలో గ్యాస్ గ్రీలుదు వల్ల మొత్తం 18 మంది గని కార్మికులు మృతి చెందారని ప్రభుత్వ రేడియో ఆదివారం పేర్కొంది.

తె.దే.అభ్యర్థుల ఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : పార్టీరహిత ప్రాతిపదికపై మండల కర్షక పరిషత్తు ఎన్నికలు జరుపుతామని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నిన్న అర్ధరాత్రి తనపార్టీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. మిత్రపక్షాలయిన బి.జె.పి., సి.పి.ఎం., జనతాదళ్‌లకు సీట్లను కూడా కేటాయించింది. గండిపేటలోని తెలుగువిజయంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ గజపతిరాజు, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి శ్రీ భుజంగరావు అర్ధరాత్రి రెండుగంటలదాకా జిల్లాల వారీగా మంత్రులు శాసనసభ్యులతో చర్చలు జరిపి అభ్యర్థులను ఖరారు చేసారు.

అయితే సి.పి.ఎం.కు సుమారు 50పై చిలుకు, బి.జె.పి.కి 15 సీట్లు జనతాదళ్‌కి సుమారు 5 సీట్లు కేటాయించినట్లు తెలిసింది.

హైదరాబాద్‌లో న్యూస్ పేపర్ హాకర్ల సమ్మె దృశ్యం.

సేనల ఉపసంహరణ

సియాచిన్‌పై భారత్-పాక్ అంగీకారం

ఇస్లామాబాద్, జూన్ 19 : కాశ్మీర్‌లోని వివాదాస్పదమైన సియాచిన్ ప్రాంతం నుండి సైనిక దళాలను ఉపసంహరించడానికి భారత్-పాకిస్తాన్‌లు అంగీకరించాయి.

పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ హుమాయూన్‌ఖాన్ ఆదివారం నాడిక్కడ పత్రికల వారితో ఈ విషయం చెప్పారు.

1972లో సిమ్లా ఒప్పందం నాటికి ముందున్న స్థానాలకు ఉభయదేశాలు తమ దళాలను ఉపసంహరించు కుంటాయని ఆయన చెప్పారు.

అయితే కొన్ని సమస్యలున్నాయి. సిమ్లా ఒప్పందం నాటికి ఉభయ దేశాల సైన్యాల అధీనంలో గల స్థానాలను గుర్తించవలసి వుంది. అందువల్ల రెండు దేశాల సైనికాధికారులు పరస్పరం సంప్రదించుకుంటూ ఈ స్థానాలను గుర్తించవలసి వుంటుంది అని డాక్టర్ హుమాయూఖాన్ చెప్పారు.

భారత్-పాకిస్తాన్ దేశాల రక్షణ శాఖ కార్యదర్శులు శనివారం నాడు జరిపిన చర్చల ప్రాముఖ్యాన్ని డాక్టర్ హుమాయూన్‌ఖాన్ వివరించారు.

సిమ్లా ఒప్పందం నాడున్న పరిస్థితిని పునరుద్ధరించడమే చర్చల పరమోద్దేశ్యమని ఆయన అన్నారు.

ఇస్లామాబాద్ విమానాశ్రయంలో డాక్టర్ హుమాయూన్‌ఖాన్ పత్రికాగోష్ఠి జరిపినపుడు ఆయన ప్రక్కనే భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్.కె. సింగ్ వున్నారు.

భారత్-పాకిస్తాన్‌లు సంయుక్తంగా తీసుకున్న ఈ నిర్ణయంవల్ల యుద్ధ ప్రమాదం తొలగిపోయినట్లయిందని డాక్టర్ ఖాన్ పేర్కొన్నారు.

సిమ్లా ఒప్పందం నాటి స్థానాలకు తమదళాలను ఉపసంహరించుకోవడానికి భారత్ అంగీకరించడం పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో స్థితిని పటిష్టం చేస్తుందని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

సిమ్లా ఒప్పందం పట్ల శ్రీమతి బేనజీర్ పూర్తి విశ్వాసాన్ని ప్రకటిస్తూ వచ్చారు.గత డిసెంబరులో అధికారంలోకి రాగానే సిమ్లా ఒప్పందం జరిగే నాటికి ఏ స్థానాలలో భారత దళాలు వున్నాయో అక్కడికి ఉపసంహరించవలదాలని ఆమె గట్టిగా కోరారు.

భారత విదేశాంగ, రక్షణ శాఖల కార్యదర్శులు శనివారం నాడు పాక్ ప్రధాని శ్రీమతి బేనజీర్‌ను కలుసుకున్నప్పుడు పాకిస్తాన్ సైనిక ప్రధానాధికారి జనరల్ మీర్జా అస్లాంబేగ్ కూడా హాజరు కావడానికి పరిశీలకులు చాలా ప్రాముఖ్యం యిస్తున్నారు.

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్.కె. సింగ్ ఆదివారం సాయంత్రం లాహోరుకు బయలుదేరి వెళ్లారు. అక్కడి నుండి న్యూఢిల్లీ చేరుకుంటారు.

ఎన్.టి.ఆర్. నటించవచ్చు: చెన్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : విశ్వామిత్రలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. నటించడం సబబే అని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ఆదివారం ఆయన ఢిల్లీనుంచి విమానాశ్రయంలో దిగగానే పత్రికా విలేఖరుల సమావేశంలో పై విధంగా అన్నారు.

విశ్వామిత్ర షూటింగ్ సందర్భంగా ఇంతమంది ప్రముఖనాయకులు రావడం చాలా వింతగా ఉందని ఆయన అన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి సస్పెన్షన్ విషయంలో తనకు ఏమి సంబంధం లేదని అది పి.సి.సి. పరిశీలిస్తుందని అన్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ కడప, తిరుపతిలో శ్రీ ఎన్.టి.ఆర్‌ను విమర్శించడం సరైందేనని ఆయన అన్నారు.

గిరిజనులకు ఇవ్వవలసిన రూ. 1.80 పైసల బియ్యాన్ని రు. 2లకు అమ్ముతూ ప్రతి కిలోలో 20 పైసలు మిగతా పనులకు వాడు కుంటున్నారని ఆయన విమర్శించారు.

ఇది పేదవారికి చేసే అన్యాయమని శ్రీ రాజీవ్‌గాంధీ మాటలను సమర్థించారు.

ఇదివరలో ఒకసారి 1.80 పైసల బియ్యంగూర్చి మాట్లాడుతూ శ్రీ ఎన్.టి.ఆర్. రూ. 2 బియ్యం సరఫరా చేయడానికి కారణం మంచిరకం బియ్యం ఇవ్వడమేనని ఆయన అన్నారు.

ఇప్పుడు ఆ 1.80 పైసల బియ్యాన్ని రూ. 2గా మార్చి మంచిరకం బియ్యం కూడా సరఫరా చేయకుండా పేద వారికి అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు.

నియమావళి మార్పులో రాజకీయ పక్షాలు

న్యూఢిల్లీ, జూన్ 19 .శనివారంనుండి అమలులోకి వచ్చిన ప్రజాప్రాతినిధ్య చట్టం 1989 ప్రకారం ఎన్నికల కమిషన్‌లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేయాలనే నిబంధన అనుసరించి కాంగ్రెస్(ఐ)తో పాటు 11 రాజకీయపార్టీలు తమ పార్టీ నియమావళిని మార్పు చేసుకొన్నాయి.

ఈ కొత్త చట్టం ప్రకారం అన్ని రాజకీయపార్టీలు విధిగా తమ పార్టీ నియమావళిలో భారత రాజ్యాంగానికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉంటాం అనే ప్రతిన చేయవలసి ఉంది. సోషలిజం, సెక్యూలరిజం, ప్రజాస్వామ్యం, దేశస్వాతంత్ర్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను, దేశ సమగ్రత అనే సూత్రాలకు పార్టీలు కట్టుబడి ఉండాలని ఈ చట్టం నిర్దేశిస్తున్నది.

ఇప్పటివరకు కాంగ్రెస్(ఐ), కమూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, లోక్‌దళ్ పార్టీలు తమ పార్టీ నియమావళిని మార్పుచేసుకున్నాయని తెలుస్తోంది. ఎన్నికల సంఘం వద్ద జాతీయ పార్టీలుగా ఏడు రాజకీయపార్టీలు నమోదై ఉన్నాయి.

ఆల్ ఇండియా అన్నా డి.ఎం.కె.తో పాటు మరో మూడు ప్రాంతీయపార్టీలు మాత్రమే వాటి నియమావళిని మార్చుకున్నాయి.

'విశ్వామిత్ర' షూటింగ్ సందర్భంగా తరలివచ్చిన జనవందోహం.

UPSC

Special Advt. No. 2/89

SPECIAL DRIVE FOR RECRUITMENT OF SC/ST CANDIDATES

(This includes some unreserved posts also.)

Applications are invited by 14-7-1989 Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits Immediately follow the name of the post.

28. Two Jr Analysts (Technical), Deptt of Non-Conventional Energy Sources, M/o Energy *(One post excl resvd for SC)* Rs 2000-3500 (T E Rs. 2580). 30 yrs. EQ . Master's Deg in Sc or Maths or Statistics or eqv OR Bachelor's Deg in Engg or Technology or eqv.

29. Two Scientists 'B' (Jr Geophysicist), Central Ground Water Board, M/o Water Resources. *(One post each excl resvd for SC & ST)* Rs 2200-4000 (T.E Rs 2838) 40 yrs EQ (i) Master's Deg in Physics, Radio Physics & Electronics, Geo-Physics, Applied Geophysics/Geology, Applied Geology or eqv. (ii) 3 yrs exp in the actual conduct and interpretation of Geophysical Survey work, particularly with reference to ground water. NOTE A candidate holding a Master's deg in Geology or Applied Geology shd have had Physics as one of the subject at the Bachelor of Sc Deg Examination

30. Four Res Asstts (Scientific), Central Soil & Materials Res Station, M/o Water Resources. *(One post excl resvd for SC & Three posts resvd for ST respectively)* Rs. 1640-2900 (T E Rs 1935). 33 yrs EQ Master's Deg in Chemistry or eqv

31. Fifteen Asstt Chemists, Geological Survey of India, M/o Steel & Mines, Deptt of Mines *(7 & 3 posts excl resvd for SC & ST, 5 posts resvd for ST failing for SC)* Rs 2000-3500 (T E. Rs 2460) 35 yrs EQ (i) M.Sc Deg in Chemistry or Applied Chemistry or eqv (ii) About 2 yrs exp in analytical work relating to rocks, minerals, ores, metals, alloys, allied materials and assaying of precious metals or similar exp. NOTE The candidates who have already applied in response to the UPSC Advertisement No 7, Item No 7 published on 18.2.1989 need not apply again Their original applications will be considered

32. One Sr Res Asstt, All India Soil & Land Use Survey, M/o Agri, Deptt of Agri & Coop *(Resvd for SC)* Rs 1640-2900 (T E Rs 2116) 35 yrs EQ Master's Deg in Soil Sc or Master's deg in Agril Chemistry or Soil Conservation or Master's Deg in Agri with specialisation in Soil Sc or eqv

33 Twenty Seven Dy Dirs of Mines Safety, Dte General of Mines Safety, M/o Labour. *(7 & 4 posts resvd for SC & ST respectively)* Rs 3700-5000 (T E Rs 4715) 45 yrs EQ (i) Deg in Mining Engg of a recog Univ/Instn or eqv (ii) 1st Cl Mines Manager's Certificate granted under the Coal Mines Regulations 1957 or under the Metalliferous Mines Regulations 1961 (unrestricted). (iii) 7 yrs exp in Mining in large and mechanised underground mines.

34. Two Dy Dirs (Mechanical), Small Industry Dev Orgn, M/o Industry, Deptt of Industrial Dev. *(One post resvd for SC)* Rs 3000-4500 (T E Rs 3870) 40 yrs EQ (i) A deg in Mechanical Engg from a recog Univ/Instn or eqv. (ii) About 5 yrs exp in responsible capacity in a technical Orgn or Industrial concern of repute in Prod of light Engg Stores (iii) Shd be thoroughly familiar with latest techniques of Prod and use of Modern Machine equipment and tools as applied to the above trades

35 One Technical Offcr, M/o Surface Transport, Transport Wing. *(Resvd for SC)* Rs 2000-3500 (T.E Rs. 2580). 35 yrs EQ (i) Deg or eqv (ii) 3 yrs exp of Shipping or Chartering work

36. Four Asstt Dirs, Grade-I (Industrial Management & Trg), Small Industry Dev Orgn, M/o Industry. *(3 posts resvd for SC)* Rs 2200-4000 (T E Rs. 2838). 35 yrs EQ : Deg in Engg from a recog Univ with one yr's exp in a supervisory capacity in a manufacturing concern of repute OR (i) Deg from a recog Univ/Instn or eqv. (ii) Post-Grad deg or dip in Industrial/Prod Engg or Industrial/Business Management or Cost Accountancy followed by one yr's exp in a supervisory capacity in a manufacturing concern of repute. OR About 5 yrs exp in a supervisory capacity in a manufacturing concern of repute including exp in Industrial Management Trg and consultancy work OR About 7 yrs exp in Industrial Management Trg and Consultancy work, including departmental exp in this field as well as teaching.exp on managerial subjects in a recog Instn

37 *One Dy Dir in Song & Drama Division, M/o Information & Broadcasting (Resvd for SC)* Rs 3000-4500 (T E Rs 3870) 50 yrs EQ (i) Deg or eqv (ii) 5 yrs exp of producing/directing stage plays, dance dramas, operas, etc OR 3 yrs exp in the above fields for candidates possessing a Deg or Dip in Theatre Arts of a recog Instt (iii) Knowledge of modern theatre techniques stage crafts and trends in contemporary theatre (iv) Working knowledge of Hindi

38 Four Metrological Asstts, M/o Food & Civil Supplies (Deptt of Civil Supplies) *(One post resvd for SC)* Rs 1640-2900 (T E Rs 2116) 30 yrs EQ Master's Deg in Physics/Maths (with Physics as a subject at the Deg level) or Deg in Mechanical/Electrical/Electronics Engg of a recog Univ/Instt or eqv

39. One Evaluator (Malayalam), Central Hindi Dte, M/o Human Resource Dev, Deptt of Education *Resvd for ST failing for SC)* Rs 1640-2900 (T E Rs 2116) 35 yrs EQ (i) Master's Deg in Hindi or eqv (ii) Knowledge of English at deg level and the regional language i e. of Malayalam upto High School/Matric/Higher Secondary level (evidence to be furnished)

40. Five Translation Offcrs/Trg Offcrs, Central Translation Bureau, Deptt of Official Language, M/o Home Affairs. *(One post each excl resvd for SC & ST).* Rs. 2000-3200 (T E Rs 2580) 35 yrs EQ (i) 2nd Cl Master's Deg in Hindi or 2nd Cl Master's Deg in English with Hindi as an elective subject at Deg stage, or 2nd Cl Master's Deg in Sanskrit with Hindi & English as elective subjects at Deg stage or eqv. (ii) About 3 yrs exp of translation work from English to Hindi and vice-versa out of which at least one yr's exp shd be that of supervision and vetting of Translation

41. One Lecturer in Civil Engg, Dte of Technical Education, Delhi Admn. *(Resvd for ST)* Rs 2200-4000 (T E Rs 2838) 45 yrs EQ (i) Deg in Civil Engg or eqv (ii) About one yr's professional or teaching exp

42. Four Asstt Programmers, Govt of Pondicherry *(One post each resvd for SC & ST)* Rs 1640-2900 (T E Rs 2017) 30 yrs EQ A (i) Master's deg in Statistics Maths (with Statistics)/Operations Res/Physics or Economics (with Statistics)/Commerce (with Statistics) or eqv OR Deg in Engg/Computer Sc or eqv (ii) 2 yrs exp of electronic data processing work including exp of Computer Operation OR B (i) Bachelor's deg in Maths (with Statistics)/ Physics/Statistics/Commerce (with Statistics)/ Economics (with Statistics) or eqv (ii) 4 yrs exp of electronic data processing work including computer operations

43 One Commercial Tax Offcr , Commercial Taxes Deptt. Pondicherry, Finance Deptt *(Resvd for SC)* Rs 2000-3500 (T E Rs 2460) 35 yrs EQ (i) Deg preferably in Commerce or Economics or eqv (ii) 3 yrs exp in Commercial Accounts in a Govt/Semi-Govt Orgn or in a Commercial or Banking firm of repute or in a firm of Chartered Accountants of standing

- The qualifications are relaxable at Commission's discretion
- The prescribed EQs are minimum & mere possession of the same does not entitle candidates to be called for interview Where the number of applications received in response to an Advt is large & it will not be convenient or possible for the Commission to interview all those candidates the Commission may restrict the number of candidates for interview to a reasonable limit on the basis of either qual & exp higher than the minimum prescribed in the Advt or on the basis of exp in the relevant field or by holding a Screening Test
- Age limits as on **14-7-1989** Relaxable for displaced persons, SC, ST, Ex-servicemen & Commissioned Officers including ECOs/SSCOs/ Meritorious Sportsmen/Sportswomen and for residents of Assam as per Govt orders issued from time to time For Govt Servants age is relaxable upto five yrs unless stated otherwise
- Fee in Crossed Indian Postal Order or Central Rectt Fee Stamp for Rs 8 shd accompany the application. No fee for SC & ST candidates Physically handicapped candidates applying for Group 'B' (Non-Gazetted) posts are also exempted from payment of fee, subject to submission of prescribed medical certificate Candidates abroad shd enclose the fee receipt issued by the Indian Embassy/Mission.

IMPORTANT NOTE

The details of posts, instructions and application format in which the candidates are to apply has been published alongwith the advertisement in the Employment News/Rozgar Samachar dated **17.6.1989.** The candidates are requested to go through the instructions printed in the Employment News/Rozgar Samachar carefully and satisfy themselves that they meet with all requirements mentioned therein. The candidates may also submit applications neatly typed/written on white paper (foolscap size) (21 cms x 30 cms) in double space and typed/written on only one side of the paper. They should superscribe their envelopes with the following. **"Application in response to Spl Advertisement 2/89"** Applications not conforming to the format published in the Employment News/Rozgar Samachar will not be entertained. Completed applications together with enclosures should be sent to the Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011, so as to reach him on or before the prescribed closing date.

davp 89/165

లెండిల్‌కు తొలి గ్రాస్‌కోర్ట్ టైటిల్

ఇవాన్ లెండిల్

లండన్, జూన్ 19 : స్థానిక క్వీన్స్ క్లబ్‌లో జరిగిన 3 లక్షల 85 వేల డాలర్ల క్వీన్స్ క్లబ్ గ్రాస్‌కోర్టు టెన్నిస్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారుడు ఇవాన్ లెండిల్ టైటిల్ గెల్చుకున్నాడు.

ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో లెండిల్ 4-6, 6-3, 6-4 స్కోరుతో దక్షిణాఫ్రికాకు చెందిన క్రిస్టోఫర్ రెన్స్‌బర్గ్‌ను ఓడించాడు. గ్రాస్ కోర్టులో జరిగే టెన్నిస్ టోర్నమెంట్‌లో లెండిల్ టైటిల్ గెల్చుకోవటం ఇదే ప్రథమం.

రెన్స్‌బర్గ్ 6-4 స్కోరుతో తొలి సెట్‌ను గెల్చుకొని లెండిల్‌ను భంగతిపరిచాడు. అయితే తరువరి రెండు సెట్లలో ఇవాన్ లెండిల్ చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో విజృంభించి ఆడి టైటిల్ చేజిక్కించుకున్నాడు.

ఈ టోర్నమెంట్‌లో ఇవాన్ లెండిల్ చక్కని ప్రతిభ ప్రదర్శించటంతో గ్రాస్ కోర్టులలో జరిగే ప్రతిష్ఠాకరమైన వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అతని విజయావకాశాలు మెరుగుపడ్డాయి. లెండిల్‌కు 54 వేల 400 డాలర్లు బహుమతిగా లభించాయి.

ఆస్ట్రేలియా అధిక్యత

నార్తంప్టన్, ఇంగ్లండ్, జూన్ 19 : ఆస్ట్రేలియా-నార్తంప్టన్ షైర్ జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న మూడురోజుల క్రికెట్ మ్యాచ్‌లో రెండవరోజు ఆటముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. హేలీ 32, డీకోన్స్ 45 పరుగులతో ఆడుతున్నారు. టేలర్ 69, బూన్ 22 పరుగులకు ఔటయ్యారు.

అంతకుముందు నార్తంప్టన్ షైర్ జట్టు తమ మొదట ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే కుప్పకూలిపోయింది. ఆస్ట్రేలియా జట్టులోని హ్యూస్ అద్భుతంగా బౌల్‌చేసి కేవలం 27 బంతులలో 5 వికెట్లు సాధించి నార్తంప్టన్ షైర్ బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. అయితే లార్కిన్స్ మాత్రం నిబ్బరంగా ఆడి 84 పరుగులు చేయుట రెండవరోజు ఆటలోని విశేషం. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయావకాశాలు పుష్కలంగా వున్నాయి.

పంజాబ్ పోలీస్ జట్టుకు బాస్కెట్‌బాల్ టైటిల్

ట్యూటికోరన్, జూన్ 19 : ఇక్కడ జరిగిన 10వ అఖిలభారత ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో జలంధర్‌కు చెందిన పంజాబ్ పోలీస్ జట్టు టైటిల్ సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో పంజాబ్ పోలీస్ జట్టు 78-54 స్కోరుతో కేరళ పోలీస్ జట్టును ఓడించింది. పంజాబ్ పోలీస్ జట్టులోని సజ్జన్‌సింగ్ 27, గుర్మిత్‌సింగ్ 31 పాయింట్లు సాధించి తమ జట్టు విజయానికి దోహదం చేశారు.

ఛాంపియన్స్ ట్రోఫీ విజేత ఆస్ట్రేలియా

బెర్లిన్, జూన్ 19 :ఇక్కడ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో ఆదివారంనాడు ఆస్ట్రేలియా జట్టు 2-1 స్కోరుతో నెదర్లాండ్స్‌ను ఓడించి టైటిల్ సాధించింది. ఆ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా టైటిల్ సాధించటం ఇది నాల్గవపర్యాయం.

ఆరు దేశాలు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో నెదర్లాండ్స్‌కు ద్వితీయ స్థానం పశ్చిమజర్మనీకి తృతీయ స్థానం లభించాయి. భారత్ చివరి స్థానంలో వుంది.

మార్టినాకు టైటిల్

ఎడ్జ్‌బాస్టన్, జూన్ 19 : ఇక్కడ జరిగిన ఎడ్జ్‌బాస్టన్ మహిళల గ్రాస్‌కోర్టు టెన్నిస్ టోర్నమెంట్‌లో మార్టినా నవ్రతిలోవా టైటిల్ సాధించింది.

ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో మార్టినా రెండువరుస సెట్లలో 7-6, 6-3 స్కోరుతో రెండవ సీడ్ క్రీడాకారిణి జినాగారిసన్‌ను ఓడించింది.



గ్రీస్‌ఎన్నికల్లో అధికార పక్షం ఓటమి

ఏథెన్స్, జూన్ 19 : గ్రీస్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో ప్రధాని శ్రీ ఆండ్రూస్ పపండ్రో ఆధ్వర్యంలోని పాన్‌హెల్లెనిక్ సోషలిస్ట్ ముమెంట్ పార్టీ ప్రతిపక్ష కన్సర్వేటివ్ న్యూ డెమోక్రాటిక్ పార్టీ చేతిలో పరాజయం పొందినట్లు సోమవారం అందిన ప్రాథమిక సమాచారంవల్ల తెలుస్తోంది. గెలుపొందిన ప్రతిపక్ష పార్టీకి శ్రీ కాన్స్‌స్టైన్ మిట్సోటాకిస్ నాయకత్వం వహిస్తున్నారు.

కన్సర్వేటివ్ న్యూ డెమోక్రాటిక్ పార్టీ పార్లమెంటులోని 300 స్థానాలలో 45.2 శాతం స్థానాలు అంటే 144 స్థానాలు గెలిచే అవకాశం ఉన్నట్లు ఈ సమాచారం ఆధారంగా పరిశీలకులు ఊహిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ వామపక్ష పార్టీలతోకూడిన అభివృద్ధికాముక పార్టీలు 12.7 శాతం ఓట్లతో 31 స్థానాలు పొందే అవకాశం ఉందని పరిశీలకుల ఊహాగానం.

అధికార సోషలిస్ట్ మూవ్‌మెంట్ పార్టీ 38.7 శాతం ఓట్లతో 123 స్థానాలు పొందే అవకాశం ఉంది. 1985లో పార్టీ పొందిన ఓట్ల శాతం కంటే 7 శాతం కంటే ఎక్కువగా ఓట్లశాతం పడిపోయింది.

కళ్యాణదుర్గంలో కాల్పులు

అనంతపురం, జూన్ 19

పోలీసు కస్టడీలో ఒకరి మృతికి అసమ్మతిగా కళ్యాణదుర్గం పోలీసు స్టేషన్‌పై దాడి చేసిన ఆగ్రహోదేశులైన ప్రజలను చెదరగొట్టేందుకు పోలీసులు నిన్న జరిపిన కాల్పులలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

ఇక్కడకు 55 కిలోమీటర్ల దూరంలోని కళ్యాణదుర్గం మండి ఆలస్యంగా అందిన అధికార సమాచారం ప్రకారం ఒక నేరానికి సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసారు. ఆ తర్వాత ఆ వ్యక్తి చనిపోయాడు. మృతదేహం పోలీస్ స్టేషన్‌లోనే పడి వున్నది.

ఈ విషయం తెలిసిన ప్రజలు పోలీస్ స్టేషన్‌పై రాళ్లతో దాడి చేశారు. ప్రజలు విసిరిన రాళ్లుతగిలి హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్స్ గాయపడినట్లు చెబుతున్నారు. ఆ తర్వాత ప్రజలు సమీపంలోని మండల రెవిన్యూ కార్యాలయంపై దాడి చేసి జీప్‌ను, మోటార్ సైకిల్‌ను తగులబెట్టారు.

ఆదివారం పామర్రు సమీపంలోని పోలవరం గ్రామంలో మోహనరంగా విగ్రహాన్ని వంగవీటి చలపతిరావు ఆవిష్కరించారు.

జయాప్రొడక్షన్స్ "లారీడ్రైవర్"

కింగ్ ఆఫ్ కింగ్స్, కలక్షన్ కింగ్, సిటీ ఎంపరర్, గోల్డ్‌స్టార్, స్టార్ ఆఫ్ స్టార్స్ బాలకృష్ణ కథానాయకుడుగా రావుగోపాలరావు సమర్పణలో జయా ప్రొడక్షన్స్ నిర్మించే "లారీడ్రైవర్" చిత్రం ప్రారంభోత్సవం బాలకృష్ణ 29వ జన్మదినమైన జూన్ 10వ తేదీన సాయంత్రం సంస్థ కార్యాలయంలో లాంఛనప్రాయంగా ప్రారంభమయ్యాయి.

ఈ ప్రారంభోత్సవానికి దేవీఫిలిం ప్రొడక్షన్స్ అధినేత కె. దేవీవరప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేయగా, కథానాయకుడు బాలకృష్ణ ముహూర్తపు క్లాప్ యిచ్చారు. దేవుడిపటాలపై తొలి దృశ్యాన్ని దర్శకుడు బి. గోపాల్ చిత్రీకరించారు.

బాలకృష్ణ, విజయశాంతి, రావుగోపాలరావు నటించే ఈ చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 11వ తేదీ నుండి నిరంతరంగా కొనసాగుతాయి. డిసెంబర్ వరకు జరిగే నాలుగు షెడ్యూల్లతో చిత్రీకరణ పూర్తవుతుందని నిర్మాత ఎస్. జయరామారావు చెప్పారు.

బి. గోపాల్ చిత్రానువాదం, దర్శకత్వంలో ఎస్. జయరామారావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి పి. వాసు కథమ సమకూర్చగా పరుచూరి బ్రదర్స్ సంభాషణలు, ఇళయరాజా సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయాగ్రహణం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, రాజు కళ, విజయచక్రధర్, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, గోగినేని వర్మంబోరావు కో డైరక్షన్, సత్యం ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు.

సినిమా

ఆర్.జె.ఆర్. తృతీయచిత్రం

ఎన్. జయరామారావు నిర్మాణ సారథ్యంలో లోగడ "స్టేషన్‌మాస్టర్" ప్రస్తుతం "వింతదొంగలు" చిత్రాన్ని నిర్మిస్తున్న ఆర్.జె.ఆర్. ప్రొడక్షన్స్ "తృతీయ"చిత్రం ముహూర్తోత్సవం అదేరోజు బాలకృష్ణ చేతులమీదుగా స్క్రిప్టువర్క్ ప్రారంభమైంది. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించే యిందులో రాజశేఖర్, రావుగోపాలరావు ముఖ్యులుగా ప్రధాన పాత్రలో నటిస్తారు. తనికెళ్లభరణి, చక్రవర్తి, విజయ్ సురేష్ తాతా సాంకేతికశాఖలు నిర్వహిస్తారు.

-కె. ఉమామహేశ్వరరావు

దూరదర్శన్ పైడి.ఎం.కె.ధ్వజం

మద్రాస్, జూన్ 19: తమిళనాడులో ప్రస్తుతం అధికారంలో ఉన్న డి.ఎం.కె. పార్టీ శాసనసభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉండగా దూరదర్శన్ పని తీరు పట్ల విరసన వ్యక్తం చేస్తూ దూరదర్శన్ కేంద్రం ఎదుట ప్రదర్శనలు నిర్వహించేది. ఎన్నికల అనంతరం ఆ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటికీ దూరదర్శన్ పట్ల ఆ పార్టీ వైఖరిలో మార్పు రాలేదు.

దూరదర్శన్ కార్యక్రమాల ఆధారంగా హిందీని బలవంతంగా కేంద్రం రుద్దుతోందని ఆరోపిస్తూ ప్రతిపక్షంలో ఉండగా దూరదర్శన్ కేంద్రం ఎదుట డి.ఎం.కె. పార్టీ పలుమార్లు దర్నాలు నిర్వహించింది. ఒకానొక సమయంలో అప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి దూరదర్శన్ పని తీరు పట్ల తమ పార్టీ ఆగ్రహానికి గుర్తుగా ఒక టెలివిజన్ సెట్‌ను పగులగొట్టిన సంఘటన జరిగింది.

ఎన్నికల అనంతరం అంత వరకూ ప్రతిపక్షంగా ఉన్న డి.ఎం.కె. పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వ కళ్యాణమం చేపట్టింది. అయితే దూరదర్శన్ పని తీరుపట్ల డి.ఎం.కె. వైఖరిలో ఆగ్రహ వైఖరి మాత్రం సడలిపోలేదు. ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అధికార కార్యక్రమాలను సైతం దూరదర్శన్‌లో ప్రదర్శించడం లేదని, ఆయనను దూరదర్శన్ పూర్తిగా ఉపేక్షిస్తోందని డి.ఎం.కె. పార్టీ వాదన. అయితే ఈ ఆరోపణలో నిజం లేదని దూరదర్శన్ అధికారులు ప్రకటిస్తున్నారు.

డి.ఎం.కె. పార్టీ ఆరోపణను ఖండించడానికి అన్నట్లు మెట్టూరు దర్మల్ విద్యుత్ కేంద్రాన్ని శ్రీ కరుణానిధి ప్రారంభించే కార్యక్రమాన్ని ఒక నివేదిక రూపంలో దూరదర్శన్ సుమారు 10 నిమిషాలపాటు ప్రసారం చేసింది.

ఈ వివాదం అంతా కో-ఆప్‌టిక్‌ని చేసేత సహకార సంఘానికి సంబంధించిన ఒక వాణిజ్య ప్రకటన ప్రసారం చేయడంపై తలెత్తింది. ఆ వాణిజ్య ప్రకటనలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి సంబంధించిన కొన్ని షాట్లు ఉండటంతో దీనిని ప్రసారం చేసేందుకు దూరదర్శన్ తిరస్కరించిందని తమిళనాడు మంత్రి శ్రీ వీరాస్వామి ఆరోపించారు. ముఖ్యమంత్రికి సంబంధించిన షాట్లు తొలగిస్తే ఆ వాణిజ్య ప్రకటనను ప్రసారం చేయడానికి అభ్యంతరం లేదని దూరదర్శన్ అధికారులు ప్రకటించారు. దూరదర్శన్‌లో ప్రసారం చేసే వాణిజ్య ప్రకటనలలో వి.ఐ.పి.లు కనిపించరాదనేది తమ నిబంధన అని వారు పేర్కొన్నారు. గత నెల 6వ తేదీన జరిగిన సంఘటనతో పార్టీకి, దూరదర్శన్‌కు మధ్య వివాదం తలెత్తింది. దూరదర్శన్ వైఖరి ఇలాగే కొనసాగిన పక్షంలో దూరదర్శన్‌కు ప్రభుత్వ ప్రకటనలు నిలిపివేస్తామని, అధికార కార్యక్రమాలకు దూరదర్శన్ పిల్చందిని ఆహ్వానించబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ హెచ్చరికను పాటిస్తే దూరదర్శన్‌కు ఏటా రు. 72 కోట్ల ఆదాయం నష్టపోగలదు.

తమిళనాడుకు ఆంధ్ర బియ్యం

తిరుచిరాపల్లి, జూన్ 19: ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛా విపణిలో బియ్యం ధర తగ్గినందున 5 వేల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేయడానికి తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించిందని ఆంధ్ర సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ అరుంగం తెలిపారు.

ఆదివారం రాత్రి ఇక్కడికి సమీపంలోవున్న సైకువ్వల్ గ్రామంలో శ్రీ అరుంగం విలేకరులతో మాట్లాడుతూ, అదనంగా కొంటున్న ఈ బియ్యాన్ని ప్రజలకు సహకార సంస్థల ద్వారా అదనంగా అమ్ముతామని ఆయన తెలిపారు.

తమిళనాడు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ నుండి 5 వేల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసిందని ఆయన అన్నారు.

భారతి

సాహిత్య మాసపత్రిక

జూన్, '89 సంచిక వెలువడింది!

కరళమాల	శ్రీ గోవెళ్ళ మూరి
చైతన్య స్వప్నం	శ్రీ సి. బి. కృష్ణ
దొండపాడు శిలాశాసనములు	శ్రీ బి. ఎస్. శాస్త్రి
సుక్కులు	శ్రీ గడియారం శేషఫణిశర్మ
కొన్ని శబ్దార్థాలు	శ్రీ కాళూరి హనుమంతరావు
పులి	అనువాదం : కె. సుబ్రహ్మణ్యం
ఇల్లాలు, ఉదయం, సమదృష్టి	సౌభాగ్య
గాలిబ్ కవిత్వంలో జీవనరేఖలు	డాక్టర్ ఎం. బుద్ధన్న
దానవుడా!	శ్రీ కానల నాగభూషణం
అగ్ని సముద్రం	శ్రీ చెన్నోజు రామ్మోహన్‌రావు
కుమ్మలవారి కవితాకళ	శ్రీ సూర్యదేవర రవికుమార్
యాచకుడు	శ్రీ అనంత వేంకటేశన్
ఆశలోనే...., ప్రకృతి సహజం	డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు
కవిత్వము - లక్షణము	శ్రీ చిపుకుల వేంకట సుబ్బాభధానులు
"...ఏ నేనెవరిని"	శ్రీ మేకా సుధాకరరావు
కాండ	శ్రీ తిరుసగిరి
అచ్యుతరాయ శతకము : పరిశోధనలో లభ్యమైన కొన్ని సీతిపద్యములు	కీ.శే. కె. కోదండరామయ్య



ఉదయం:
7-00 ఉదయపు ప్రసారాలు:
9-00 టెలిస్కూల్
12-45 యు. జి. సి.

మధ్యాహ్నం:
1-45 మధ్యాహ్న కార్యక్రమాలు

సాయంత్రం
4-00 యు. జి. సి.
5-30 'సుభద్రా కల్యాణం' (హరికథ)
6-30 గ్రామీణ కార్యక్రమాలు
7-00 పరమానందయ్య శిష్యుల కథ
7-30 తెలుగులో వార్తలు
7-45 'ఊరుమ్మడి బతుకులు' (నాటకం)

జాతీయ కార్యక్రమాలు
8-40 సమాచార్
9-00 మహానగర్
9-30 ఇంగ్లీషు న్యూస్
9-50 ఉమాంగ్ తరంగ్
10-20 సి.ఎన్.సి.ఎక్స్‌ప్రెస్
10-40 లాస్ట్ ఎంపైర్స్
11-25 ముఖ్యవార్తలు

ఆకాశవాణి
20-6-89
మంగళవారం

ఉదయం
6-10 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు
7-00 సూక్తిసుధ
7-30 సరసవినోదిని
8-30 శ్రీ ఆర్ పెద్దన్న క్లారినెట్

మధ్యాహ్నం
12-05 ఈమని శంకరశాస్త్రి: వీణ
12-40 కార్మికుల కార్యక్రమం
1-30 సవితావాణి

సాయంత్రం
5-30 యువవాణి
6-25 పల్లె సీమలు
7-15 వంటసీమలు
7-45 వయోజన విద్య
8-30 శ్రీ కోనేరు రంగారావు ప్రసంగం
9-15 హిందీ పాఠం
9-30 ఆంగ్లంలో చర్చ
10-00 శ్రీ కొమండూరి కృష్ణాద్రి: గాత్రకచేరి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌చే
ఔత్సాహికత అభివృద్ధి కార్యక్రమము(E.D.P)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ వారు 3-7-'89 నుండి 13-7-'89 వరకు దిగువ యిచ్చిన జిల్లాలలో ఔత్సాహికత అభివృద్ధి కార్యక్రమము నిర్వహించనున్నారు.

జిల్లా	తేది	చిరునామ	టెలిఫోన్ నం:
1 గుంటూరు	3-7-89నుండి 13-7-89 వరకు	5-87/ 100, 2వ, లైను లక్ష్మీపురం, గుంటూరు-522 007	32885
2 రాజమండ్రి	3-7-89నుండి 13-7-89 వరకు	17-1-18/ 3, సీతంపేట, వెంకటేశ్వర థియేటర్ వద్ద, రాజమండ్రి-533104	72766
3. తిరుపతి	3-7-89నుండి 13-7-89 వరకు	పోస్టుబాక్స్ నెం. 107, ఎల్ ఐ.సి ఆఫీసు వద్ద, నరసింహతీర్థం రోడ్డ్ తిరుపతి-517507	20792
4. వరంగల్	3-7-89నుండి 13-7-89 వరకు	5-11-45, నియంనగర్, హనుమకొండ, వరంగల్-506 009	7548
5 నిజామాబాద్	3-7-89నుండి 13-7-89 వరకు	జిల్లా పరిషత్ ఎదురుగా, సుభాష్‌నగర్, పోస్టుబాక్స్ నం. 317, నిజామాబాద్ -503 002.	21267 21467
6 పశ్చిమ గోదావరి	3-7-89నుండి 13-7-89 వరకు	ఎస్ పి ఆఫీసు ఎదురుగా, ఏలూరు-534 006	21037
7 అనంతపూర్	3-7-89నుండి 13-7-89 వరకు	2-2, మొదటి రోడ్డ్ న్యూ టౌన్, అనంతపూర్-515 004	20922
8 నెల్లూరు	3-7-89నుండి 13-7-89 వరకు	మునిసిపల్ పార్కు మరియు పాత జడ్జీల బిల్డింగ్‌ల ఎదురుగా, మూలాపేట, నెల్లూరు-524 003	7393
9 కృష్ణ	3-7-89నుండి 13-7-89 వరకు	పోస్టుబాక్స్ నం. 760 లబ్బీపేట, ఇండియన్ బ్యాంక్ (ఆర్.ఓ) వెనుక, విజయవాడ-520 010	77762
10 కర్నూల్	3-7-89నుండి 13-7-89 వరకు	43/ 231, నరసింహారావ్ పేట, కర్నూల్-518 004	21056

చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, తమ ప్రాంతాలలో ప్రారంభించి, కాబోయెడి పారిశ్రామికులకు వారి కుశలత, ఉత్సాహము పెంపొందించుటకై ఈ కార్యక్రమం రూపొందించడమైనది

ఆసక్తిగల పారిశ్రామికులు తమ దరఖాస్తులు తెల్ల కాగితముపై తమ పేరు, చిరునామా, వయస్సు, విద్యార్హతలు, అనుభవము, పెట్టుబడి స్తోమత, ఏ పరిశ్రమ యందు ఆసక్తి కలదో, మరియు మీ కుటుంబ సభ్యుల ఉద్యోగ వివరాలు తెలుపుతూ మీ ప్రాంతానికి సంబంధించిన బ్రాంచ్ మేనేజరు, సంబంధిత జిల్లాపేరు, చిరునామాను తేది 29-6-'89లోపుగా చేరునట్లు పంపగలరు

ఔత్సాహిక మహిళా పారిశ్రామికులు, మాజీ సైనికోద్యోగులు, షెడ్యూలు కులాలకు, తెగలకు మరియు మొదటి తరానికి చెందిన పారిశ్రామికులు, స్వయం ఉపాధి ధ్యేయంగా గలవారు ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు అర్హులు

దరఖాస్తుదారులు సంబంధిత జిల్లా బ్రాంచ్ మేనేజరు కార్యాలయంలో తమ స్వంత ఖర్చుతో ఉ॥ గం॥ 10-00 లకు 30-6-'89న ఇంటర్‌వ్యూకు వెళ్ళవలెను.

శిక్షణ కార్యక్రమము ముగిసిన తదనంతర లాభసాటి పరిశ్రమల ప్రారంభానికి ఏ పి ఎస్ ఎఫ్ సి ఆర్థిక సహాయం చేయుటపై విచారించగలదు.